www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 23-3-2025 | సంపుటి : 21 | సంచిక : 186

పేజీలు : 12 + 12 వెల : రూ. 7/-

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

హైదరాబాద్ మెట్రో బెట్టింగ్ యాప్

## ప్రమోషన్ సంగతేంటి?

అలాంటి వారు చేస్తే..మేమంతా నమ్ముతాం కదా
అయినా బెట్టింగ్ యాప్‌లో పాల్గొనడం తప్పే
తప్పు తెలుసుకుని యాడ్ డబ్బులు కూడా ఇచ్చేశా: అనన్య నాగళ్ల




**హైదరాబాద్, (నినాదం):** బెట్టింగ్ యాప్ వివాదం రెండు తెలుగు రాష్ట్రాలను కుదిపేస్తున్న క్రమంలో..ఈ విషయంలో తెలంగాణ పోలీసులు పలువురిపై కేసు నమోదు చేశారు. ఇందులో నటులు రానా దగ్గుబాటితో పాటు- ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, శ్రీముఖి, శోభా శెట్టి తదితర నటు-లపై కేసు నమోదు చేశారు. బెట్టింగ్ యాప్‌లు చట్టవిరుద్ధంగా నడుస్తుండటంతో వీటిని ప్రమోట్ చేయడం వల్ల సామాన్య ప్రజలు మోసపోతున్నారని పోలీసులు పేర్కొన్నారు. ఈ యాప్‌లలో పాల్గొనడం వల్ల ఆర్థిక నష్టంతో పాటు మానసిక ఒత్తిడి, కుటుంబ సమస్యలు తలెత్తుతాయని హెచ్చరిస్తున్నారు. కాగా ప్రస్తుతం ఈ కేసుకు సంబంధించి విచారణ కొనసాగుతోంది. ఇదిలావుంటే బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు సినీ ప్రముఖులపై నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు. నటి అనన్య నాగళ్లను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు సోషల్ మీడియాలో తిట్టడం మొదలుపెట్టారు.

### సన్నీ యాదవ్ ముందస్తు బెయిల్ పిటిషన్

విచారణను 24కు వాయిదా వేసిన హైకోర్టు

లుకౌట్ నోటీసులు జారీ

ఆన్‌లైన్ మనీ గేమింగ్ సంస్థలపై

2

### కేంద్రం కొరడా

2400 బ్యాంక్ ఖాతాలు సీజ్ చేసిన డీజీజీఐ

రూ.126 కోట్లను ఫ్రీజ్ చేసినట్లు వెల్లడి



### మంత్రి కోమటిరెడ్డిపై బిఆర్ఎస్ హక్కుల నోటీస్



**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభా హక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రిగా ఉండి అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నాడని స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేశారు. సభను తప్పు దోవ పట్టిస్తున్నారు అని చెప్పారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై తక్షణమే చర్య తీసుకోవాలని స్పీకర్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరారు.

మళ్లీ అధికారం

# బిఆర్ఎస్‌దే..

ఒంటరిగానే పోటీ చేసి గెలుస్తాం

## ఎపిలో కూటమి వల్లనే బాబు విజయం

### కోరుకంటి చందర్ బృందంతో కెసిఆర్



రాబోయే రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్ఎస్‌దే అని పార్టీ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు . 'గోదావరి కన్నీటి గోస' పేరుతో గోదావరి నది నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర నిర్వహించారు.

- గజ్వేల్, (నినాదం):

శనివారం మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో కోరుకంటి చందర్ పాదయాత్ర బృందంతో కేసీఆర్ సమావేశమ య్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయి. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్దంగా ఉన్నా రు. పదేళ్ల తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుంది. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మా త్రమే. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలి అని కేసీఆర్ పిలు పునిచ్చారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికరంలోకి వచ్చింది. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో పెట్టనున్న రైతుబంధు, కల్యాణ లక్ష్మి ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి అని కేసీఆర్

2

మందబలంతో ప్రజాస్వామ్యాన్ని

## నడపలేరు

డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు నష్ట వాటిల్లే ప్రమాదం

కావాలనే కేంద్రం దక్షిణాది రాష్ట్రాలపై తీవ్ర వివక్ష : మాజీమంత్రి కేటీఆర్



**హైదరాబాద్, (నినాదం):** కేంద్రం ప్రభుత్వం ఎప్పటి నుంచో కక్షపూరిత ధోరణితో దక్షిణాది రాష్ట్రాలపై అవలంబిస్తుందని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు అని పేర్కొన్నారు. చెన్నైలో జరిగిన దక్షిణ భారతదేశ రాష్ట్రాల పార్టీల సమావేశానికి కేటీఆర్ హాజరై మాట్లాడారు. కేసీఆర్ ఆధ్వర్యంలో 14ఏండ్ల పాటు తెలంగాణ ఉద్యమం నడిపించారని గుర్తుచేశారు. 14 సంవత్సరాల అనంతరం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుకున్నామని పేర్కొన్నారు. తమిళనాడు ప్రజలనుంచి అనేక అంశాలు స్ఫూర్తి తీసుకుంటామని తెలిపారు. అస్తిత్వం, హక్కుల కోసం కొట్లాడడంలో తమిళనాడు స్ఫూర్తినిచ్చిందన్నారు. ద్రవిడ ఉద్యమం సమైక్య దేశంలో తమ హక్కులు సాధించడానికి రాష్ట్రాలకు ఒక దిక్సూచీ లెక్క పని చేస్తుందన్నారు. డీలిమిటేషన్

2

### ఇద్దరు వ్యాపారుల మోసం చేసిన కేటుగాడు

అమెరికా డాలర్లు, గోల్డ్‌లతో పరారీ

2



# దక్షిణాదిని దెబ్బతీసే కుట్ర

## ఆమోదయోగ్యం కాని డీలిమిటేషన్ వద్దు





- సీట్ల పెంపు లేకుండా డీలిమిటేషన్ చేయాలి
- ఆర్థికంగానూ దక్షిణాదికి కేంద్రం మొండిచేయి
- చెన్నై సమావేశంలో సిఎం రేవంత్ విమర్శలు

డీలిమిటేషన్.. ఇప్పుడు దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. ఎక్కడ విన్నా డీలిమిటేషన్ గురించే చర్చ నడుస్తోంది. ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే.స్టాలిన్ సారథ్యంలో డీలిమిటేషన్‌పై చెన్నైలోని ఐటీసీ ఛోళా హోటల్‌లో దక్షిణాది రాష్ట్రాల సీఎంలు, విపక్షనేతలు సమావేశం అయ్యారు. దీంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు వాటిల్లే నష్టంపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి డీలిమిటేషన్ పై కీలక వ్యాఖ్యలు చేశారు.

-చెన్నై (నినాదం):

కేంద్రం ప్రతిపాదించిన డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. జనాభాప్రాతిపదికన ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని అన్నారు. దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గించే ప్రయత్నాలను అడ్డుకోవాల్సి ఉందన్నారు. పన్నుల రూపంలో కేంద్రానికి రాష్ట్రాలు భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలోనే తిరిగి పొందుతున్నామని పేర్కొన్నారు. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగనుందన్న విషయమై చర్చించేందుకు డీఎంకే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి రేవంత్‌రెడ్డి హాజరై మాట్లాడారు.

**దక్షిణదిని దెబ్బతీసే కుట్ర**

తెలంగాణలో వేగవంతమైన ఆర్థిక అభివృద్ధిని సాధించాం. జీఎస్‌డీపీ, తలసరి ఆదాయంలోనూ వృద్ధి సాధించాం. తెలంగాణలో సుపరిపాలనతోపాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. పన్నుల రూపంలో కేంద్రానికి భారీగా చెల్లిస్తున్నా.. తక్కువ మొత్తంలో తిరిగి పొందుతున్నాం. రూపాయి చెల్లిస్తే.. తమిళనాడుకు 26 పైసలు తిరిగొస్తున్నాయి. కర్ణాటకకు 16 పైసలు, తెలంగాణకు 42 పైసలు, కేరళకు 49 పైసలు మాత్రమే లభిస్తున్నాయి. కానీ, బిహార్ మాత్రం రూపాయికి రూ. 6.06 పొందుతోంది. యూపీకి రూ. 2.03, మధ్యప్రదేశ్‌కు రూ. 1.73 మేర లభిస్తోందని

➢ 2వ పేజీలో..

సీట్లు తగ్గితే

మన వాయిస్ కూడా

### తగ్గుతుంది

- మన అభిప్రాయ వ్యక్తీకరణ బలం కోల్పోతాం
- సొంత దేశంలోనే అధికారం కోల్పోయిన పౌరులమవుతాం
- డీలిమిటేషన్‌పై చర్చలో తమిళనాడు సిఎం స్టాలిన్

➢ 2వ పేజీలో..

ఆ హామీపై అసెంబ్లీ సాక్షిగా

## చేతులెత్తేసిన కాంగ్రెస్..

మాజీ మంత్రి హాట్ కామెంట్స్



➢ 2వ పేజీలో..

## తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు..

### నా లైఫ్ స్టైల్ వేరు..

- హైదరాబాద్‌లో తిరిగే వారికి వ్యవసాయం ఏమి తెలుసు
- వరివేస్తే ఉరే అని కెసిఆర్ అనలేదా?
- పాడి కౌశిక్ రెడ్డిపై మంత్రి సీతక్క సెటైర్లు

02




**హైదరాబాద్, (నినాదం):** అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. 'తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు..నా లైఫ్ స్టైల్ వేరు' అని సీతక్క అన్నారు. ములుగు నియోజకవర్గంలో తాను తిరిగినట్లు నువ్వు తిరగలేవు అని చెప్పారు. ప్రజలకు ఎవరు ఎక్కువ అందుబాటులో ఉంటారో తేల్చుకుందామని సవాల్ విసిరారు. సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదన్న కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు. హైదరాబాద్‌లో తిరిగే వాళ్లకు రైతులకు బోనస్ వస్తుందో లేదో తెలుస్తుందా అని ప్రశ్నించారు. రైతులతో సంబంధం లేకుండా హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నేతలు తిరుగుతున్నట్లు

దేశంలో అప్రజా స్వామిక

## పాలన

తెలంగాణా లో కెసిఆర్, రేవంత్ ఒక్కటే.

- ప్రజా తిరుగుబాటు తప్పదు
- మాజీ మావోయిస్టు ఎండి హుస్సేన్



03

**జమ్మికుంట, (నినాదం న్యూస్)** రాష్ట్రంలో ప్రజాస్వామిక పాలన అమలు చేస్తానని ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు చెప్పారని కానీ, ప్రశ్నించే అధికారం లేకుండా చేస్తున్నారని ముఖ్యమంత్రి పై మాజీ మావోయిస్టు నేత, సింగరేణి కార్మిక సమాఖ్య (సికాస) వ్యవస్థాపకులు ఎండి హుస్సేన్ అలియాస్ రమాకాంత్ ధ్వజమెత్తారు.

## అందరికీ అవినీతి చరిత్ర

బీజేపీ అధ్యక్షుడి రేసులో

### నేను లేను : బండిసంజయ్

02



**హైదరాబాద్, (నినాదం):** స్టాలిన్ మీటింగ్‌లో అందరూ దొంగలేనని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ అంటూ గత కొద్దిరోజులుగా ప్రచారం జోరుగా సాగుతున్న క్రమంలో 'నేను రాష్ట్ర అధ్యక్ష రేసులో లేను, నాకే రావాలని కోరుకోవడం లేదు' అని తేల్చి చెప్పేశారు. అలాగే సోషల్ మీడియా, మీడియాలో వచ్చే పేర్లపై, ప్రచారం చేసుకునే నేతలపై అధిష్టానం సీరియస్‌గా ఉందని వెల్లడించారు.



దేశం యావత్తూ

## ఎపి వైపు చూస్తోంది

కష్టపడే చంద్రబాబే మాకు నిరంతర స్ఫూర్తి

ఆయన బాటలోనే అభివృద్ధి వైపు అడుగులు

➢ 5వ పేజీలో..

హక్కుల కోసం

బహుజనులు

## ఉద్యమించాలి

కొమురవెల్లి మల్లికార్జునస్వామి దర్శించుకున్న ఎమ్మెల్సీ కవిత




**సిద్దిపేట (నినాదం):** బహుజనుల హక్కుల కోసం దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సి అవసరం ఎమ్మెల్సీ కవిత అన్నారు. దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమంలో తెలంగాణ జాగృతి మొదటి వరుసలో ఉంటుంది అని కవిత పేర్కొ న్నారు. కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. బీసీ బిల్లులు ఆమోదం పొందితే మొక్కు చెల్లించుకుంటానని గతంలో ప్రకటన చేశానని. చట్టసభలు బిల్లులు ఆమోదించిన నేపథ్యంలో కొమురవెల్లిలో మొక్కు చెల్లించుకున్నానని తెలిపారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ డిమాండ్‌కు ప్రభుత్వం తలొగ్గి వేర్వేరు బిల్లును పెట్టిందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లులు ఆమోదం పొందిన రీత్యా ప్రభుత్వం తదుపరి అడుగు వేయాలని డిమాండ్‌చేశారు.

02

### భారీగా విదేశీ మద్యం పట్టివేత

**హైదరాబాద్, (నినాదం):** హైదరాబాద్‌లో భారీగా విదేశీ మద్యం పట్టుబడింది. బషీర్‌బాగ్ కేఫ్ బాహర్ రెస్టారెంట్ సమీపంలోని.. టాటా వాటర్ ఏజెన్సీ గోదాంలో 233 ఫారిన్ లిక్కర్ బాటిళ్లను ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. వీటి విలువ 22 లక్షలు ఉంటుందన్నారు. ప్రధాన నిందితుడు హరీష్ కుమార్ ఈర్వాణీతో పాటు.. విలియమ్స్ జోసెఫ్‌లను అరెస్ట్ చేశారు. ఢిల్లీకి చెందిన మరో ముగ్గురు వ్యాపారులపై కూడా కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఢిల్లీకి చెందిన మద్యం వ్యాపారులు దీపక్, ధర్మబట్టి, సునీల్‌పై కూడా కేసులు నమోదు చేసినట్టు ఎక్సైజ్ హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ తెలిపారు.



# ఇంధన విధానంపై సమీక్షించాలి!

కరోనా తరవాత సొంత వాహనాల వాడుకం పెరిగింది. బ్యాంకులు సులువుగా రుణాలు ఇవ్వడంతో పాటు, వాహనం అన్నది వ్యక్తిగత అవసరంగా మారడంతో ఇప్పుడు ప్రతి ఒక్కరూ టూవీలర్, ఫోర్ వీలర్లను కొనుగోలు చేస్తున్నారు. ఉన్నంతలో తమ ఖర్చులను తగ్గించి ఇందుకు సాహిస్తున్నారు. ఈ క్రమంలో మధ్యతరగతి వారిపై వాహన, పెట్రో,డీజిల్ ఖర్చులు అదనం అవుతున్నాయి. అదే క్రమంలో రిజిస్ట్రేషన్ ధరలు ఇతరత్రా ఖర్చులు పెరుగుతున్నాయి. నిజానికి ప్రభుత్వం సొంతంగా ఇళ్లు కొనుక్కోవాలనుకునే వారికి, కట్టుకునే వారికి అనుగుణంగా రుణాలు ఇచ్చేలా నిబంధనలు సడలించాలి. వాహనాలు, ఇంటి రుణాలపై వడ్డీలు, రిజిస్ట్రేషన్లు తగ్గించాలి. ఇది ఓరకంగా ప్రోత్సాహకరంగానూ ఉంటుంది. వ్యాపారం అభివృద్ధి చెందుతుంది. అలాగే పెట్రో,డీజిల్ ధరలు కూఆ అందుబాటులోకి రావాలి. పెట్రో ధరలకే ఇవి వాహనాలు అందుబాటులోకి వస్ఆయిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ చేసిన వ్యాఖ్యలు కొంత ఉత్సాహాన్ని ఇచ్చేదే. అయితే దేశీయంగా ఇందన రంగాన్ని ప్రోత్సహించాల్సి ఉంది. సోలార్ పవర్ పెద్ద ఎత్తున అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలి. దీంతో విద్యుత్ ఖర్చులు, ఇంధన ఖర్చులు తగ్గుతాయి. బయోడీజిల్ ఉత్పత్తికి అవసరమైన కానుగ చెట్ల పెంపకం అంటూ దివంతగ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎంగా ఉన్న సమయంలో హడావిడి జరిగింది. కానుగ చెట్ల పెంపకానికి ప్రోత్సాహకాలు ఇచ్చారు. అయితే ఆ తరవాత ఏమయ్యిందో ఏమో గానీ దీని ఊసేలేకుండా పోయింది. ప్రత్యామ్నాయ ఇంధన వనరుల గురించి పరిశోధనలు ఏ మేరకు జరుగుతున్నాయో కానీ.. ఇంధన వనరుల కోసం మనం విదేశాలపై ఆధారపడుతున్నాం. లాటిన్ అమెరికా దేశం భారీ పరిమాణంలో చెరకు దిగుబడులను సాధిస్తోంది. ఆ చెరుకు నుంచి నేరుగా బయోడీజిల్‌ను ఉత్పత్తి చేస్తోంది. నేల, నీరు అపారంగా ఉన్న కారణంగా, ఆహార భద్రతపై ఎటువంటి ప్రభావం లేకుండా ఆ సహజ వనరులలో గణనీయమైన భాగాన్ని బయోడీజిల్ ఉత్పత్తికి వినియోగించుకునే వెసులుబాటును పరిశీలించాలి. ఆహారోత్పత్తికి భంగం వాటిల్ల కుండా.. బయోడీజిల్ ఉత్పత్తికి నిరుపయెగంగా ఉన్న భూముల ను వినియోగిస్తే ఫలితం ఉంటంది. బయోడీజిల్ ఉత్పత్తికి చెరుకును మరింతగా ఉత్పత్తి చేయడం వల్ల అధికాదాయం లభిస్తుంది. ఇకపోతే చక్కెర ఉత్పత్తికి వినియోగించుకున్న అనంతరం మిగిలే చెరుకు పిప్పిని విద్యుదుత్పత్తికి వినియోగించు కోవాలని నిపుణులు సూచిస్తున్నారు. వరి, గోధుమ పంటల సాగుతో కూడా మనకు ఎండుగడ్డి అపారంగా సమకూరుతుంది. దానిని పశుగ్రాసంగా మాత్రమే కాకుండా విద్యుదుత్పత్తికి కూడా బాగా వినియోగించు కోవచ్చు. అలాగే కాగితాల తయారీ మొదలైన ఇతర ప్రయోజ నాలు కూడా ఎండుగడ్డితో సమకూరుతాయి. కనుక వివిధ ఉపయోగాలు ఉన్న కారణంగా ఎండుగడ్డిని ఉత్పత్తి చేసుకోవడమే మనకు అనేక విధాలుగా లాభకరమైన వ్యవహారం. ప్రస్తుత ఇంధన సంక్షోభ సమయంలో మనం పలురకాల ప్రత్యామ్నాయాలను ఆలోచనచేయాలి. సమస్యను అధిగమించేందుకు ఇంధన వినియోగాన్ని మరింతగా తగ్గించే విషయమై ప్రభుత్వం దృష్టిపెట్టాలి. సంపన్నులు, సామాన్యులను అందుకు అనుగుణంగా ప్రోత్సహించాలి. దీంతో పర్యావరణం కూడా పరిరక్షించుకోగలం. మన అవసరాల మేరకు...మనకున్న భూమిని,నీటిని ఉపయోగించు కుని ఉత్పత్తులు పెంచుకోకుంటే భవిష్యత్‌లో ఇంతకన్నా దుర్భర పరిస్థితులను ఎదుర్కోవాల్సి రావచ్చు. బయోడీజిల్ ఉత్పత్తికి భారీ పరిమాణంలో నీరు అవసర మవుతుందన్న వాదనా ఉంది. ఒక హెక్టారు భూమిలో చెరకుసాగుకు, గోధుమసాగు కంటే 20రెట్లు అధికంగా నీరు అవసరమవుతుంది. మరి మన జలవనరులు ఇప్పటికే బాగా తగ్గిపోతున్నాయి. ముఖ్యంగా దేశవ్యాప్తంగా భూగర్భ జలాలు ఏయేటి కాయేడు తగ్గిపోతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో చెరుకు సాగుకు మరింతగా భూగర్భ జలాలలను వాడు కుంటే భూగర్భ జలమట్టం మరింతగా పడిపోతుందన్న వాదనా ఉంది. ఈ పరిస్థితి తప్పకుండా మన ఆహార భద్రతకు ముప్పుగా పరిణమిస్తుందని కొందరు హెచ్చరిస్తున్నారు. జీవ ఇంధనాలను ప్రోత్సహించడం అవస రమన్న ఆలోచనచేయడం లేదు. ఇక తాజా పరిస్థితులను పరిశీలిస్తే ఉక్రెయిన్‌లో యుద్ధం ఇంధన చమురు ధర పెరుగుదలకు దారితీసింది. యుద్ధం కొనసాగిన పక్షంలో చమురు ధరలు మరింతగా పెరిగే ప్రమాదం ఎంతైనా ఉంది. తాజాగా పెరిగిన ధరల తీరు చూస్తుంటే ఈ ధరల మోత ఇక ముందు కూడా ఆగదని స్పష్టం అవుతోంది. ప్రత్యామ్నాయ మార్గాలలో ఇంధన భద్రతను సమకూర్చుకోవల్సిన అగత్యాన్ని హెచ్చరిస్తోంది. ఈ పరిణామాల క్రమంలో దేశంలోని పాలకులు ప్రత్యామ్నాయ ఇంధన వనరులపై దృష్టి సారించాలి. మూడు ప్రధాన ఇంధన వనరులు చమురు, బొగ్గు, యురేనియం దిగుమతులపై మన ఆర్థిక వ్యవస్థ ఆధారపడి ఉంది. జీవ ఇంధనాలను ప్రోత్సహించడం ఒక ప్రత్యామ్నాయ మార్గమని పలువురు సూచిస్తున్నారు. చెరుకు నుంచి, సారహీన నేలల్లో పెరిగే జట్రోఫా మొక్కల విత్తనాల నుంచి జీవ ఇంధనాలను ఉత్పత్తి చేసుకోవచ్చని కూడా అంటున్నారు. సారహీన అంటే చౌడు నేలలను ఉపయోగించు కోవడం ద్వారా జీవ ఇంధనాల ఉత్పత్తిని ఇతోధికంగా పెంచుకోవడం సాధ్యమవుతుంది. అలాగే సోలార్ పవర్‌పై విస్తృతంగా పరిశోధనలు జరగగాలి. విద్యుత్ ఉత్పత్తిని పెంచుకుని, వాహనా లకు విద్యుత్ వాడకాన్ని ఉపయోగించేలా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకో వాలి. దేశ శ్రేయస్సు దృష్ట్యా మాత్రమే బయోడీజిల్ మొదలైన జీవ ఇంధనాలను ప్రోత్సహించాలి. అందుకు అవసరమైన పరిశోధనలు జరగాలి. దీని ఉత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వాలి.

## నూనె గింజల ఉత్పత్తిని పెంచాలి

**- దేశీయంగా రైతులను ప్రోత్సహించాలి**

**న్యూఢిల్లీ, మార్చి 22 (నినాదం న్యూస్) :** మన అసవరాలు తీరేలా, మనకు ఆహారాన్ని సమకూర్చేలా దేశీయ వ్యవసాయ విధానంలో మార్పులు రావాలి. వాణిజ్య పంటలను సాగు చేసే రైతులను భారీగా ప్రోత్సహించాలి. వాణిజ్య పంటల సాగుద్వారా లభించిన ఆదాయాన్ని ఆ కుటుంబాలకు చెందేలా చేస్తే వారికి పంటల సాగుపై ఆసక్తితో పాటు ఆదాయం కూడా వస్తుంది. ప్రధానంగా వంటనూనె గింజల ఉత్పత్తికి ప్రోత్సాహకాలు పెంచాలి. ఇందులో నువ్వులు, వేరుశనగ, కొబ్బరి, కుసుమలు, పొద్దుతిరుగుడు ఉత్పత్తులకు ప్రోత్సాహకాలు ఇస్తే..రైతులు కూడా లాభపడతారు. దేశీయంగా వంటనూనెల ఉత్పత్తి పెరుగుతుంది. అలాగే విదేశాల నుంచి నూనెల దిగుమతి చేసుకోవాల్సన ఖర్మ ఉండదదు. ఇంధనం, వంటనూనెలపై మనం విదేశాలపై ఆధారపడకుండా సొంతంగా ఉత్పత్తి చేసుకునే అవకాశాలను పాలకులు పరిశీలించడం లేదు. కనీసం వంటనూనెలకు అసవరమైన వేరుశనగ, నువ్వులు, పొద్దు తిరుగుడు, కుసుమలను పండించి దేశానికి అసవరమైన ఉత్పత్తులు స్వయం సమృద్ధి సాధించాలన్న సంకల్పం పాలకుల్లో కనిపించడం లేదు. అసలు ఇలాంటి ఆలోచన పాలకుల్లో ఉన్నట్లుగా కూడా గోచరించడం లేదు. ఈ క్రమంలో మనం విదేశాలపై ఆధారపడడం, విపరీతంగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేయడం జరుగుతోంది. దీంతో మన సంపాదన అంతా విదేశాలకు తగులబెట్టాల్సి వస్తోంది. వాణిజ్య పంటల సాగు ఇప్పటి వరకు రైతులకు ఆర్థికంగా పెద్దగా దోహదం చేయడం లేదు. ప్రధానంగా వంటనూనెలను దేశీయంగా తయారు చేసుకోవాలి. అలాగే వంటనూనెల ఉత్పత్తికి అసవరమైన నూనెగింజల ఉత్పత్తికి ప్రోత్సాహకాలు ఇవ్వాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ విధానంపై ఓ గట్టి నిర్ణయం తీసుకుని మనం వంటనూనెల కోసం విదేశాలపై ఆధారపడకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. దీంతో అటు రైతులకు కూడా మేలు జరుగుతుంది. చౌడు నేలలను ప్రత్యామ్నాయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవచ్చు. ప్రత్యామ్నాయ పంటలు మనకు మరింత ప్రయోజనకరంగా ఉండేలా పాలకులు ఆలోచనలుచేయాలి. ఆహార పదార్థాలను నిల్వ చేసుకోవడంలో భాగంగా మనకున్న సారవంతమైన నేలలను, నదీజలాలను ఉపయోగించి మన పంటల విధానంలో మార్పులు తీసుకుని రావాలి.వరి, గోధుమ పంటల సాగు ఎండుగడ్డిని సమకూరుస్తుంది. ఇదే పశువులకు ముఖ్య ఆహారం. దీనివల్ల పాల ఉత్పత్తి పెరిగి బాలలకు పోషకాహారం సమృద్ధిగా లభించేందుకు దోహదం జరుగుతోంది. పాడిని, మాంసం కోసం కోళ్లు, మేకలు, గొర్రెల పెంపకాన్ని కూడా పెంచుకునేలా ప్రణాళికలు సిద్దం చేసుకోవాల్సి ఉంది.

## పెరుగుతున్న విద్యుత్ వాడకం

**- వేసవి డిమాండ్‌తో అధికారుల అప్రమత్తం**

**హైదరాబాద్, మార్చి 22 (నినాదం న్యూస్) :** వేసవి ప్రారంభంతో తెలంగాణలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది. ఇది ఏటా జరిగగే ప్రక్రియే. నిరతంర విద్యుత్ సరఫరా కారణంగా ప్రజలు కూడా బిల్లులకు వెరవకుండా వాడేస్తున్నారు. గత నాలుగైదు రోజులు వాతావరణంలో కొంత మార్పుతో చల్లగా ఉన్నా మళ్లీ ఎండవేడిమి అందుకుంది. దీంతో వినియోగంలో ఆల్‌టైమ్ రికార్డు త్వరలో నమోదుకానుందని విద్యుత్ వర్గాలు చెబుతున్నాయి. తెలంగాణ వచ్చిన నాటి పరిస్థితితో పోల్చుకుంటే ప్రస్తుతం డిమాండ్ అధికమని అంటున్నారు. ముమ్మందు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతున్నారు. విద్యుత్ ప్రసారంలో సమస్యలు రాకుండా చూడాలని సిఎం రేవంత్ రెడ్డి కూడా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. కొందరు విద్యుత్ సమస్యలు సృష్టించాలని చూసినా..వెంటనే గుర్తించి అలాంటి వారికి కత్తెర వేశారు. విద్యుత్ వినియోగం పెరగగనుండడంతో కరెంట్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నారు. తెలంగాణలో కరెంటు డిమాండ్ ఆల్ టైమ్ రికార్డుకు దగ్గర్లో ఉంటోంది. అయితే గతేడాది అత్యధికంగా నమోదైన విద్యుత్ డిమాండ్.. ఈ ఏడు ఇప్పటికే అధికమించింది. ఈ నెలాఖరు లోగా 14 వేల మెగావాట్ల విద్యుత్ వినియోగం దాటే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణలో అంతకుమించి విద్యుత్ డిమాండ్ పెరిగింది. అప్పటితో పోలిస్తే కరెంటు కనెక్షన్లు కూడా పెరిగాయి. దీంతో ఎండాకాలం ప్రారంభంలోనే రాష్ట్రంలో కరెంట్ డిమాండ్ పెరుగుతోందని



అధికారులు అంటున్నారు. ఇటు ఉక్కపోత కూడా ప్రారంభం కానుండడంతో కొన్ని రోజుల్లోనే కరెంటు వినియోగం భారీగా అవకాశం ఉందని లెక్క కడుతున్నారు. పెరుగుతున్న విద్యుత్ వినియోగానికి అనుగుణంగా పంపిణీ వ్యవస్థను మరింత పటిష్టపరిచేందుకు విద్యుత్ శాఖ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. అలాగే విద్యుత్ నష్టాలను తగ్గించడం కోసం నాణ్యత కలిగిన మీటర్ల ఏర్పాటు, అధిక సామర్థ్యం ఉన్న కండక్టర్లు మార్చడం వంటివి చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. ఏడాదికి వెయ్యి యూనిట్లకు పైగా తలసరి విద్యుత్ వినియోగం జరిగే రాష్ట్రాల్లో తెలంగాణ అత్యధికంగా 10 శాతం వృద్ధిరేటు సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది.

# భారత స్వాతంత్ర్య సమర యోధుడు ఉద్యమ కారుడు భగత్ సింగ్



భగత్ సింగ్ (1907 సెప్టెంబరు 28–1931 మార్చి 23) భారత స్వాతంత్ర్య సమర యోధుడు, కరుడుకట్టిన ఉద్యమ కారుడు. ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్య పరిచాడు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది కూడా భగత్ సింగే. భారత స్వాతంత్ర్యోద్యమము లో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవ కారులలో ఆయన ఒకడు. ఆ కారణంగానే షహీద్ భగత్ సింగ్ గా నేటికీ కొనియాడ బడుతున్నాడు. భగత్ సింగ్ పూర్వపు పంజాబ్‌లో, ప్రస్తుత పాకిస్తాన్‌లో ఉన్న లాయల్ జిల్లా బంగా సమీపంలోని ఖత్కర్ కలాన్ గ్రామంలోని సంధు ఝాట్ కుటుంబంలో సర్దార్ కిషన్ సింగ్ , విద్యావతి దంపతులకు జన్మించా డు. భగత్ అనే పదానికి "భక్తుడు" అని అర్థం. భగత్ సింగ్ మూడేళ్ళ పిల్లాడిగా ఉన్నప్పుడు తండ్రి కిషన్ సింగ్, భగత్ సింగ్‌ను చంకకెత్తుకొని, కొత్తగా వేస్తున్న తోటను చూడ్డానికి పొలాల్లోకి వెళ్ళాడు. వెంటనే కిందికి దిగిన భగత్ సింగ్ ఆ మట్టిలో ఆడుకుంటూనే చిన్న చిన్న గడ్డిపరక లను నాటడం మొదలు పెట్టాడు. తండ్రి "ఏం చేస్తున్నావ్ నాన్నా" అని ప్రశ్నిస్తే, భగత్ సింగ్ " తుపాకులు నాటుతున్నా" అని బదులిచ్చాడు. భవిష్యత్తుకు బాల్యం మొలకలు వేసే వయస్సులో తుపాకులను మొలకెత్తించాలని చూడడం ఆయన వ్యక్తిత్వానికి మచ్చుతునక. 13 ఏళ్ల ప్రాయంలోనే మహాత్మా గాంధీ సహాయ నిరాకరణో ద్యమానికి సింగ్ ప్రభావితుడ య్యాడు. ఆ సమయంలో బ్రిటీష్ ప్రభుత్వానికి ఎదురుతిరిగిన భగత్ ప్రభుత్వ పాఠశాల పుస్తకాలు, బ్రిటీషు దిగుమతి దుస్తులను తగులబెట్టడం ద్వారా గాంధీ సిద్ధాంతాలను అనుసరించాడు. లాలా లజపత్ రాయ్ మరణం, సాండర్స్ హత్యల తరువాత 1928 లో భారత్‌లోని వర్తమాన రాజకీయ పరిస్థితిపై నివేదికను కోరుతూ సర్ జాన్ సైమన్ నేతృత్వంలో బ్రిటీష్ ప్రభుత్వం ఒక కమిషన్‌ను ఏర్పాటుచేసింది.

భారత దేశానికి వచ్చిన సైమన్ కమిషన్లో ఒక్క భారతీయుడైనా లేనందుకు నిరసనగా, ఉద్యమంలో లాల్‌జీ కీలక పాత్ర వహించి, సైమన్ కమిషన్‌ను బహిష్కరించాలి అంటూ పంజాబ్ అసెంబ్లీలో ఆయన తీర్మానం పెట్టి గెలిపిం చారు. ఇది ప్రభుత్వానికి కంటగిం పుగా మారింది. అక్టోబర్ 30, 1928న ఆ కమిషన్ లాహోర్ రాగా, లాల్‌జీ కూడా అహింసతో, మౌనం గా సైమన్ వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మౌనంగా ఉద్యమి స్తున్న వారిపైన కూడా లాఠీ చార్జికి ఆదేశించాడు పోలీసు సూపరింటెం డెంట్ జేమ్స్ ఏ స్కాట్. తను స్వయంగా లాల్‌జీ మీద దాడి చేసి, లాల్‌జీ ఛాతీ మీద లాఠీ తో స్కాట్ తీవ్రంగా కొట్టాడు. ఆ దెబ్బలతోనే లాల్‌జీ నవంబర్ 17న చని పోయారు. ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చు కోవాలని నిర్ణయించు కున్నాడు. పోలీసు అధికారి స్కాట్‌ను హత మార్చడానికి విప్లవకారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్, సుఖ్‌దేవ్ థాపర్‌లతో ఆయన చేతులు కలిపాడు. డీఎస్పీ జే. పీ. సాండర్స్ కనిపించినప్పుడు పొర పాటుగా స్కాట్ అనుకుని, జైగో పాల్ ఆయన్ను కాల్చమంటూ సింగ్‌కు సంకేతాలిచ్చాడు. ఫలితం గా స్కాట్‌కు బదులు సాండర్స్ హతమయ్యాడు. ఫిరోజ్ పూర్లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హత మార్చి నందుకు గాను వారికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్ సహా ముగ్గురికి ఉరిశిక్ష ఖరారు చేసిన తీర్పు వివరాలను 2015లో ప్రచురించారు. అనే విడుదల చేసిన పత్రంలో 1930 అక్టోబర్ 7వ తేదీన ఉరిశిక్ష విధిస్తూ తీర్పిచ్చినట్లు స్పష్టంగా ఉంది. 1931, మార్చి 23న ఉరిశిక్ష అమలు చేసినట్లు మరో పత్రంలో వివరాలు ఉన్నాయి. జైలు సూపరింటెండెంట్ సంతకం చేసిన పేపర్‌ను టైమ్స్ ఫ్యాక్ట్ చెక్ గుర్తించి బహిర్గతం చేసి, లాహోర్ లోని పంజాబ్ శాఖలో ఈ పత్రాలను ఇటీవల ప్రదర్శనకు ఉంచారు.

1930 అక్టోబర్ 7 న న్యాయ స్థానము తీర్పును వెలువరించింది. తీర్పు 281 పేజీల్లో ఇవ్వబడింది. విచారణ ఎదుర్కొన్న వారందరికీ ఇలా శిక్షలు ఇవ్వబడ్డాయి. ఉరిశిక్ష: 1.భగత్ సింహ్ 2. సుఖఃదేవ్ 3. రాజగురులకుబీ అలాగే ఆజన్మాంతర జీవిత ఖైదు: 1.కిశోరీలాల్ 2. మహావీర్ సింహ్ (అండమాన్లో 9 రోజులు నిరాహార దీక్ష చేసి అమరుడయ్యాడు. 3. విజయ్ కుమార్ సింహ్ 4. శివవర్మ 5. గయా ప్రసాద్ 6. జయ దేవ్ కపూర్ 7. కమల్నాథ్ తివారిలకుబీ అలాగే జీవిత ఖైదు: 1.కుందాన్లాల్ ( 7 సంవత్సరాలు) 2. ప్రేమదత్ ( 5 సంవత్సరాలు)లకుబీ అలాగే అజయ్ ఘోష్, సురేంద్రనాథ్ పాండియ ఇంకా జితేంద్రనాథ్ సన్యాల్ లను విడిచి పెట్టారు. విచారణ లో ఉన్నవారందరూ కోర్టులను బహిష్కరించడం వలన తీర్పును లాహోర్ లోని సెంట్రల్ జైలు లో వినిపించారు. తమను యుద్ధ ఖైదీలుగా గుర్తించడం ద్వారా ఉరి తీయ కుండా కాల్పుల బృందం చేత హతమార్చాలని జైలులో ఉన్నప్పుడు భగత్ సింగ్ , మరో ఇద్దరు వైస్రాయికి లేఖ రాశారు. క్షమాభిక్ష ముసాయిదా లేఖపై సంతంకం కోసం భగత్ సింగ్ మిత్రుడు ప్రన్నత్ మెహతా ఆయన్ను ఉరితీయడానికి నాలుగు రోజుల ముందు మార్చి 20న జైలులో కలిశాడు. అయితే సంతకం చేయడానికి సింగ్ నిరాకరించాడు.

మార్చి 23న ఉరితీసినట్లు జైలు అధికారులు మరణ ధ్రువీకరణ పత్రాన్ని విడుదల చేశారు. అప్పటి సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్ వి.ఎన్. స్మిత్ ప్రకారం, భగత్ సింగ్‌ను ముందుగానే ఉరితీశారు. సాధారణంగా ఉదయం 8 గంటలకు ఉరితీసేవారు. అయితే ఏమి జరిగిందో ప్రజలు తెలుసుకునే లోగానే ఆయన్ను ఉరితీయాలని నిర్ణయించుకుని..సుమారు రాత్రి 7 గంటల ప్రాంతంలో ఉరి తీశారు. భగత్ సింగ్ వీర మరణం వృథా కాలేదు, ఎందరో యువకులను భారత స్వాతంత్ర్యోద్యమము వైపుకు మరల్చింది. భగత్ సింగ్ మరణం భారత స్వాతంత్ర్యోద్యమ కొనసాగింపుకు సాయపడేలా వేలాది మంది యువకుల్లో స్ఫూర్తిని నింపింది. ఆయన ఉరి అనంతరం ఉత్తర భారతాన పలు ప్రాంతాల్లో బ్రిటీష్ ప్రభుత్వమునకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు వెల్లువెత్తాయి.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# విప్లవ అమర వీరుడు సుఖ్‌దేవ్



భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ముగ్గురు అమర వీరుల త్యాగం మరువ లేనిది. పంజాబ్ కేసరి బిరుదాంకితులైన, ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు లాలా లజపత్ రాయ్ సైమన్ కమీషన్ కు వ్యతిరేకంగా లాహోర్ లో జరిగిన నిరసన ఊరేగింపులలో ఇంగ్లీషు పోలీసు సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కాట్ చేతిలో ఘోరంగా లాఠీ దెబ్బలు తిని, 1928 నవంబరు 17న మరణించారు. ఈ క్రమంలో లజపత్ రాయ్ హత్యకు ప్రతీకారంగా, స్కాట్ ను హతమార్చే వ్యూహం అమలులో పొరపాటున స్కాట్ అనుకుని జె.పి.సాండర్స్ ను హత మార్చినందుకు గాను ముగ్గురికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్, రాజ్‌గురు తో పాటు సుఖ్ దేవ్ థాపర్ ను 1931 మార్చి 23న లాహోరు సెంట్రల్ జైలులో సాయంకాలం ఉరి తీశారు. అలా ఆ ముగ్గురు త్యాగ మూర్తులు అమరులైనారు. సుఖ్ దేవ్ థాపర్ (15 మే 1907 – మార్చి 23, 1931) భారత స్వాతంత్ర్య సమర, ఉద్యమ కారుడు. ఆయన భగత్ సింగ్, రాజ్‌గురుల సహచరుడు. సుఖ్ దేవ్ హిందూస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అనే సంస్థలో ముఖ్యమైన నాయకుడు. లాహోర్ నేషనల్ కాలేజిలో భారత పురాతన ఔన్నత్యాన్ని అధ్యయనం చేయడానికి, ప్రపంచ విప్లవ పరిణా మాలు పరిశీలించడానికి ఒక అధ్యయన కేంద్రాన్ని (స్టడీ సర్కిల్) ప్రాంభించాడంటారు. తన సహచరు లైన భగత్ సింగ్ , కామ్రేడ్ రామ చంద్ర, భగవతీ చరణ్ వోహ్రా లతో కలిసి లాహొరులో "నవ జవాన్ భారత సభ" ప్రారంభించాడు. దేశ స్వాంతంత్ర్యానికి యువతను ఉత్తేజితులను చేయడం, ప్రజలలో హేతు వాదాన్ని పెంపొందించడం, మత వైషమ్యాలను నిరోధించడం, అంటరాని తనాన్ని అరికట్టడం ఆ సంస్థ ఆశయాలు. పండిట్ రామప్రసాద్ బిస్మిల్, చంద్రశేఖర ఆజాద్‌ల ప్రభావం సుఖదేవ్‌పై బలంగా ఉండేది. ఖైదీల పట్ల చూపుతున్న అమానుష విధానాలకు వ్యతిరేకంగా 1929లో జరిగిన నిరాహార దీక్షలో సుఖదేవ్ పాల్గొన్నాడు. 1927లో భారత దేశానికి వచ్చిన సైమన్ కమిషన్ లో ఒక్క భారతీయుడైనా లేనందుకు నిరసనగా, ఉద్యమంలో లాలా లజపత్ రాయ్ కీలక పాత్ర వహించి, సైమన్ కమిషన్‌ను బహిష్కరించాలి అంటూ పంజాబ్ అసెంబ్లీలో ఆయన తీర్మానం పెట్టి గెలిపించారు. ఇది ప్రభుత్వానికి కంటగింపుగా మారింది. అక్టోబర్ 30, 1928న ఆ కమిషన్ లాహొర్ రాగా, లాల్‌జీ కూడా అహింసతో, మౌనంగా సైమన్ వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మౌనంగా ఉద్యమిస్తున్న వారిపైన కూడా లాఠీ చార్జికి ఆదేశించాడు పోలీసు సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కాట్. తను స్వయంగా లాల్‌జీ మీద దాడి చేసి, లాల్‌జీ ఛాతీ మీద లాఠీతో స్కాట్ తీవ్రంగా కొట్టాడు. ఆ దెబ్బలతోనే లాల్‌జీ నవంబర్ 17న చనిపోయాడు. ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చు కోవాలని నిర్ణయించు కున్నాడు. పోలీసు అధికారి స్కాట్‌ను హత మార్చడా నికి విప్లవ కారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్, సుఖ్‌దేవ్ థాపర్ లతో భగత్ సింగ్ చేతులు కలిపాడు. డీఎస్పీ జే. పీ. సాండర్స్ కనిపించినప్పుడు పొరపాటుగా స్కాట్ అనుకుని, జైగోపాల్ ఆయనను కాల్చమంటూ సింగ్‌కు సంకేతాలిచ్చాడు. ఫలితంగా స్కాట్‌కు బదులు సాండర్స్ హతమయ్యాడు. ఫిరోజ్ పూర్లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హత మార్చినం దుకు గాను వారికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్ సహా ముగ్గురికి ఉరిశిక్ష ఖరారు చేసిన తీర్పు వివరాలను ప్రచురించారు. '%ఝొతీఖీఖిత్ శీట జుఇవఝెఅశీఅ నాఅ నావత్‌వఅఎవ నాట ఐమ్షాత్ర%' అనే విడుదల చేసిన పత్రంలో 1930 అక్టోబర్ 7వ తేదీన ఉరిశిక్ష విధిస్తూ తీర్పిచ్చినట్లు స్పష్టంగా ఉంది. 1931, మార్చి 23న ఉరిశిక్ష అమలు చేసినట్లు మరో పత్రంలో వివరాలు ఉన్నాయి. జైలు సూపరింటెండెంట్ సంతకం చేసిన పేపర్‌ను టైమ్స్ ఫ్యాక్ట్ చెక్ గుర్తించి బహిర్గతం చేసి, లాహొర్ లోని పంజాబ్ శాఖలో ఈ పత్రాలను ఇటీవల ప్రదర్శనకు ఉంచారు. 1930 అక్టోబర్ 7 న న్యాయ స్థానము తీర్పును వెలువరించింది. తీర్పు 281 పేజీల్లో ఇవ్వబడింది. విచారణ ఎదుర్కొన్న వారందరికీ వివిధ శిక్షలు ఇవ్వబడ్డాయి. ఉరిశిక్ష: 1.భగత్ సింగ్ 2. సుఖ్ దేవ్ 3. రాజగురులకుబీ అలాగే ఆజన్మాంతర జీవిత ఖైదు: 1.కిశోరీ లాల్ 2. మహావీర్ సింహ్ (అండమాన్లో 9 రోజులు నిరాహార దీక్ష చేసి అమరుడయ్యాడు. 3. విజయ్ కుమార్ సింహ్ 4. శివవర్మ 5. గయా ప్రసాద్ 6. జయ దేవ్ కపూర్ 7. కమల్ నాథ్ తివారి లకుబీ అలాగే జీవిత ఖైదు: 1.కుందాన్లాల్ ( 7 సంవత్సరాలు) 2. ప్రేమదత్ ( 5 సంవత్సరాలు)లకుబీ అలాగే అజయ్ ఘోష్, సురేంద్రనాథ్ పాండియ ఇంకా జితేంద్రనాథ్ సన్యాల్ లను విడిచి పెట్టారు. విచారణలో ఉన్న వారందరూ కోర్టులను బహిష్కరించడం వలన తీర్పును లాహొర్ లోని సెంట్రల్ జైలులో వినిపించారు.

తమను యుద్ధ ఖైదీలుగా గుర్తించడం ద్వారా ఉరి తీయ కుండా కాల్పుల బృందం చేత హత మార్చాలని జైలులో ఉన్నప్పుడు భగత్ సింగ్ , మరో ఇద్దరు వైస్రాయికి లేఖ రాశారు. క్షమాభిక్ష ముసాయిదా లేఖపై సంతంకం కోసం భగత్ సింగ్ మిత్రుడు ప్రన్నత్ మెహతా ఆయనను ఉరి తీయడానికి నాలుగు రోజుల ముందు మార్చి 20న జైలులో కలిశాడు. అయితే సంతకం చేయడానికి సింగ్ నిరాకరించాడు. మార్చి 23న ఉరి తీసినట్లు జైలు అధికారులు మరణ ధ్రువీకరణ పత్రాన్ని విడుదల చేశారు. అప్పటి సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్ వి.ఎన్. స్మిత్ ప్రకారం, భగత్ సింగ్‌ను ముందుగానే ఉరితీశారు. సాధారణంగా ఉదయం 8 గంటలకు ఉరి తీసేవారు. అయితే ఏమి జరిగిందో ప్రజలు తెలుసుకునే లోగానే ఆయన్ను ఉరితీయాలని నిర్ణయించుకుని...సుమారు రాత్రి 7 గంటల ప్రాంతంలో ఉరి తీశారు. తాపర్ సుఖ్ దేవ్, శివరామ్ రాజ్‌గురు లను లాహొర్ సెంట్రల్ జైలులో తర్వాత ఉరి తీశారు. వారి మృత దేహాలను సట్లెజ్ నది ఒడ్డున రహస్యంగా దహనం చేశారు. సుఖ్ దేవ్ ను ఉరి తీయడానికి ముందు, ఆయన మహాత్మా గాంధీకి ఒక లేఖ వ్రాశాడు. విప్లవ మార్గంలో ఉద్యమిస్తున్న వారిపట్ల మహాత్మా గాంధీ అనుసరిస్తున్న ప్రతికూల ధోరణిని ఈ లేఖలో సుఖ్ దేవ్ విమర్శించాడు. సుఖ్ దేవ్‌కు ఉరి శిక్ష వేయడానికి ఆధారమైన ప్రధాన సాక్ష్యం హంసరాజ్ వోహ్రా ఇచ్చాడు. అయితే సుఖ్ దేవ్ స్వయంగా తన నేరాన్ని అంగీకరించాడని వోహ్రా వివరించాడు. ముగ్గురు త్యాగధనుల వీర మరణాలు వృథా కాలేదు, ఎందరో యువకులను భారత స్వాతంత్ర్యో ద్యమము వైపుకు మరల్చింది.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

## జవాబుదారీతనం లేని ఎయిండియా

**- విమానాల ఆలస్యంపై సుప్రియా సూలే అసహనం**

**ముంబై, మార్చి 22 (నినాదం న్యూస్) :** ఎయిర్ ఇండియా విమానంపై ఎన్సీపీ ఎంపీ సుప్రియా సూలే అసహనం వ్యక్తంచేశారు. తాను ప్రయాణించాల్సిన విమానం కోసం గంటకు పైగా వేచి చూడాల్సి వచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా విమానయాన సంస్థలు జవాబుదారీతనంతో వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర పౌర విమానయాన శాఖను కోరారు. ఈమేరకు ఆమె ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ఎయిర్ ఇండియా విమానాలు నిరంతరం ఆలస్యం అవుతున్నాయి. మేము ప్రీమియం ఛార్జీలు చెల్లిస్తాం. అయినప్పటికీ విమానాలు సమయానికి చేరుకోవు. దీని కారణంగా పిల్లలు, వృద్ధులతో సహా అనేకమంది ఇబ్బందులు పడుతున్నారు. నేను ఎయిర్‌ఇండియా సంస్థకు చెందిన విమానంలో ప్రయాణించా. దీనికోసం గంట 19 నిమిషాలు వేచి చూడాల్సి వచ్చింది. ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేసే ఇలాంటి ఆలస్యాలు ఆమోదయోగ్యం కావు. విమానయాన సంస్థలకు కఠినమైన నిబంధనలు విధించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని ఈసందర్భంగా కోరుతున్నా. ఇలాంటి జాప్యాలు పునరావృతం కాకుండా ఆయా సంస్థలు బాధ్యతగా వ్యవహరించాలి. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలి' అని ఆమె రాసుకొచ్చారు. ఇక, ఈ పోస్టుపై ఎయిర్ ఇండియా సంస్థ స్పందించింది. తమ చేతుల్లో లేని పలు సమస్యల వల్ల విమానాలు ఆలస్యం అవుతున్నాయని తెలిపింది. మీరు ప్రయాణించే విమానానికి అలాంటి సమస్యే ఎదురైనట్లు వెల్లడించింది. ఇలాంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని ఎక్స్ వేదికగా పేర్కొంది.

## మంచినే ఆలోచించాలి.. ఆచరించాలి!

**తిరుమల,మార్చి 22 (నినాదం న్యూస్) :** మిడత ఓ అల్పప్రాణి. శక్తికి తగిన పని మాత్రమే చేయాలన్నదానికి అది సంకేతం. ఆశకు ప్రలోభాలకు లొంగి, భ్రమపడి మనిషి తలకు మించిన భారాన్ని మోయకూడదు. తుమ్మెద- సారాన్ని గ్రహిస్తుంది. అదే కోవలో, మనిషి తన శ్రవణేంద్రియాలతో మంచినే వినాలి. కర్మేంద్రియాలతో సత్కర్మాచరణ చేయాలి. ఏనుగును పట్టేందుకు గొయ్యి తీసి, పైన పచ్చని ఆకులు, కొమ్మలు పరుస్తారు. ఆశతో కూడిన కోర్కెలతో ఏనుగు అటుగా వెళ్ళి గోతిలో పడిపోతుంది. కోరికలు అదుపులో లేకుంటే మనిషి పరిస్థితీ అంతే! తేనెటీగ నిరంతర శ్రమకు నిదర్శనం. కష్టపడి తేనెను సేకరించి, దాచిపెడుతుంది. తిరిగి శ్రమిస్తూనే ఉంటుంది. ప్రతిబంధకాలెదురైనా, సాధకుడు తన ప్రయత్నాన్ని పట్టుదలగా కొనసాగించాలన్న సత్యాన్ని అది చెబుతుంది. లేడిది విశ్లేషణా శక్తి. తాబేలు ఇంద్రియ నిగ్రహాన్ని సూచిస్తుంది. ముంగిస- దొరికినదే పెన్నిధిగా భావిస్తుంది. ఇవన్నీ మనిషి గ్రహించాల్సిన సూత్రాలు. సాలీడు లాలాజలంతో గూడు అల్లుకొంటుంది. దానిలో చిక్కువ డదు. అలాగే మనిషి బంధాలు, మమకారాలు, నేను-నాది అనే ఊబిలో చిక్కుకోరాదు. ఆత్మరక్షణా కవచాన్ని సృష్టించు కోవాలి. పరమాత్మ తత్వాన్ని అర్థం చేసుకోవాలి.నూరేళ్ళ జీవితం- భగవానుడిచ్చిన వరం. మనిషి చుట్టూ ఉన్న ప్రపంచం ఆనందంగా ఉండాలి. అందుకు అతడు సత్యశోధకుడు కావాలి. జీవరాశుల్ని గురువులుగా భావించే తీరుతో, మరింత జ్ఞాన సంపన్నుడు కావాలి!

## అజరామరం రాజ్ గురు త్యాగం



హరి శివరాం రాజ్ గురు (1908 ఆగస్టు 24 – 1931 మార్చి 23) భారత స్వాతంత్ర్య సమర యోధుడు, ఉద్యమ కారుడు. ఆయన భగత్ సింగ్, సుఖ్ దేవ్ ల సహచరునిగా గుర్తింపు పొందాడు. 1928లో లాలా లజపతి రాయ్ మరణానికి కారణమైన బ్రిటిష్ వారిపై పగతీర్చుకోవడానికి, ఫిరోజ్ పూర్లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హతమార్చి నందుకు గాను 1931 మార్చి 23 న భగత్‌సింగ్, సుఖ్‌దేవ్ లతో పాటు ఉరితీతకు గురైనాడు. రాజ్‌గురు మరాఠీ బ్రాహ్మణ కుటుంబంలో 1908 ఆగస్టు 24 న ప్రస్తుత పూణే సమీపంలో భీమా నది ఒడ్డున ఉన్న ఖేద్ గ్రామంలో వద్ద పార్వతి దేవి, హరినారాయణ దంపతులకు జన్మించాడు. ఆయన ఖేద్ వద్ద ప్రాథమిక విద్యను పూర్తిచేసి, తరువాత పూనా లోని న్యూ ఇంగ్లీష్ హైస్కూల్లో చదువుకున్నాడు. అతను హిందూస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ సభ్యుడు. అతను బ్రిటిష్ పాలన నుండి భారత దేశం ఏ విధంగానైనా విముక్తి పొందాలని కోరుకున్నాడు. రాజ్‌గురు, భగత్ సింగ్, సుఖ్‌దేవ్‌లు సహ ఉద్యోగు లయ్యారు. అక్టోబర్ 30, 1928న సైమన్ కమిషన్ లాహొర్ రాగా, లాలా లజపతి రాయ్ అహింసతో, మౌనంగా సైమన్ వ్యతిరేక కార్య క్రమాన్ని నిర్వహించారు. మౌనంగా ఉద్యమిస్తున్న వారిపై పోలీసులు, అలాగే పోలీసు సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కాట్ తను స్వయంగా లాల్‌జీ మీద దాడి చేసి, లాల్‌జీ ఛాతీ మీద లాఠీ తో స్కాట్ తీవ్రంగా కొట్టగా ఆ దెబ్బల తోనే లాల్‌జీ నవంబర్ 17న చని పోయారు. లజపతిరాయ్ హత్యకు ప్రతీకారార్థం విప్లవ కారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్, సుఖ్‌దేవ్ థాపర్‌లతో భగత్ సింగ్ చేతులు కలి పాడు. డీఎస్పీ జే.పీ. సాండర్స్ కనిపించి నప్పుడు పొరపా టుగా స్కాట్ అనుకుని, జైగోపాల్ ఆయన్ను కాల్చమంటూ సింగ్‌కు సంకేతాలివ్వగా స్కాట్‌కు బదులు సాండర్స్ హత మయ్యాడు. ఫిరోజ్ పూర్లో బ్రిటిష్ పోలీసు అధికారి జే.పీ సాండర్స్ ను హత మార్చినందుకు గాను వారికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. 1930 అక్టోబర్ 7 న న్యాయ స్థానం తీర్పును వెలువరిం చింది. తీర్పు 281 పేజీల్లో ఇవ్వబడింది. విచారణ ఎదుర్కొన్న భగత్ సింహ్, సుఖఃదేవ్, రాజగురులకు ఉరిశిక్ష విధించారు.ముగ్గురు స్వాతంత్ర్య సమర యోధులను 23 మార్చి 1931 న ఉరితీశారు. పంజాబ్ లోని ఫిరోజ్ పూర్ జిల్లాలోని సట్లెజ్ నది ఒడ్డున ఉన్న హుస్సేనివాలా వద్ద దహనం చేశారు. భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ మరణం భారత స్వాతంత్ర్యోద్యమ కొనసాగింపుకు వేలాది మంది యువకుల్లో స్ఫూర్తిని నింపింది.

**రామ కిష్టయ్య సంగన భట్ల...**
**9440595494**

# దక్షిణాదిలో సీట్లు తగ్గకుండా చూడండి

**• ప్రధాని మోడీకి మాజీ సీఎం జగన్ లేఖ**



**అమరావతి, మార్చి22(నినాదం న్యూస్):** డీలిమిటేషన్‌పై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లేఖ రాశారు. దక్షణాది రాష్ట్రాలకు సీట్ల సంఖ్యలో తగ్గింపు లేకుండా చూడాలని లేఖలో ప్రధానిని కోరారు. 2026లో జరిగే డీలిమిటేషన్ పై దక్షిణాది రాష్ట్రాల్లో ఆందోళన ఉంది.. తమ రాష్ట్రాల్లో నియోజకవర్గాలు తగ్గుతాయనే చర్చ ఆందోళన కలిగిస్తోంది.. గత 15 ఏళ్లలో దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తగ్గింది.. గతంలో కేంద్రం ఇచ్చిన జనాభా నియంత్రణ పిలుపు మేరకు ఈ తగ్గుదల కనిపించింది.. ఇప్పుడు జనాభా లెక్కల ప్రకారం డిలిమినేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు భాగస్వామ్యం తగ్గుతుంది.. అందుకే జనాభా లెక్కల ప్రకారం ఈ డీలిమిటేషన్ లేకుండా చూడాలి అని వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చెప్పుకొచ్చారు. అయితే, పార్లమెంటు-లో తీసుకునే విధాన నిర్ణయాలలో అన్ని రాష్ట్రాలకు సమాన భాగస్వామ్యం కల్పించేలా ఉండాలి అని వైఎస్ జగన్ పేర్కొన్నారు. అందుకే దక్షిణాదిన సీట్ల తగ్గింపు లేకుండా చూడాలని చెప్పారు. ఇక, అప్పుడే జాతీయ విధాన రూపకల్పనలో అన్ని రాష్ట్రాలకు సరైన భాగస్వామ్యం ఉంటుందని తెలిపారు. ఈ కోణంలో ఆలోచించి డీలిమిటేషన్ చేపట్టాలని కోరుకుంటు-న్నాను అని జగన్ లేఖలో వెల్లడించారు.

# పుడమిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనదే..

**• ఎర్త్ అవర్ సందర్భంగా సీఎం చంద్రబాబు పిలుపు**

**అమరావతి, మార్చి22(నినాదం న్యూస్):** అన్ని జీవరాశులకు భూమే ఏకైక ఇల్లని, దాన్ని రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. భూమిని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ చేయగలిగినంత సహాయం చేయాలని ఏపీ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ఎర్త్ అవర్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లమంది ప్రజలను ఏకం చేస్తోందని, అందరూ కలిసి ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సంవత్సరం మార్చి 22న ప్రపంచ నీటి దినోత్సవం, అలాగే ఎర్త్ అవర్ రెండూ ఒకే రోజు రావడం సంతోషంగా ఉందని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. మానవ జీవితంలో నీరు, విద్యుత్ శక్తి ఎంతో ముఖ్యమైన మూల స్తంభాలని పేర్కొన్నారు. నీరు, విద్యుత్ శక్తి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని ముఖ్యమంత్రి చెప్పారు. వీటి ప్రాముఖ్యతను గుర్తించడం వల్లే నీటి భద్రత, ఇంధన వ్యయ ఆప్టిమైజేషన్ అంశాలను స్వర్ణ ఆంధ్ర-2047 మార్గదర్శక సూత్రాల్లో పొందుపరిచినట్లు- చెప్పుకొచ్చారు. వీటిని పొదుపుగా వాడుకోవడం స్థిరమైన భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తుందని ఆకాంక్షించారు. ఈ అంశంలో ఆంధప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తన వంతు కృషి చేస్తోందని, కానీ సమష్టి కృషి ఎంతో అవసరమని సీఎం చంద్రబాబు చెప్పారు. ఏపీ ప్రభుత్వంతో కలిసి ప్రతి ఒక్కరూ తమ వంతుగా పని చేసినప్పుడు మాత్రమే లక్ష్యాన్ని చేరుకోగలుగుతామని చెప్పుకొచ్చారు. చిన్న చర్యలే రేపటి పెద్దపెద్ద మార్పులకు దారితీస్తాయని, అంతా కలిసి పని చేస్తే ప్రభావవంతమైన మార్పు తీసుకురాగలుగుతామని అన్నారు. ప్రతి ఒక్కరూ నీరు, విద్యుత్ పొదుపు విషయంలో వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకుని పొదుపుగా వాడాలని సీఎం చంద్రబాబు సూచించారు.

అంబేద్కర్ విగ్రహాన్ని అవమానం


# నిందితులపై చర్యలకు.. డీజీపీకి సీఎం ఆదేశం



**అమరావతి, మార్చి22(నినాదం న్యూస్):** తూర్పు గోదావరి జిల్లాలోని నల్లజర్ల మండలంలో గల దూబచర్లగాంధీ కాలనీలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన ఘటనను ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఖండించారు. ఈ ఘటనపై ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాతో శనివారం రాష్ట్ర సచివాలయంలో సమీక్ష చేశారు. నిందితులపై కఠిన చర్యలకు ఆదేశించారు. భారతరత్న అంబేద్కర్‌ను అగౌరవపరిచేలా విగ్రహం పట్ల దుశ్చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీకి సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఘటనపై డీజీపీ, పోలీస్ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. ఈ ఘటనపై పూర్తి వివరాలను సీఎం చంద్రబాబుకు డీజీపీ తెలిపారు. ఈ ఘటనలో కుట్ర కోణాన్ని వెలికి తీయాల్సిందిగా డీజీపీని ఆదేశించారు. దీనిపై దర్యాప్తు ప్రారంభించినట్లు- సీఎంకు డీజీపీ తెలిపారు. నిందితులను గుర్తించి అరెస్టు చేసేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు- చేసినట్లు- సీఎంకు వివరించారు. వర్గాల మధ్య విద్వేషాలు రగిల్చేలా కుట్ర చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సీఎం చంద్రబాబు కోరారు. పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని, వివిధ వర్గాల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టే వారిపై నిఘా ఉంచాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

# త్వరలోనే దేవాలయ పాలకమండళ్లు

**• వ్యవసాయ మార్కెట్ కమిటీలపైనా దృష్టి**
**• కసరత్తు చేస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు**



**అమరావతి, మార్చి22(నినాదం న్యూస్):** ఆంధప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే రెండు దఫాలుగా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసింది.. కూటమిలో భాగస్వాములైన తెలుగుదేశం, జనసేన, బీజేపీ నేతలకు వివిధ నామినేటెడ్ పోస్టులు కట్టబెట్టారు.. ఇక, మూడో జాబితాలో మరికొన్ని కీలక పోస్టులను భర్తీ చేసేందుకు కసరత్తు చేస్తోంది సర్కార్.. దేవాలయాల పాలక మండళ్లపై కసరత్తు పూర్తి చేశారు.. 222 మార్కెట్ యార్డ్ కమిటీల జాబితా సిద్ధం అవుతోందని సమాచారం. చైర్మన్ పదవులకు 2 నుంచి 3 పేర్ల ప్రతిపాదనలు రాగా.. ఈ వారంలో పదవుల భర్తీకి సన్నాహాలు సాగుతున్నాయి.. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల పాలక మండళ్లను భర్తీ చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది సర్కార్.. ఇప్పటికే పాలకమండళ్ల నియామకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వద్దకు పూర్తిస్థాయి నివేదిక వెళ్లగా.. తెలుగుదేశంతో పాటు- బీజేపీ, జనసేన పార్టీలిచ్చిన సిఫార్సుల జాబితా కూడా చంద్రబాబు వద్దకు చేరిందని సమాచారం.. ఈసారి మొత్తం 21 ప్రముఖ ఆలయాలకు పాలకమండళ్లను నియమించనున్నారు.. దేవాలయ కమిటీ- చైర్మన్ తో పాటు- సభ్యులను కూడా నియమించేందుకు రంగం సిద్ధం అవుతోంది..మరోవైపు.. వ్యవసాయ మార్కెట్ కమిటీలను నియమించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూర్తిస్థాయి కసరత్తు చేస్తున్నారు.. ఏప్రిల్ మొదటి వారంలోగా మార్కెట్ యార్డ్ చైర్మన్ల నియామకాలను చేపట్టేందుకు కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు.. ఇప్పటికే మార్కెట్ కమిటీ-ల నియామకాలకు సంబంధించిన పక్రియ మొదలు అయ్యింది.. ప్రతి జిల్లా నుంచి నివేదికలు తెప్పించుకుంటోంది అధిష్టానం.. రిజర్వేషన్ల ఆధారంగా పదవులను భర్తీ చేయబోతున్నారు.. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఓసీలకు సమ న్యాయం జరిగేలా సీఎం చంద్రబాబు కసరత్తు చేస్తున్నారట.. జిల్లాల వారీగా రిజర్వేషన్లకు సంబంధించిన నివేదికలు కూడా సీఎం దగ్గరకు చేరాయట.. మహిళలకు కూడా అగ్రి కల్చరల్ మార్కెట్ కమిటీ- చైర్మన్లతో పాటు- డైరెక్టర్ల పదవులు దక్కే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది.. మొత్తంగా పదవుల కోసం ప్రయత్నాలు చేస్తున్న కొందరు నేతలకు.. ఈ దఫాలు పదవులు దక్కనున్నాయి..

# దేశం మొత్తం ఏపీవైపు చూస్తోంది..

**కష్టపడే చంద్రబాబే మాకు నిరంతర స్ఫూర్తి**
**ఆయన బాటలోనే అభివృద్ధి వైపు అడుగులు**
**పూడిచెర్ల గ్రామంలో ఫాంపాండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన**
**అభివృద్ధి కోసం ప్రజలు కూడా కలిసిరావాలి**
**ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్**





**కర్నూలు, మార్చి22(నినాదం న్యూస్):** దేశం మొత్తం ఇప్పుడు ఏపీ వైపు చూస్తోందని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. కష్ట సమయంలో కూటమిని గెలిపించారని.. 175 సీట్లలో 164 సీట్లు కూటమికి ఇచ్చారన్నారు. ఎన్డీయే కూటమిని 21 ఎంపీ స్థానాల్లో గెలిపించారని తెలిపారు. ఏపీ వ్యాప్తంగా పల్లె పండుగ విజయవంతం కావడానికి అనుభవజ్ఞుడైన చంద్రబాబే కారణమన్నారు. రాష్ట్రం బాగుండాలని సీఎం చంద్రబాబు కోరుకుంటారని.. ముఖ్యమంత్రి స్ఫూర్తితోనే తాను పనిచేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వ్యవస్థలను పటిష్ఠం చేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆయన నాయకత్వానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. గెలుపులోనే మనుషులను లెక్కించం.. కష్ట సమయంలోనూ ఎలా ఉన్నారనే చూస్తాం. కష్ట సమయంలో బలంగా నిలబడినందునే విజయం సాధించాం. ఈ విజయం రాష్ట్ర ప్రజలు, యువత, మహిళలకు దక్కుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.55 లక్షల ఫారం పాండ్ నిర్మాణంలో భాగంగా ఓర్వకల్లు మండలం పూడిచెర్ల గ్రామంలో రైతు రాజన్న పొలంలో ఫాంపాండ్ నిర్మాణ పనులకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ భూమి పూజ చేశారు. అనంతరం పూడిచెర్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. జాతీయ ఉపాధి హామీ పథకానికి ప్రధానంగా కావాల్సింది కష్టపడి పనిచేయడమే అని తెలిపారు. రాయలసీమలో నీటి కష్టాలు అధికంగా ఉండేదన్నారు. భారీ వర్షాలు పడితే నీటి నిల్వ సౌకర్యం రాయలసీమ లో లేదన్నారు. మే నెలలోపు లక్షా 55 వేల నీటి కుంటలు పూర్తి కావాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. వర్షాల సమయంలో లక్షా 55 వేల నీటి కుంటలు నిండితే ఒక టీఎంసీ నీళ్లు వస్తాయన్నారు. శ్రీకృష్ణదేవరాయలు చెప్పినట్లు- రాయలసీమ రతనాల సీమ అవ్వాలన్నారు. అభివృద్ధి కొందరికే పరిమితం కాదని.. అందరికీ కావాలన్నారు. ఒకే రోజు 13326 పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించామని చెప్పుకొచ్చారు. పని చేసే సత్తా ఉందని.. పని కోసం దిశానిర్దేశర చేసే ఏ స్వార్థం లేని వ్యక్తులు కావాలన్నారు. రాష్ట్రం బాగుండాలని సీఎం కోరుకున్న విధంగా.. ఆయనను ప్రేరణగా తీసుకుని తనకు ఇచ్చిన శాఖలను బలంగా చేయాలని ఒకే రోజు 13326 గ్రామసభలు నిర్వహించి.. అభివృద్ధి కోసం చేపట్టాల్సిన పనుల జాబితాను రూపొందించి ప్రపంచ రికార్డు సాధించామన్నారు. పంచాయతీరాజ్ పరిపాలనా వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చేందుకు మంత్రివర్గం పరిపాలనా సంస్కరణలను ఆమోదించిందన్నారు. గ్రామీణ ప్రజల జీవితాన్ని మెరుగుపరిచేందుకు జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలో 52.92 లక్షల కుటుంబాల్లో 97.44 లక్షల మందికి ఉపాధి కూలీలకు స్వగ్రామాల్లో ఉపాధి కల్పించామన్నారు. ఈ పథకం కింద రూ.9.5 కోట్లు- ఖర్చు చేసినట్లు చెప్పారు. ప్రజలకు ఉపాధి ఆర్థికత స్థిరత్వం కల్పించేందుకు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఒక అడుగు ముందే ఉంటుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో 4వేల పైచిలుకు రోడ్లు మాత్రమే నిర్మించారని, ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలల్లోనే దాదాపు 4వేల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరిగింది. రూ.1600 కోట్ల వ్యయంతో రోడ్లను నిర్మించినట్లు- చెప్పారు. 100 మందికిపైగా ఉన్న గిరిజన గ్రామాల్లో రహదారి సౌకర్యం కల్పించామన్నారు. గిరిజన గ్రామాల్లో విద్యుత్, తాగునీరుతో పాటు మౌలిక వసతులు కల్పించినట్లు- తెలిపారు. లక్షా 55 వేల పంట కుంటలు నిండితే మనకు ఇబ్బంది ఉండదని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. రాయలసీమ రతనాల సీమ కావాలి.. అభివృద్ధి కొందరికే కాకుండా అందరికి కావాలని తెలిపారు. అభివృద్ధిలో చంద్రబాబు నాయకత్వంలో ముందడుగు వేస్తున్నాం.. 16 వేల కోట్లతో 4 వేల కిలోమీటర్లు రోడ్లు నిర్మించాం.. ఇజ్రాయెల్ ప్రపంచానికే డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీ ఇచ్చింది.. నీటి కుంటలు సద్వినియోగం చేసుకుంటే పెద్ద ప్రాజెక్టులు వచ్చే వరకు వినియోగించుకోవాలి.. నా ఫారంలో నీటికుంటలు తవ్వుకున్నాను.. పాలేకర్ వ్యవసాయ విధానం అనుసరించాలి.. సగటు రైతులా మాట్లాడుతున్నాను.. ఉపాధి దొరక్కపోతే, సినిమాల్లో ఛాన్స్ ఇవ్వకుంటే నేను నర్సరీలో పని చేయాలనుకున్నానని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇక, రైతు కష్టపడతాడు, సరైన వనరులు ఉపయోగించుకోకుంటే కష్టం వృథా అవుతుందని ఉప ముఖ్యమంత్రి పవన్ అన్నారు. నేను హిందూ ధర్మం గురించి మాట్లాడినంత మాత్రాన ఇతర మతాలు ఇబ్బంది పడేలా మాట్లాడను.. అసమానతలను వెతుక్కోను, అందరూ సమానంగా ఉండాలని కోరుకుంటా.. సనాతన ధర్మాన్ని పాటిస్తాను, అన్ని మతాలను గౌరవిస్తా అని ఆయన చెప్పుకొచ్చారు. అలాగే, కర్నూలు ఎయిర్ పోర్ట్ కి ఉయ్యాలవాడ నరసింహ రెడ్డి పేరు పెడతామన్నారు. ఇక, బుడగ జంగాలకు కుల సర్టిఫికెట్ ఇవ్వడం లేదు.. అసెంబ్లీలో కూడా ప్రస్తావించాను.. త్వరలోనే వారికి న్యాయం చేస్తాను అని వెల్లడించారు. నందికొట్కూరు నియోజకవర్గం కొణిదెల గ్రామాన్ని దత్తత తీసుకుంటానని గతంలో చెప్పాను.. నా ట్రస్ట్ ద్వారా రూ.50 లక్షలు ఇస్తా.. ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలు కొణిదెల గ్రామంలో అమలు చేస్తా.. ప్రతి జిల్లా, ప్రతి నియోజకవర్గంలో పర్యటిస్తా.. టెంట్ వేసి అక్కడే రెండు మూడు రోజులు ఉంటాను అని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. కర్నూలు జిల్లాలో రూ.75 కోట్లతో 117 కిలోమీటర్ల సీసీ రోడ్ల నిర్మాణం చేశాం. జాతీయ ఉపాధిహామీ పథకంలో భాగంగా 98 శాతం రోడ్ల నిర్మాణం పూర్తయింది. నీటిని నిల్వ చేసుకోగలిగితే ఎలాంటి సమస్య ఉండదు. వర్షాలు రాగానే పంట కుంటలు నిండేలా ప్రణాళికలు చేస్తాం. గత ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలను పట్టించుకున్న పాపాన పోలేదు. వాటిని పూర్తిగా నిర్వీర్యం చేశారు. కూటమి ప్రభుత్వ హయాంలో ఉపాధి హామీ కింద సొంత గ్రామాల్లోనే పనులు కల్పించాం. ఉపాధిహామీ కింద ఇప్పటి వరకు రూ.9,597 కోట్లు- ఖర్చు చేశాం. ప్రజలకు ఉపాధి, ఆర్థిక స్థిరత్వం కల్పించాలనేది కూటమి ప్రభుత్వం లక్ష్యం. వంద మందికిపైగా నివసిస్తున్న గిరిజన గ్రామాల్లో రహదారి సౌకర్యం కల్పించాం. విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతులకు నిధులు కేటాయించాం అని పవన్ అన్నారు.

# వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యం





**• లక్ష్యాల సాధనలో అధికారులే రథ సారథులు**
**• వికసిత్ ఎన్‌టీఆర్ జిల్లా సాకారానికి సమష్టిగా కృషి**
**• ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్**

**విజయవాడ, మార్చి22(నినాదం న్యూస్):** వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధన దిశగా ముందడుగు వేద్దామని.. లక్ష్యాల సాధనలో అధికారులే రథసారథులని ఇరవై సూత్రాల కార్యక్రమాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ అన్నారు. శనివారం లంకా దినకర్ అధ్యక్షతన కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టుల అమలు పురోగతి, మౌలిక సదుపాయాలకు సంబంధించిన అంశాలపై సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తదితరులు హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పమైన వికసిత్ భారత్ - 2047, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతకు రూపమైన స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనకు తద్వారా వికసిత్ ఎన్‌టీఆర్ జిల్లా సాకారానికి అవసరమైన కార్యాచరణ, సవాళ్లను అధిగమించేందుకు అనుసరించాల్సిన ప్రణాళికపై సమావేశంలో చర్చ జరిగింది. ఉపాధిహామీపథకం మెటీరియల్ కాంపోనెంట్ వినియోగం, 2019-24 మధ్య అవకతవకలు, ప్రతి గ్రామంలో ప్రతి గృహానికి సురక్షిత తాగునీరు అందించే సంకల్పంతో అమలవుతున్న జల్ జీవన్ మిషన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం ఇచ్చిన నిధుల పనుల్లో మందగమనం, విజయవాడ బైపాస్ పనుల పురోగతి, అమృత్ పథకం నిధుల వినియోగంతో సాధించిన ఫలితాలు, అమృత్ 2.0 లక్ష్యాలు, గ్రామీణసడక్ యోజన, లఖ్‌పతి దీదీ, గరీబ్ కళ్యాణ్ అన్నయోజన, పీఎంసూర్యఘర్, కుసుమ్, పీఎం ఆవాస్ యోజన, టిడ్కో గృహాలు, పీఎం విశ్వకర్మ యోజన వంటి కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరుపై సమావేశంలో చర్చించారు. అనంతరం లంకా దినకర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో పులిచింతల, ప్రకాశం బ్యారేజీ దీర్ఘకాలిక వనరుల ద్వారా జిల్లాలోని అన్ని మండలాలకు సురక్షిత తాగునీరు ఇచ్చే లక్ష్యానికి అవసరమైన ఓవర్ హెడ్ ట్యాంకులు, ఫిల్టర్లు, పైప్ లైన్లతో సవరించిన డీపీఆర్‌తో జల్ జీవన్ మిషన్ అమలు చేయడానికి నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపారు. గత అయిదేళ్లలోని అస్తవ్యస్త విధానాలతో కాకుండా వనరుల సద్వినియోగమయ్యేలా స్పష్టమైన ప్రణాళిక తయారు చేయాలని అధికారులకు సూచన ఇవ్వడం జరిగిందన్నారు. విజయవాడ అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి సంబంధించి కేంద్రప్రభుత్వం 2016లో రూ. 460 కోట్లు- విడుదల చేసినా ఇప్పటివరకు పూర్తికాకపోవడానికి కారణం నాటి జగన్ ప్రభుత్వం, కార్పొరేషన్ మ్యాచింగ్ గ్రాంట్ విడుదల చేయకపోవడమేనని అన్నారు. కార్పొరేషన్ నిధులు డైవర్షన్ చేసినందున అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తికాలేదన్నారు. తొమ్మిదేళ్ల కిందట వేసిన అంచనాలతో ఇప్పుడు పని పూర్తికాదు కాబట్టి సవరించిన అంచనాలతో డీపీఆర్ తయారు చేసి, నిధుల సమీకరణపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి యుద్ధప్రాతిపదికన పనులు మొదలుపెట్టాలని అధికారులకు ఆదేశాలివ్వడం జరిగిందన్నారు. ఉపాధి కూలీ రూ. 300 వచ్చేలా అధికారులు కృషిచేయాలన్నారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు చెందిన 49,358 మంది మహిళలను లఖ్‌పతి దీదీలుగా తీర్చిదిద్దాలని లక్ష్యాన్ని నిర్దేశిరచుకుంటే అంతకుమించి 50,470 మందిని గుర్తించడం జరిగిందన్నారు. డ్రోన్లను పైలట్ ప్రాజెక్ట్ కింద స్వయం సహాయక గ్రూపులకు అందించి, శిక్షణ ఇవ్వడం ద్వారా చిన్న, సన్నకారుల రైతులకు లబ్ధి చేకూరుతుందని, కేంద్ర ప్రభుత్వం డ్రోన్లపై సబ్సిడీ ఇస్తోందన్నారు. భవానీ ద్వీపంలో వసతులకు రూ. 18 కోట్లు ఖర్చు చేసేలా ప్రణాళికలు రూపొందాయని.. ప్రకాశం బ్యారేజ్, పవిత్ర సంగమంలను పర్యాటకులను ఆకట్టుకునే విధంగా కార్యక్రమాల నిర్వహణపైనా చర్చ జరిగినట్లు- తెలిపారు. కొండపల్లి కోటను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడానికి, కొండపల్లి బొమ్మలకు అవసరమైన ముడి సరుకుపై ప్రత్యేక దృష్టిపెట్టాలని అధికారులకు సూచించడం జరిగిందన్నారు. గాంధీ హిల్, బాపు మ్యూజియం, అంబేద్కర్ స్మృతి వనం పర్యాటకులను ఆకట్టు-కునే విధంగా ప్రచారం చేయాలని సూచించడం జరిగిందన్నారు. ఎన్‌టీ-ఆర్ జిల్లాలో సేవల రంగంలో ఉపాధి అవకాశాలు పెంచి స్వర్ణాంధ్రలో భాగస్వామ్యం అయ్యే విధంగా అధికారులు కృషిచేయాలని సూచించినట్లు- తెలిపారు. జిల్లాలోని ప్రముఖ దేవాలయాలతో ఆధ్యాత్మిక సర్క్యూట్ ఏర్పాటు-పైనా సమావేశంలో చర్చించినట్లు- తెలిపారు. జల్‌జీవన్ మిషన్‌కు సంబంధించి 2019 - 24 మధ్య నాణ్యత లేకుండా పనులు చేయడం లేదా సకాలంలో పనులు పూర్తి చేయకపోవటం, పురోగతి లేని కాంట్రాక్టులు రద్దు చేసి, దీర్ఘకాలిక నీటి వనరుల ఆధారంగా పనులు పునః ప్రారంభం చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి తూట్లు పొడిచే ప్రయత్నం చేస్తే ప్రభుత్వం ఉపేక్షించదన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం అమలులో వేగం పెంచాలి. ఈపథకం కింద కనిష్టంగా రూ. 30 వేలు, గరిష్టంగా రూ. 78 వేలు రాయితీని కేంద్ర ప్రభుత్వం ఇస్తోంది. స్వయం సహాయక సంఘాల గ్రూపులతో అనుసంధానమై నిర్దేశిరచిన లక్ష్యాలు చేరుకోవాలని ఆదేశించడం జరిగింది. నాణ్యమైన, నిరంతరాయ వ్యవసాయ విద్యుత్ సరఫరా కోసం ప్రవేశపెట్టిన పీఎం కుసుమ్ పథకం పురోగతిపైనా ప్రత్యేక దృష్టిపెట్టడం జరిగింది. ఇప్పటికే 145 ఫీడర్లు ఉండగా, కొత్తగా 63 ఫిడర్స్ ఎంపిక చేసి మొత్తం 56 మెగావాట్ల ఎ÷-లాంట్ కోసం ప్రణాళికలు సిద్ధం చేశారు. జిల్లాలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో 1,22,204 మంది రైతులు సంవత్సరానికి రూ. 6 వేలు కిసాన్ సమ్మాన్ నిధి సహాయం పొందుతున్నారు. గత ఆరేళ్లలో రూ. 440.23 కోట్ల లబ్ధి జిల్లాలోని రైతులకు చేకూరింది. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కోసం ప్రకృతి సేద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. రైతులకు ప్రకృతి సేద్యంపై అపోహలను తొలగించాలని అధికారులను ఆదేశించడం జరిగింది.

పీఎం విశ్వకర్మ యోజన ద్వారా కేంద్ర ప్రభుత్వం సహాయంతో 18 రకాల చేతి వృత్తుల వారికి నైపుణ్య శిక్షణ, రూ. 15 వేల విలువైన టూల్ కిట్, సబ్సిడీ, తక్కువ వడ్డీపైన బ్యాంకు రుణం కోసం జిల్లాలో 48,308 దరఖాస్తులు రాగా, 2,893 వేల మందికి శిక్షణ పూర్తయి 516 మందికి బ్యాంకుల నుండి రుణాలు ఆమోదం వచ్చి 407 మందికి రుణాలు మంజూరయ్యాయి. రాష్ట్రీయ గోకుల్ మిషన్ ద్వారా మేలురకం పశువుల సంతాన ఉత్పత్తిని పెంచడం, ఆవులు, గేదెలను సబ్సిడీ పై రుణాలు అందించడం ద్వారా పాల ఉత్పత్తి పెంచి గ్రామాలలో నివసించే వారికి అదనపు ఆదాయం చేకూర్చడానికి కేంద్ర ప్రభుత్వం సహాయం చేస్తోందని లంకాదినకర్ వివరించారు.

# కలిసికట్టుగా జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం

**• ఎంపీ కేశినేని శివనాథ్**

**విజయవాడ, మార్చి22(నినాదం న్యూస్):** కలసికట్టుగా సమష్టి కృషితో ఎన్‌టీఆర్ జిల్లాను అన్ని రంగాల్లోనూ అగ్రగామిగా నిలుపుదామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరముందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, జల్ జీవన్ మిషన్ వంటి పథకాలు జిల్లాలో మంచి ఫలితాలతో అమలయ్యేలా కృషిచేయాల్సిన అవసరముందన్నారు. గౌరవ ప్రధాని నేతృత్వంలో వికసిత్ భారత్, గౌరవ ముఖ్యమంత్రి నేతృత్వంలో స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనకు, 20 సూత్రాల అమలుకు కృషిచేయడం జరుగుతుందన్నారు. కేంద్రం నుంచి నిధులు, వనరుల సమీకరణ పరంగా కృషిచేయనున్నట్లు ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. లక్ష్యాల సాధనకు జిల్లాస్థాయిలో టీమ్ ఎన్‌టీఆర్ కృషిచేస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ పేదరికం లేని సమాజం మొదలు ఉద్యోగ, ఉపాధి కల్పన, నైపుణ్యం-మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, ఫార్మర్ అగ్రి-టె-క్, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, ఇంధన వనరుల సమర్థ వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు, స్వచ్ఛాంధ్ర, డీప్ -టె-క్ లక్ష్యాలతో పాటు- 20 సూత్రాల అమలుకూ జిల్లా అధికార యంత్రాంగం కృషిచేస్తున్నట్లు- తెలిపారు. వచ్చే అయిదేళ్లపాటు 15 శాతం సుస్థిర వార్షిక వృద్ధిరేటు- లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రణాళికలు అమలుచేస్తున్నట్లు- వివరించారు. 20 సూత్రాల అమలు కార్యక్రమానికి సంబంధించిన సమీక్షా సమావేశంలో చర్చించి తీసుకున్న నిర్ణయాలు అన్ని శాఖల పురోగతిని మదించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందించేందుకు దోహదం కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. సమావేశంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్స్, అదర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ అడ్వైజరీ బోర్డు ఛైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు తదితరులు పాల్గొన్నారు.

## జనాభా ప్రాతిపదికగా విభజిస్తే తీరని నష్టం

**• దీనిని మనమంతా అడ్డుకుని తీరాల్సిందే..**
**• డీలిమిటేషన్‌పై పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల**



**విజయవాడ, మార్చి22(నినాదం న్యూస్):** జనాభా ప్రాతిపదికన సీట్లను విభజిస్తే దక్షిణాదికి జరిగేది తీరని నష్టమే అని వైఎస్ షర్మిల అన్నారు. డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాలది రాజకీయం కాదని.. ప్రజల హక్కుల కోసం చేసే పోరాటమని అన్నారు. ఉత్తరాది ప్రాబల్యం మరింతగా పెరిగి.. దక్షిణాది రాష్ట్రాల ప్రాధాన్యతతో పనిలేకుండా పోతుందని తెలిపారు. సొమ్ము సౌత్ ది.. సోకు నార్త్ ది అనే పరిస్థితి ఎదురుకాక తప్పదని హెచ్చరించారు. డీలిమిటేషన్ పేరుతో లిమిటేషన్ ఫర్ సౌత్‌లా చేస్తామంటే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజనను అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రస్తుత విధానంతో ఒక్క ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోనే 143 సీట్లకు పెరిగితే.. దక్షిణాదిలోని తమిళనాడు, కర్ణాటక, ఏపీ, తెలంగాణ లాంటి ప్రధాన రాష్ట్రాల్లో పెరిగే సీట్లు-49,41,54 కలిపి 144 అని.. ఇది కాదా వివక్ష చూపడం అంటే అని ప్రశ్నించారు. యూపీ, బీహార్ రెండు రాష్ట్రాలు కలిపితే 222 సీట్లు పెరిగితే... సౌత్ మొత్తం తిప్పి కొట్టినా 192 సీట్లకే పరిమితమవుతుందన్నారు. ఇది కాదా దక్షిణ భారతానికి జరిగే అన్యాయమని మండిపడ్డారు. డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాల పోరాటానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తోందని తెలిపారు. ఐక్యంగా పోరాటం చేస్తే తప్ప నియంత మోదీకి బుద్ధి రాదన్నారు. ఏపీలో మోదీ పక్షం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మౌనం వహించడం రాష్ట్ర ప్రజలను మోసం చేసినట్లే అని అన్నారు. ప్రజల హక్కులను కాలరాసినట్లే అని చెప్పుకొచ్చారు. డీలిమిటేషన్‌పై రాజకీయాలు పక్కన పెట్టి టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీలు ముందుకు రావాలని వైఎస్ షర్మిల పిలుపునిచ్చారు. కాగా.. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనపై చెన్నై దక్షిణాది రాష్ట్రాలు సమావేశమయ్యాయి.

## పోసానికి బెయిల్.. జైల్‌నుంచి విడుదల



**గుంటూరు, మార్చి 22 (నినాదం న్యూస్):** చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, నారా లోకేష్‌ల మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో పోసాని కృష్ణమురళి అరెస్ట్ అయి, గత కొన్ని రోజుల నుంచి ఆయన గుంటూరు జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. శుక్రవారం ఆయనకు గుంటూరులోని సీఐడీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో శనివారం ఆయన జైలు నుంచి విడుదల అయ్యారు. వైసీపీ నేత అంబటి రాంబాబు జైలు వద్దకు వెళ్లారు. జైలు నుంచి బయటకు వచ్చిన పోసానికి స్వాగతం పలికారు. ఆ తర్వాత పోసాని తన కుటు-ంబసభ్యులతో కలిసి కారులో అక్కడినుంచి వెళ్లిపోయారు. కాగా, మార్చి 23వ తేదీ వరకు పోసాని రిమాండ్‌లో ఉండాల్సి ఉంది. సీఐడీ అధికారులు ఒక రోజు ఆయన్ని కస్టడీలోకి తీసుకుని విచారించారు. మరోసారి తమకు విచారణ నిమిత్తం అప్పగించాలని కోర్టును కోరారు. కానీ, ఈ లూపే కోర్టు ఆయనకు బెయిల్ ఇచ్చింది. గుంటూరులోని సీఐడీ కోర్టు పోసానికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. లక్ష రూపాయల చొప్పున ఇద్దరు వ్యక్తులతోపాటు- సొంత పూచీకత్తు సమర్పించాలని ఆదేశించింది. చార్జిషీటు- దాఖలు చేసే వరకు గుంటూరు సీఐడీ రీజినల్ ఆఫీసులో రెండు వారాలకోసారి హాజరు కావాలని షరతు పెట్టింది. పోలీసులు పిలిచినప్పుడు వచ్చి విచారణకు సహకరించాలని ఆదేశించింది. అయితే, పోసానిపై ఆంధప్రదేశ్ రాష్ట్రం వ్యాప్తంగా చాలా చోట్ల కేసులు నమోదు అయి ఉన్నాయి. బెయిల్ మంజూరు అయిన తర్వాత కూడా ఆయన విడుదలపై ఉత్కంఠ నెలకొని ఉండింది. కోర్టు బెయిల్ మంజూరు చేసినా.. ఏ జిల్లా నుంచి అయినా పోలీసులు వచ్చి పీటీ వారెంట్‌తో పోసానిని మరోసారి అదుపులోకి తీసుకుంటారా? అన్న అనుమానం కూడా ఉండింది. కానీ, ఆ ఉత్కంఠకు తెరపడి, పోసాని విడుదలయ్యారు. పోసాని కృష్ణమురళిపై గతంలో అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. చిత్ర పరిశ్రమపై అసభ్యకరమైన కామెంట్లు చేశాడంటూ ఆయనపై స్థానికులు కేసు పెట్టారు. పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిబ్రవరి 26వ తేదీన ఆయన్ని ఏపీ పోలీసులు అరెస్ట్ చేశారు. రాయదుర్గం మైహోం భుజా అపార్ట్‌మెంట్స్‌లో ఉంటు-న్న ఆయన్ని అదుపులోకి తీసుకున్నారు. తర్వాత ఓబులవారిపల్లెకు తీసుకెళ్లారు. కోర్టులో హాజరుపరిచారు. ఫిబ్రవరి 26 నుంచి మార్చి 22 వరకు ఆయన పోలీసుల అదుపులోనే ఉన్నారు.

## ఫారెస్ట్ భూముల కేటాయింపుకు చర్యలు తీసుకోవాలి

**• అటవీశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సమీక్ష**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో బాగంగా అటవీ భూముల కేటాయింపుపై అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు సూచించారు. శనివారం అటవీ భూముల కేటాయింపుపై శనివారం ఐడిఓసి కార్యాలయంలో ఆయన సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. కాటారం, మహాదేవపూర్ మండలాల్లో ప్రాజెక్టుకు అవసరమైన అటవీ భూముల కేటాయింపుతో పాటు రేగొండ మండలం బుద్దారం నుండి రామన్నగూడెం తండా వరకు రహదారి నిర్మాణానికి అవసరమైన భూముల కేటాయింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. అటవీ, రెవెన్యూ, సర్వే, ఆర్ అండ్ బి, మెగా ప్రాజెక్టు అధికారులకు చిన్న కాళేశ్వరం ప్రాజెక్టుకు అవసరమైన భూముల కేటాయింపునకు తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి కుసుమ కుమారి, ఈఈ యాదగిరి, తహసీల్దార్లు, మెగా ప్రాజెక్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లు సత్ ప్రవర్తనతో మెలగాలి

**-పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ**



**సుల్తానాబాద్, మార్చి 22(నినాదం న్యూస్):**
రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ సూచించారు. శనివారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో సర్కిల్ పరిధిలోని సుల్తానాబాద్, పొత్కపల్లి, కా ల్వ శ్రీరాంపూర్, జూలపల్లి, పోలీస్ స్టేషన్ లలో రౌ డీ షీటర్లుగా నమోదైన 41 మందికి సీఐ సుబ్బా రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహిం చారు. కార్యక్రమానికి అతిథిగా హాజరైన ఏసిపి మాట్లాడుతూ, క్షణిక ఆవేశం లో గొడవలకు దిగి రౌడీ షీటర్ గా నమోదైన వారు రానున్న రోజుల్లో ప్రజలందరితో సక్రమంగా ఉండాలని సూచించా రు. ఒక్కసారి రౌడీ షీటర్ గా నమోదైన వారు ప దేపదే కేసులకు పాల్పడితే జీవితం అంధకారం అవుతుందని అది తెలుసుకొని వ్యవహరించాల ని ఎట్టి పరిస్థితిలో అల్లర్లకు తావు ఇవ్వవద్దని సమాజంలో సత్ప్రవర్తనతో ఉంటే నమోదైన రౌ డీషీటర్ ను సైతం తొలగించే అవకాశాలు ఉంటా యని రౌడీషీటర్ గా నమోదైన వారు తమ కుటుం బాన్ని విచ్ఛినం చేసుకోకుండా సమాజంలో ప్రజ లందరితో కలిసి సుఖ సంతోషాలతో జీవించే వి ధంగావ్యవహరించాలన్నారు.. ఈ కార్యక్రమంలో ఎస్సైలు శ్రావణ్ కుమార్, వెంకటేష్, రమేష్ గౌడ్, సి హెచ్ సన్నత్ కుమార్లతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బెట్టింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు

**-ఎస్సై టీ.వీ.ఆర్ సూరి**



**మంగపేట, మార్చి 22 ( నినాదం న్యూస్ ) :** బెట్టింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మంగపేట ఎస్సై టీ.వీ.ఆర్ సూరి హెచ్చరించారు. శనివారం మంగపేట పోలీస్ స్టేషన్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై టీ.వీ.ఆర్ సూరి మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో బెట్టింగ్ యాప్స్ వల్లన ఆన్లైన్ బెట్టింగ్స్ ఆడి ప్రాణాలు పోగొట్టుకున్న యువతను చూస్తున్నామని, ఇలాంటి సంఘటనలు మంగపేట మండలంలో జరగకుండా చూసుకునే బాధ్యత ప్రతీ ఒక్కరిది అని అన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ఫోన్లలో ఏం చేస్తున్నారనే విషయంపై గమనిచాలని, తల్లిదండ్రులు పిల్లలకు అవసరానికి మించి డబ్బులు ఇవ్వకూడదని సూచించారు. బెట్టింగ్‌కు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. క్రికెట్ బెట్టింగ్‌తో ఆర్థికంగా దెబ్బతింటారని అన్నారు. యువత బెట్టింగ్ లకు దూరంగా ఉండే విధంగా చూసుకోవాలని, ఈ విషయంలో తల్లిదండ్రులు భాధ్యతగా వ్యవహరించాలన్నారు. వినోదం కోసం ఆడే ఆటను కేవలం వినోదంగానే చూడాలని, అలా కాకుండా బెట్టింగ్ లకు అలవాటు పడితే బెట్టింగ్ సరదాగా మొదలై వ్యసనంగా మారి జీవితాలను అస్తవ్యస్తం చేస్తుందన్నారు. మొబైల్ ఫోన్ లలో బెట్టింగ్ యాప్ ఉన్నా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించా రు. బెట్టింగ్ లకు, అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే డయల్ 100 లేదా పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

## మీసేవ కేంద్ర్రాలలో అడ్డగోలు దోపిడీ

**కోదాడ,మార్చి 22(నినాదం న్యూస్):**
కోదాడ మీ- సేవ కేంద్రాల్లో నిర్వాహకులు అడ్డగోలుగా వసూళ్లకు పాల్పడుతున్నారని ప్రజలు, నిరుద్యోగులు వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిరుద్యోగులను ఆర్థిక భరోసా కల్పించేందుకు బీసీ, ఎస్సీ, ఎస్టీ లోన్ల ద్వారా సబ్సిడీ రుణాలు ఇచ్చేందుకు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం మీ సేవ కేంద్రం ద్వారానే దరఖాస్తు చేసుకోవాలి. దీంతో ఆన్లైన్ దరఖాస్తు చేసుకునే మీసేవా కేంద్రాల వద్దకు పరుగులు తీస్తున్నారు. దీంతో మీసేవా కేంద్రాల వద్ద రద్దీ ఎక్కువగా పెరిగింది. కోదాడ పట్టణంలో 9 మీ సేవ కేంద్రాలు ఉన్నాయి. దీంతో ఒక్కొక్క మీసేవ నిర్వాహకుడు దరఖాస్తు చేసుకునే నిరుద్యోగ నుండి 150 రూపాయలు వసూలు చేస్తున్నారు. కొన్ని చోట్ల డిమాండ్ ను బట్టి 200కు పైగా వసూలు చేస్తున్నట్టు కూడా ఆరోపణ వినిపిస్తున్నాయి. దరఖాస్తు చేసుకునే ప్రక్రియ కూడా ఎక్కువ సమయం లేకపోవడం, కేవలం పది నిమిషాలలోనే దరఖాస్తు ముగిస్తున్నప్పటికీ వసూలు చేస్తూ నిరుద్యోగులను మీసేవ నిర్వాహకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారు.ప్రభుత్వం ఒక వైపు అవినీతిని నిర్మూలించాలని చెబుతుంటే, కోదాడ పట్టణ మీసేవా కేంద్రాల్లో ప్రజలు , నిరుద్యోగుల నుండి అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మీసేవ .




## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**
బీసీ ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్‌ల బిల్లును ఆమెదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ భూపాలపల్లి ఏరియా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఐఎన్టియుసి కేటీకే 6 ఇంక్లైన్ లో ఫిట్ సెక్రెటరీ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. ముఖ్యంగా జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజకీయంగా, ఆర్థికంగా జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన ప్రజా ప్రభుత్వం బీసీ కులగణన నిర్వహించి, బీసీ రిజర్వేషన్లను పెంచేలా అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింపజేయడం ద్వారా యావత్ బీసీ సమాజానికి సీఎం రేవంత్ రెడ్డి మేలు చేకూర్చాలని అన్నారు. మరోవైపు ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని ఆ వర్గ ప్రజల ఆకాంక్షలను గౌరవించి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి 30 ఏండ్ల కలను సాకారం చేశారని కొనియాడారు. ఒకే రోజు రెండు చారిత్రాత్మక బిల్లులను అసెంబ్లీలో ప్రవేశ పెట్టడంతో పాటు ఉభయ సభలలో వాటిని ఆమోదించడం ద్వారా తెలంగాణ అసెంబ్లీ నిర్ణయాలు యావత్ భారతావనికే ఆదర్శంగా నిలుస్తాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. ప్రజల పక్షాన పనిచేస్తూ, ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ, అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరోసారి రుజువైందన్నారు. రెండు బిల్లులు ఆమోదంతో భారత రాజకీయలపై సీఎం రేవంత్ రెడ్డి చెరగని ముద్ర వేశారన్నారు. రెండు బిల్లులు ఆమోదంలో సహకరించిన ప్రతి ఒక్కరికి యావత్ తెలంగాణ ప్రజానీకం రుణపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ జోగ బుచ్చయ్య ,అజ్మీరా తిరుపతి నాయక్ ,వాన్కోత్ విక్రమ్,చిరంజీవి,రాములు, రవి, భరత్,రమేష్, సది యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# పుష్కరాల తాత్కాలిక ఏర్పాట్ల ప్రతిపాదనలు త్వరగా పంపాలి

**• కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి, మార్చి 22 (నినాదం న్యూస్):**
సరస్వతి పుష్కరాలకు చేపట్టనున్న తాత్కాలిక ఏర్పాట్లకు సంబంధించిన అంచనా ప్రతిపాదనలు త్వరితగతిన సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, విద్యుత్, దేవాదాయ, పర్యాటక ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు. గతంలో శాశ్వత పనులకు అంచనాలు అందచేసారని, కానీ కొన్ని తాత్కాలిక పనులు చేపట్టాల్సి ఉన్నందున ప్రతిపాదనలు అందచేయాలని తెలిపారు. పుష్కరాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పుష్కరాలలో చేసిన ఏర్పాట్లు సమాచారం భక్తులకు ఉపయోగపడేలా మొబైల్ యాప్ తయారు చేయు అంశాలను పరిశీలించారు. మొబైల్ యాప్ లో సమగ్ర సమాచారం ఉండాలని సూచించారు. టెంట్ సిటీ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రధాన కూడళ్లలో తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆర్ డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు.స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారించేందుకు జోన్లుగా వారిగా విభజించి, ప్రత్యేక పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలని డిపిఓకు సూచించారు. ప్రవేశ మార్గాలు, రోడ్ల మరమ్మతులు, మెరుగుదల పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు.విద్యుత్ సరఫరా నిరంతరం అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని అవసరమైన మేరకు ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటుతో పాటు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు, మార్పు పనులను చేపట్టాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పుష్కర ఘాట్ల వద్ద భద్రతా చర్యలు మరింతగా పెంచాలని, భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా ప్రమాద హెచ్చరికల బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పనులు నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదనపు సిబ్బందిని ఏర్పాటుతో పాటు పనుల్లో వేగం పెంచాలని స్పష్టం చేశారు. గోదావరిలో చలువ పందిళ్లు వేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. పార్కింగ్ స్థలాలు వద్ద మరుగుదొడ్లు, మంచినీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రచారానికి తయారు గోడ పత్రికల్లో భక్తులు పుష్కర సమాచారం తెలుసుకోవడానికి అనువుగా క్యూ ఆర్ కోడ్ ముద్రించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, ఇరిగేషన్, పంచాయతి రాజ్, విద్యుత్, ఇరిగేషన్, దేవాదాయ, పంచాయతి రాజ్, ప్రణాళిక, ఆర్టీసీ, పర్యాటక, పోలీస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీలో ప్రపంచ నీటి దినోత్సవం




**నర్సంపేట, మార్చి 22(నినాదం ):**
నర్సంపేట మున్సిపాలిటీ లో సందర్భంగా ప్రతిభ స్వచ్ఛంద సేవా సంస్థ,మునిసిపాలిటీ,జిల్లా నీటిపారుదల శాఖ శనివారం ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు మాట్లాడుతూ పట్టణీకరణ వల్ల అడవులు నశించి పోయి భూమి అంతా సిమెంటు కాంక్రీట్ జంగల్ గా మారి భూమి లో నీరు ఇంకిపోకుండ అయ్యి భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి పోతున్నాయని అన్నారు. దీనికి జాగ్రత్తలు వహిస్తూ ప్రతి ఒక్క ఇంటి నిర్మాణం లో ఇంకుడు గుంటలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఉన్నారు లేనిచో నీరు లేక చెన్నై బెంగుళూరు లాగా వారానికి ఒక్క సారి మాత్రమే స్నానాలకు, తాగడానికి కూడా నియంత్రణ తో నీళ్లను లీటర్లలో కొలిచి ఇచ్చే దుర్భర స్థితులు వస్తాయని హెచ్చరించారు. సమాజంలోని ప్రతి పౌరుడు నీటిని పొదుపుగా వాడుకొని భూగర్భ జలాలను కాపాడుకోకపోతే భవిష్యత్తులో నీటి యుద్ధాలు ప్రపంచ యుద్ధాలు కూడా రావచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిభ సంస్థ అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ ఈ భూమి మీద ఏడు పాళ్లు నీళ్లు మూడు పాళ్ళు మట్టి భూమి ఉన్నప్పటికీ 97.5 శాతం సముద్రాల్లోని పనికిరాని ఉప్పు నీరే అనీ,మనకు పనికొచ్చే నీరు రెండున్నర శాతం మాత్రమే మంచి నీరు అని,అందులో కూడా ఒక్క శాతం మాత్రమే భూమి ఉపరితలంలో నదులు సరస్సులలో ఉన్నాయని మిగతావి పొగమంచు, మంచు పర్వతాలున్నాయ న్నారు.ఆ నీటిని కూడా వర్షం వచ్చినప్పుడు వాటిని ఇంకుడు గుంటలు చెక్ డ్యాములు ప్రాజెక్టులు చెరువులు కుంటలు ద్వారా నిలువ ఉంచుకోలేక ఎక్కువ శాతం వృధాగా సముద్రంలో కలిసిపోతున్నయన్నారు.మళ్లీ వర్షాకాలం పోయిన తర్వాత నీటి కోసం అన్వేషణ జరుగుతూనే ఉంది అన్నారు. ప్రభుత్వంలోని అన్ని శాఖల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి వర్షకాలంలో నీటిని ఏ విధంగా నిలువ ఉంచుకోవాలో ఇంకుడు గుంతలు చెక్కుడ్యాములు చెరువులు కుంటల పూడికలు తీస్తూ నీటి సంరక్షణ చేస్తూ ఉండాలని,నిరంతరం ప్రజలకు చట్టం చేసి తద్వారా అమలు చేయాలని అన్నారు. స్వచ్ఛమైన తాగునీరు లేకుంటే కలుషిత నీరు తాగితే టైఫాయిడ్ కలరా డయేరియా లాంటి అంటూ వ్యాధులు వస్తాయి అని దానికి శుద్ధి చేసిన మంచినీటిని ప్రజలకు అందించాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్ ,మున్సిపాలిటీ మేనేజర్ సంపత్ కుమార్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సూపర్డెంట్ రాజు, సీనియర్ అసిస్టెంట్ సూర్యతేజ, జూనియర్ అసిస్టెంట్ శివ టెక్నికల్ ఆఫీసర్ నర్సింగరావు, ప్రతిభ సంస్థ నుండి వెంకటేశ్వర్లు వినియోగదారుల జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగెల్లి సారంగం మున్సిపాలిటీ సిబ్బంది మరియు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి సంరక్షణ అందరి బాధ్యతగా గుర్తించాలి





**మహాముత్తారం, మార్చి 22 (నినాదంన్యూస్):**
చుక్క నీరు వృధా చేయకుండా నీటి సంరక్షణ చేయడం అందరి బాధ్యతగా గుర్తించాలని మహాముత్తారం మండలం ములుగుపల్లి ఉన్నత పాఠశాల ఇంచార్జి హెచ్ఎం దాసరి రాజేంద్రప్రసాద్ అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా ములుగుపల్లి ఉన్నత పాఠశాలలో శనివారం సమావేశం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, పోస్టర్ మేకింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవరాసుల మనుగడకు నీరు ముఖ్యమైందని, మన దేశంలో నీటి కొరత అధికంగా ఉందని తెలిపారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులను జాగృతం చేసి నీటి పొదుపుపై అవగాహన కలిగించాలని పేర్కొన్నారు. అనేక దేశాలు నీటి కొరతతో అల్లాడుతున్నాయని రాబోయే తరాలకు నీటిని సమృద్ధిగా అందించడానికి నేటి నుండే నీటి పొదుపు అనేది ఒక ఉద్యమంలా కొనసాగాలని పేర్కొన్నారు. నీటి సంరక్షణ ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా భావించి నీటి పొదుపు పై విస్తృతంగా అవగాహన చేయడంలో విద్యార్థులు ముందు వరుసలో ఉండాలని పేర్కొన్నారు. అనంతరం బయాలజీ ఉపాధ్యాయులు కామిడి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ నీటి దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో మిషన్ భగీరథ నీరు నల్లాల ద్వారా నీరు ఎంతగానో వృధా అవుతుందని సకాలంలో స్పందించి విద్యార్థులు తమ బాధ్యతగా భావించి నీటి వృధాను అరికట్టడంలో ముందుండాలని పేర్కొన్నారు. విద్యార్థులు నీటి సంరక్షణ గురించి తమ స్వీయ అనుభవాలను వివరించారు. 9వ తరగతి విద్యార్థి కొండ గొర్ల గణేష్ నీటి సంరక్షణపై వేసిన పోస్టర్ మేకింగ్ అందరినీ ఆకట్టుకుంది. అనతరం సతీష్ రెడ్డి పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయుల చేత నీటి పొదుపు మీద ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెనుకుల యాదగిరి, జి సుధాకర్ రెడ్డి, సిఆర్పి బాబు, ఆర్ట్ టీచర్ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన విజయలక్ష్మి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, మార్చి 22 (నినాదం న్యూస్):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం నాగపెల్లి గ్రామానికి చెందిన గురుసింగా విజయలక్ష్మి జాతీయస్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీలకు ఎంపికైంది. ప్రస్తుతం విజయలక్ష్మి కాటారంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల జింఖానా మైదానంలో జనవరి 23, 24న జరిగిన రాష్ట్ర స్థాయి ఆలిండియా సివిల్ సర్వీస్ లో ఖోఖో పోటీలకు హాజరైన విజయలక్ష్మి అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ఎంపిక అయింది. విజయలక్ష్మి తన చిన్నతనంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభను కనబర్చేది. ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాకినాడలో జరిగిన జాతీయస్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్రీడా పోటీలలో పాల్గొంది. కాగా ఈ నెల 21 నుంచి 25వరకు న్యూఢిల్లీలో జరుగుతున్న జాతీయస్థాయి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ ఖో ఖో పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. కాగా జాతీయస్థాయిలో ఆల్ ఇండియా సర్వీసెస్, క్రీడా పోటీలలో పాల్గొంటున్న ఆదివాసి బిడ్డ గుర్సింగ విజయలక్ష్మిని డివైఎస్ఓ చిర్ర రఘు, పిఈటిలు, పిడిలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే .ఉమారాణి, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆమెను అభినందించారు.

## మున్సిపల్ అధికారుల నిర్వాకం : రోడ్డున పడ్డ కుటుంబం





**హైదరాబాద్, నినాదం న్యూస్ :** మున్సిపల్ అధికారుల నిర్వాకం మూలంగా మా కుటుంబాన్ని రోడ్డున పడేసిందిని, .. పూర్తిస్థాయి స్థల పరిశీలన చేయకుండా ఇచ్చిన అనుమతులు మరొకరి ప్లాట్ కబ్జాకు అధికారిక ఉత్తర్వులు ఇచ్చినట్లు అయిందని, బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మంది మార్బలంతో దర్జాగా కబ్జా చేస్తున్న ఏమి చేయలేని స్థితిలో ఒకపక్క పోలీస్ స్టేషన్ చుట్టూ మరోపక్క మున్సిపల్ అధికారుల చుట్టూ తమకు న్యాయం చేయండి అంటూ ప్రదక్షిణాలు చేస్తున్నామని, మీడియా ముందు గొల్లుమన్నారు. గాజులరామారం మున్సిపల్ పరిధిలోని శ్రీ వృద్ధి ఎన్ క్లేవ్ కాలనీలో... 172 నుండి 175 సర్వే నెంబర్లలో జ్యోతి శ్యాంసుందర్ లకు 300 గజాల ఖాళీ స్థలం ఉంది. ఆ స్థలం గత పది సంవత్సరాల క్రితమే శ్యాంసుందర్ వాళ్ళ తండ్రి కొనుగోలు చేయగా తదనంతరం వారసత్వంగా జ్యోతి శ్యామ్ సుందర్ లకు ఈ స్థలం సంక్రమించింది. అయితే ఇన్నాళ్లుగా స్థలం ఖాళీగా ఉండటంతో దాదాపు కిలోమీటర్ కు పైగా దూరంగా ఉన్న 146 సర్వేనెంబర్ లో 200 గజాల స్థలం డాక్యుమెంటు కలిగిన ఒక వ్యక్తి ఈ ఖాళీ స్థలంపై కన్నేసి దానిని కబ్జా చేయడానికి పకడ్బందీగా స్కెచ్ వేశాడని బాధితులు చెప్తున్నారు .మున్సిపల్ అధికారులను సైతం మాయ చేసి 146 సర్వే నెంబర్ పైనే మోజీ రామ్ అనే వ్యక్తి భవన నిర్మాణానికి అనుమతులు పొందాడని వారు తెలిపారు. దీంతో సదరు వ్యక్తి ప్రస్తుతం 172 సర్వే నెంబర్ లో నిర్మాణం చేపట్టడానికి శ్రీకారం చుట్టాడని, విషయం తెలుసుకున్న అసలు ప్లాట్ ఓనర్లు మున్సిపల్ అధికారుల దగ్గరికి వెళ్లి తమ గోడు ను వెళ్ళబోసుకుంటున్నారు. స్థల పరిశీలన చేయకుండా అనుమతులు ఎలా ఇచ్చారంటూ వారు అధికారులను ప్రశ్నిస్తున్నారు. వెంటనే అనుమతులు రద్దు చేసి తమకు న్యాయం చేయాలని డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. అయినప్పటికీ సదరు అధికారుల నుండి ఎలాంటి స్పందన లేకపోవడంతో పోలీసులను సైతం ఆశ్రయించారు. మండల రెవెన్యూ అధికారులు ఇచ్చిన సర్వే రిపోర్ట్ ను చూపించి అట్టి స్థలం తమదేనని మోజీరామ్ అనే వ్యక్తి కొంతమంది గుండాలను పెట్టి దర్జా తమ ప్లాటు ను కబ్జా చేస్తున్నాడని ఫిర్యాదు చేయగా పోలీసులు వెళ్లి ఒకటి రెండు సందర్భాలు పని ఆపినప్పటికీ తిరిగి వాళ్ళు వెళ్ళగానే పనులు చేస్తూ పోలీసులను సైతం కాతర్ చేయడం లేదని బాధితులు వాపోతున్నారు. ఇటు మునిసిపల్ అధికారులు, పోలీస్ అధికారులు కల్పించుకొని తమకు న్యాయం చేయాలని భాదితులు కోరుతున్నారు.

## పాత స్థలంలోనే పంచాయతీ భవనం నిర్మించాలి

**- సబ్ కలెక్టర్‌కు గ్రామస్తుల విన్నపం**



**మహాముత్తారం, మార్చి 22 (నినాదం న్యూస్):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం కొర్లకుంట గ్రామపంచాయతీ భవనం పాత స్థలంలోనే నిర్మించాలని కొర్లకుంట గ్రామానికి చెందిన ప్రజలు కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ ను కోరారు. గత కొంతకాలంగా గ్రామపంచాయతీ భవన నిర్మాణం గురించి వివాదం చెలరేగగా మంత్రికి శ్రీధర్ బాబుకు, జిల్లా కలెక్టరుకు ఇటీవల గ్రామ ప్రజల అభిప్రాయాన్ని తెలుపుతూ సంతకాలు సేకరించి ఆ పత్రాలను అందజేశారు. దీంతో మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ కోసం కాటారం సబ్ కలెక్టర్ మహేంగ్ సింగ్ గ్రామానికి రాగా ఇరువర్గాల వాదనల్లో మెజార్టీ ప్రజలు పాత స్థలంలోనే భవనం నిర్మించాలని పట్టుబట్టారు. దీంతో సబ్ కలక్టర్ అక్కడి నుండి వెళ్ళిపోయారు. సబ్ కలెక్టర్ వెళ్లిపోవడంతో మళ్లీ సమస్య కొలిక్కి రాలేదు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య స్వల్ప వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీనివాస్, డిప్యూటీ తహసిల్దార్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సిటీ ఎలైట్ పాఠశాలలో ఘనంగా టాలెంట్ ఉత్సవ్



**సూర్యాపేట ప్రతినిధి మాజీ 22 ( నినాదం న్యూస్):**
విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకే సిటీ ఎలైట్ హై స్కూల్ లో టాలెంట్ ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ ఆర్. ప్రకాష్ రెడ్డి తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిటీ ఎలైట్ హైస్కూల్లో మొదటి వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన టాలెంట్ ఉత్సవ్ లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్క విద్యార్థిలో టాలెంట్ ఉంటుందని దాన్ని బయట వెలికి తీసేందుకు సరైన వేదిక ఉండదని అలాంటి వేదికను టాలెంట్ ఉత్సవ్ పేరుతో సిటీ ఎలైట్ స్కూల్ కల్పించిందన్నారు. ఈ టాలెంట్ ఉత్సవంలో విద్యార్థులు నాటికలు, డాన్సులు, మిమిక్రీ, సంగీత వాయిద్యాల ప్లేయింగ్ వంటి వాటిల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్, సిటీ హై స్కూల్ ప్రిన్సిపల్ మురళి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యూనిఫైడ్ కౌన్సిల్ పరీక్షలో జయ విద్యార్థుల హవా




**కోదాడ,మార్చి 22(నినాదం న్యూస్):**
యూనిఫైడ్ కౌన్సిల్ జాతీయ స్థాయిలో నిర్వహించిన సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ లో పట్టణంలోని జయ ఐఐటీ ఒలంపియాడ్ స్కూల్ నుండి 17 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించినట్లు కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ శనివారం తెలిపారు. తమ విద్యార్థులు ఐదవ తరగతి నుండి కీర్తి, హృతిక్ వర్మ, రితిక్ రెడ్డి, ఆరవ తరగతి నుండి తేజస్విని, జాహిద్, నందు, ఏడవ తరగతి నుండి జశ్విత, వంశిక, ఆరాధ్య, ఎనిమిదవ తరగతి నుండి నౌహియ ఫర్దస్ ఖాన్, ఇంతియాజ్, శ్రీచరణ్, మిన్హాజ్, తొమ్మిదవ తరగతి నుండి వికాస్, లలితాదిత్య, అబ్దుల్ ముసావ్విర్, పదవ తరగతి నుండి అక్షయ్ లు గోల్డ్ మెడల్స్ సాధించినట్లు తెలిపారు. విద్యార్థులను డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు అభినందించారు

## ఆత్మహత్యలకు కారణమౌతున్న బెట్టింగ్ యాప్స్

• మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి22(నినాదం న్యూస్):** బెట్టింగ్ యాప్ ప్రమోషన్స్ చేస్తున్న వారిపై రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు వరుసగా కేసులు నమోదు చేస్తున్న సందర్భంగా నెరేడ్ మెట్ పోలీస్ స్టేషన్ లో బెట్టింగ్ యాప్ ప్రమోట్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు వినతి పత్రం సమర్పించారు. బెట్టింగ్ చేసి డబ్బు పోగొట్టుకొని ఎంతోమంది ఆత్మహత్య లు చేసుకుంటున్నారని ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు ఆవేదన వ్యక్తం చేశారు.

## సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు ఎంతో ఉపయుక్తం

• జెఎంసి సీనియర్ లీడర్ మెట్టు వెంకన్న



**జవహర్‌నగర్, మార్చి 22 (నినాదం న్యూస్):** సీఎం సహాయ నిధి నిరుపేదలకు ఎంతో ఉపయుక్తమైందని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బి జె ఆర్ నగర్ కాంగ్రెస్ సీనియర్ లీడర్ మెట్టు వెంకన్న తెలిపారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోను ఏడవ డివిజన్ బీజేఆర్ నగర్ నివాసి చిందం కమలమ్మ అనారోగ్యంతో బియన్ రెడ్డి నగర్ నీలాద్రి దావాఖానాలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మెట్టు వెంకన్న సీఎం సహాయ నిధుల నుండి 54 వేల రూపాయలు చెక్కు మంజూరు చేయించారు. ఈ చెక్కును శనివారం రోజు కమలమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా మెట్టు వెంకన్న మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ నిధులు పేద ప్రజలకు వరమని సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజల ఆశాజ్యోతి అని సీఎంఆర్ఎఫ్ నిధులు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సకాలంలో అందుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేస్తుంది


• కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్‌యాదవ్



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి22(నినాదం న్యూస్):** మేడ్చల్ నియోజకవర్గం నాగారం మున్సిపల్ పరిధి నాగారం చౌరస్తా నుండి దమ్మాయిగూడ మున్సిపాలిటీ రాజీవ గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. నాగారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తోటకూర వజ్రెష్ యాదవ్ పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామిని నెరవేర్చుడానికి కృషి చేస్తుందని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్, చెవేళ్ల డిక్లరేషన్ లో భాగంగా బీసీ బిల్లుకు చట్టబద్ధత,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించడంలో రేవంత్ రెడ్డి సర్కారు పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, దమ్మాయిగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు ముప్పు రామారావు,కీసర మండల్ అధ్యక్షులు కోళ్ల కృష్ణ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేత, నాగారం మున్సిపాలిటీ వైస్ ఛైర్మెన్ మల్లేష్ యాదవ్, దమ్మాయిగూడ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మకు అజయ్, మేడ్చల్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర రాహుల్ యాదవ్, దమ్మాయిగూడ మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు జూపల్లి శోభారాణి, నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రవణ్ రెడ్డి,అఖిలేష్, కీసర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్,నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ,మాజీ కౌన్సిలర్లు, కంటెస్టెంట్ కౌన్సిలర్లు,యూత్ కాంగ్రెస్,మహిళా కాంగ్రెస్, S.C సెల్ బీసీ సెల్, మైనారిటీ సెల్ మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేటి ఆధునికయుగంలో.. వ్యాపారం ఒక ఆయుధం

• బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ మీర్‌పేట్ అధ్యక్షులు నేనావత్ రామ్‌లాల్ నాయక్



**మహేశ్వరం, మార్చి 22 (నినాదం న్యూస్):** ప్రతిఒక్కరూ స్వయం ఉపాధి రంగాలు నేర్చుకొని ఆర్థికంగా ఎదగాలని బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ మీర్ పేట్ అధ్యక్షులు నేనావత్ రామ్ లాల్ నాయక్, ఉపాధ్యక్షులు బన్సీలాల్ నాయక్, ప్రొఫెసర్ శంకర్ నాయక్, దాసు నాయక్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం బి.యన్.రెడ్డి నగర్ పరిధిలోని సాగర్ రోడ్ ప్రధాన రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ స్వర్ణగిరి కాంచీపురం సిల్క్స్ ను బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రామ్ లాల్ నాయక్ గోపాల్ నాయక్ కూతుర్లు మేనేజింగ్ డైరెక్టర్ సునీత కావ్య శ్రీ, బాలు నాయక్ బన్సిలాల్ నాయక్ ప్రొఫెసర్ శంకర్ నాయక్ సునీత వనిత శ్రీను ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధి రంగాలలో రాణిస్తూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సాయి రమేష్ రవి రాయుడు కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు అభిమానులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ నిధులు మంజూరు చేయండి


• కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, మార్చి 22 (నినాదం న్యూస్):** అల్వాల్ డివిజన్ గంగపుత్ర కాలనీ కమ్యూనిటీ హాల్ పెండింగ్ నిధులను మంజూరు చేసి కమ్యూనిటీ హాల్ పూర్తి చేయడానికి సహకరించాలని కోరుతూ ఎస్ ఈ చిన్నారెడ్డి కలిసి వినతిపత్రం అందజేశారు. ఎస్ ఈ చిన్నారెడ్డి సానుకూలంగా స్పందించారని కార్పొరేటర్ తెలిపారు.

# అధ్వాన్న డ్రైనేజీ..





**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి21(నినాదం న్యూస్):** కాప్రా సర్కిల్ కుషాయిగూడ సాయి నగర్ కాలనీలో రోడ్డంత మురుగే.. కాలు వేసేది ఎలా... సారు జర పట్టించుకోరు... అంటూ స్థానిక కాలనీవాసులు వాపోతున్నారు. రాత్రి కురిసిన అకాల వర్షానికి సాయి నగర్ కాలనీ ఇండ్లలో మురుగు ముంచెత్తింది, అధికారులు చేపడుతున్న చర్యలు బూడిదిలో పోసిన పన్నీరే అవుతున్నాయి. ఇకనైనా ప్రజా ప్రతినిధులు, జిహెచ్ఎంసి అధికారులు శాశ్వత పరిష్కారం కోసం అడుగులు వేయండి అని అడుగుతున్నారు.

## ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టాలి

• సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, మార్చి 22 (నినాదం న్యూస్):** ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా గాజులరామారం డివిజన్ చిత్తరమ్మ దేవి నగర్ లో ఎస్పిఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో 10 ఇంకుడు గుంతలకు శ్రీ ఎస్.పి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ అండ్ ఫౌండర్ సొంటి రెడ్డి పున్నారెడ్డి స్థానికులతో కలిసి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటిని పొదుపు చేయకపోవడంతో పెరిగిన జనాభాకు సరిపడ నీరు అందక ఇప్పటికే జనం అల్లాడుతున్నారని పేర్కొన్నారు. భవిష్యత్తులో, రాబోయే తరానికి నీటి ఎద్దడి రావద్దు అంటే ప్రతి ఒక్కరూ విధిగా తమ ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసి వర్షపు నీటిని భూమిలోకి వెళ్లే విధంగా బాధ్యత తీసుకోవాలన్నారు. ఇప్పటికే కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లో జగద్గిరిగుట్ట, సూరారం, గండి మైసమ్మ, నిజాంపేట్ ప్రాంతాలలో 1200 ఫీట్ల మేరా బోర్ వేసిన నీటి జాడలేదని ఆందోళన వ్యక్తం చేశారు. మన పూర్వీకులు ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి వెళ్లేటప్పుడు నీరు కావాలంటే కేవలం రెండు అడుగులు తవ్వి నీటిని ఉపయోగించుకునేదని, మానవుని నిర్లక్ష్యంతో నేడు అదే నీరు పాతాళానికి పడిపోయిందని ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించాలన్నారు. ప్రతి నీటి బొట్టు వృధా కాకుండా ఒడిసి పట్టుకొని నీటి దుర్వినియోగాన్ని అరికట్టాలని అప్పుడే భావితరానికి నీటి కొరత ఏర్పడకుండా ఉంటుందని వివరించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి భరోసా..



**కుత్బుల్లాపూర్, మార్చి 22 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 30 డివిజన్ మారుతీ ఎలైట్ కాలనీలో సీసీ రోడ్లు నీటి వసతి మురుగునీరు కాలువలు లేకపోవడంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం కాలనీ వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని స్థానిక సమస్యలను వివరించారు. ప్రజల సమస్యలు విన్న కొలను హనుమంత రెడ్డి తక్షణమే స్పందించి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యని త్వరగా పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ టేకుల ప్రవీణ్ రెడ్డి, కాలనీ సభ్యులు నరేష్, మురళి, తేజ, మధు, మురళి, కొండయ్య, మధు, శివ కుమార్, వెంకీ , జైయేంద్ర, జ్ఞానేశ్వర్, మహార్మిషర్ పాల్గొన్నారు.

## నిధులు మంజూరు చేయాలి

• మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేసిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, మార్చి 22 (నినాదం న్యూస్):** కొంపల్లి మున్సిపాలిటీ లో చాలా కాలనీలు అండర్ గ్రౌండ్ డ్రైనేజీస్,సిసి రోడ్ల సమస్యలతో సతమతమౌతున్న సందర్భం గా కొంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు.. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ను మర్యాదపూర్వకంగా కలిసి కొంపల్లి మున్సిపాలిటీలో పియంఆర్ ఎంక్లేవ్ నుండి పామ్ మీడోస్ వరకు, శాంతినగర్ కాలనీ వయా అపర్ణ పామ్ గ్రోవ్ సెప్టిక్ ట్యాంక్ వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మైకసా స్టెర్లింగ్ రోడ్ నుండి అవని గార్డెన్స్ రోడ్ వరకు, నోములన్ నిర్వన నుండి అపర్ణ పామ్ డ్రైనేజీ లైన్, జయాభేరి కాలనీలో ఓల్డ్ గోడౌన్ రోడ్ నుండి సెంట్రల్ పార్క్ వరకు డ్రైనేజీ లైన్, సిసి రోడ్లు వేయించుటకు, ఊరచెరువు సుందరికరణ అభివృద్ధి పనుల కోసం 10 కోట్ల రూపాయల నిధులు వెంటనే మంజూరు చెయ్యాలని కోరారు. మంత్రి దిద్దుల శ్రీధర్ బాబు తక్షణమే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ భూమిని కాపాడండి

• తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు



**కుత్బుల్లాపూర్, మార్చ్ 22 (నినాదం న్యూస):** కుత్బుల్లాపూర్ మండలం సర్వే నెంబర్ 251 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాల పై చర్య తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని కుత్బుల్లాపూర్ తహసీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. సర్వే నెంబర్ 251 ప్రభుత్వ భూమిపై అక్రమార్కులకు కన్ను పడి ఇటీవలి కాలంలో రెండు గదులు నిర్మించబడినట్లు సమాచారం. ఈ నిర్మాణాలు సర్వే నెంబర్. 251లో జరిగాయా, 250లో నిర్మించారా అనే విషయంపై స్పష్టత లేకపోవడంతో, సంబంధిత అధికారులకు స్థల సర్వే చేసి, హద్దులు నిర్ణయించాలని ఫిర్యాదులో కోరారు. సర్వే నెంబర్ 251 లో మిగిలి ఉన్న ప్రభుత్వ భూమి నుండి 35 గుంటల భూమిని అరె కొర వసతుల మధ్య అద్దె భవనంలో కొనసాగుతున్న కుత్బుల్లాపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయ నిర్మాణానికి కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై అధికారులు స్పందించి, సర్వే నెంబర్ 251లో సమగ్ర భూ సర్వే నిర్వహించి, ప్రభుత్వ భూమిని స్పష్టంగా గుర్తించనున్నట్లు హామీ ఇచ్చినట్లు ఆకుల సతీష్, నల్ల జై యశంకర్ గౌడ్ ప్రకటనలో వివరించారు. కుత్బుల్లాపూర్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ప్రస్తుతం అద్దె భవనంలో పనిచేస్తున్నందున, ప్రభుత్వ భూమిని కార్యాలయం కోసం ఉపయోగించాలని అకుల సతీష్, నల్ల జై శంకర్ గౌడ్, అరుణ్ రావు, చందు తదితరులు రెవెన్యూ అధికారులకు వినతిపత్రం సమర్పించారు.

## ఆడబిడ్డ పెళ్ళికి తులం బంగారం హామీ ఏమైంది?



• మహిళలను కోటీశ్వరులం చేస్తామనడం మాటలకే పరిమితమా?

• భారత జాతీయ మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి జె.లక్ష్మి

**జవహర్‌నగర్, మార్చి 22 (నినాదం న్యూస్):** ఆడబిడ్డ పెళ్ళికి తులం బంగారం, మహిళా సాధికారతకు రూ. 2500 ఇస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చి గద్దె నెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ శక్తిని నిర్వీర్యం చేసేలా ఉందని, నిరంకుశంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వంపై మహిళలు ఐక్యఉద్యమాలకు సిద్ధమవ్వాలని భారత జాతీయ మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి జె లక్ష్మి పిలుపునిచ్చారు. జవహర్ నగర్ కార్పొరేషన్ గిరిప్రసాద్ నగర్‌లో శనివారం భారత జాతీయ మహిళా సమైక్య కోశాధికారి శ్యామల లత ఆధ్వర్యంలో మహాసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ విద్యా, ఆరోగ్యం అంగట్లో సరుకుగా మారాయని. విద్యాశాఖకు ఇప్పటికి మంత్రి లేకపోవడం విడ్డూరంగా ఉందని.. సమాజంలో మార్పు సంభవించాలంటే విద్యే ప్రధానమని, మహిళశక్తి గురించి ప్రభుత్వాలు మాట్లాడుతూనే వ్యవస్థీకృత హింసకు పాల్పడుతున్నాయని దుయ్యబట్టారు. దేశంలో పేదరికం. ఆకలిచావులు నానాటికి పెరిగిపోతున్నాయని. తెలంగాణలో 10%స్త్ర%తం దుబాయ్. మస్కట్ వంటి ప్రాంతాలకు వలస వెళ్ళేవారని... గతబీఆర్ఎస్ ప్రభుత్వంలో వలసలు లేవని. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థ పాలనలో మళ్ళీ వలసలు మొదలయ్యాయని ప్రభుత్వం పాలనపై పట్టు చూపకుండా ప్రతిపక్షాల పైనే ఫోకస్ చేయడం తప్పితే 16 నెలల పాలనలో ఒరగబెట్టిందేమి లేదని ప్రశ్నించారు. మహిళలకు కోటీశ్వరులను చేస్తామని చెప్పడమే తప్పితే ఎవరిని ఎంపిక చేస్తామని ఇప్పటి వరకు తెలపలేదని చట్టసభలలో. నామినేటెడ్ పోస్టుల లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తేనే అభివృద్ధిలో మహిళా భాగస్వామ్యం సాధ్యమవుతుంది. రేషన్ కార్డులు ఇస్తామంటూ ప్రచారం చేయడమే తప్పితే ఒక్కరికి రేషన్కార్డులు ఇవ్వలేదని గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు అందజేసి ఇందిరమ్మ ఇళ్ళు కట్టించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు హైమావతి నాయకులు దర్శనం యాదగిరి. ప్రమీల యాదవ్ ఎన్ పద్మ. సంతోష్. మోతే రాజేశ్వరి. జయమ్మ నాగలక్ష్మి. మల్లిక. కవిత బాల లక్ష్మి. మాధవి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**అల్వాల్, మార్చి 22 (నినాదం న్యూస్):** మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కొంపల్లిలోని వారి నివాసంలో మల్కాజ్ గిరి చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మల్కాజ్ గిరి చెందిన రవీందర్ కు 20,000 గౌతమ్ నగర్ చెందిన భాగ్యలక్ష్మి 60,000, ఎస్.కె బాషా 42,000, లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,లక్ష్మీకాంత్ రెడ్డి, రాందాస్ సంతోష్ ముదిరాజ్ వినోద్ యాదవ్ రామచందర్ సానాది శంకర్, మోహన్ రాజ్, షకీల్, చందు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులకు నిధులు ఇవ్వండి

• జోనల్ కమిషనర్‌ను కోరిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి22(నినాదం న్యూస్):** ఉప్పల్ నియోజక వర్గం పరిధి సమస్యలపై ఈస్ట్ జోన్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను కలిసిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా పలు సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువస్తూ అవి పెండింగ్ లో ఉన్న సమస్యల పరిష్కార కొరకు నిధులు శాంక్షన్ చేయాల్సిందిగా వేసవిని దృష్టిలో ఉంచుకుని బాక్స్ డ్రైనేజీ పనులను కోరడం జరిగింది. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరలో పైన చూపిన పనులన్నింటికీ నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## హక్కులు, అవకాశాలు కోల్పోతున్నా.. మౌనం వీడని మాలలు


• మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహేష్



**చేవెళ్ల, మార్చి 22(నినాదం న్యూస్):** మాలలు హక్కులు, అవకాశాలు కోల్పోతున్న మౌనం వహించడం అస్తిత్వానికే ప్రమాదం ఉందని మాల మహానాడు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బేగరి మహేష్ అన్నారు. చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ రిజర్వేషన్ శాతాన్ని జనాభా దామాషా ప్రకారం పెంచిన తర్వాతే ఎస్సీ వర్గీకరణ చేస్తానని చెప్పి దళితులను మోసం చేసిందన్నారు. మాలలను అత్యంత పాశవికంగా మనువాదులు, ద్రోహులు, దోషులు అని కించపరుస్తున్న నోరు మెదపని మాలలు తమ స్వేచ్ఛను కోల్పోయినట్టే అన్నారు. ప్రపంచ మేధావి, భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు జీవితాంతం ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసి రాజ్యాంగంలో హక్కులు, రిజర్వేషన్లు పొందుపరిస్తే ఆ రిజర్వేషన్ల ద్వారా వచ్చే అవకాశాలను కోల్పోతున్న మౌనం వహించడం వల్ల మాలలు తమ ఉనికిని కోల్పోతారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 2025 జనాభా లెక్కల ప్రకారం కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. మాలల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పక్షపాత వైఖరి వహిస్తూ, రాజకీయాలకు దూరం చేయాలని కుట్రలు చేస్తుందన్నారు. ఆకలి, అవమానాలు, అంటరానితనం పట్టిపీడిస్తున్న మాలలను దోషులు అంటూ మాలల మనోభావాలు దెబ్బతీస్తున్నారన్నారు. కారంచేడు, చుండూరు, కంచికచర్ల, పదిరి కుప్పం, లక్షం పేట దళితులపై జరిగిన హత్య కాండలో న్యాయపోరాటంలో ప్రధాన భూమిక పోషించింది మాలలే అన్నారు. మాలల త్యాగాల, పోరాటాలు సామాజిక, విప్లవ, తెలంగాణ ఉద్యమాల్లో ఉన్నాయన్నారు. నా మాల సోదరులారా ఇప్పటికైనా ఉద్యమానికి సిద్ధం కావాలని కోరుతున్నాను.

## హిందూ స్మశానవాటికలో.. డంపింగ్‌యార్డ్ తొలగించాలి

• జేఏసీ నాయకులకు ఎంపీ ఈటెల మద్దతు



**అల్వాల్, మార్చి 22 (నినాదం న్యూస్):** మచ్చ బొల్లారంలోని చెత్త డంపింగ్ యార్డ్ కేంద్రాన్ని ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ గత వారం రోజులుగా కొనసాగిస్తున్న నిరసన దీక్ష 30 కాలనీల వాసులు జేఏసీ ఏర్పడి ఉద్యమం చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి శనివారం మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటెల రాజేందర్ అక్కడకు చేరుకొని కాలనీవాసులతో డంపింగ్ యార్డ్ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అక్కడనే ఉన్న డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డితో ఎంపీ ఈటెల రాజేందర్ డంపింగ్ యార్డ్ సమస్య అడిగి తెలుసుకున్నారు. తదనంతరం ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ జేఏసీ కాలనీవాసులకు అండగా ఉంటానని అన్నారు. డంపింగ్ యార్డ్ సమస్య ను పై స్థాయి అధికారులతో చర్చించి సమస్య పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. కాలనీల జేఏసీ నాయకులు ఉదయ, ప్రకాష్, సుధాకర్, పడాల అమరేందర్ రెడ్డి, వీరేందర్ రావు, రాజశేఖరరెడ్డి, దయానంద, సాగర్, శ్రీనివాస్ ,చంద్, ప్రవీణ్ కుమార్, కరుణశ్రీ, అనురాధ, సురేందర్ రెడ్డి, బిజెపి నాయకులు మల్లికార్జున్ గౌడ్, మాణిక్య రెడ్డి, గోపి, ,పెద్ద ఎత్తున కాలనీవాసులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెడిసిటీ యాజమాన్యం సేవలు అద్భుతం

- కరీంనగర్ ప్రజలంతా ఉచిత మెగా వైద్య శిబిరం సేవలు వినియోగించుకోండి
- రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించాలి
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్




**కరీంనగర్, మార్చి 22(నినాదం న్యూస్)** వైద్యం అత్యంత ఖరీదైన ఈరోజుల్లో "ఉచిత మెగా వైద్య శిబిరం' ప్రారంభించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు మొదలు సర్జరీల దాకా అన్నీ ఉచితంగా సేవలందిస్తున్న మెడిసిటీ ఆసుపత్రి యాజమాన్యం సేవలు అద్భుతమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. కరీంనగర్ రూరల్ మండలంలోని చామన్ పల్లిలో మెడిసిటీ ఆసుపత్రి యాజమాన్యం 3 రోజులపాటు నిర్వహించే ఉచిత మెగా వైద్య శిబిరం ను బండి సంజయ్ కుమార్ ప్రారంభించారు. అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షల కౌంటర్లను కలియదిరిగారు. నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో రోగులకు అందిస్తున్న సేవలను, మందుల సరఫరా కౌంటర్లను పరిశీలించారు. అనంతరం మెడిసిటి హాస్పిటల్ సిఇఒ ఇనిష్ మర్చంట్, జిల్లా అధ్యక్షులు క్రిష్ణారెడ్డి, నగర మాజీ మేయర్ సునీల్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ ప్రసంగించారు. ఏమన్నారంటే చెవి, ముక్కు, గొంతు, చర్మవ్యాధులుసహా అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడంతోపాటు జనరల్ సర్జరీలకు సంబంధించిన టెస్టులన్నీ కూడా ఇక్కడ ఉచితంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది. పేదలకు మంచి చేసే కార్యక్రమం. వాళ్ల ప్రాణాలను కాపాడే కార్యక్రమం. ఎందుకంటే డబ్బున్న వాళ్లు ఎట్లాగూ పెద్ద పెద్ద ఆసుపత్రులకు పోయి ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకుని చికిత్స చేయించుకుంటున్నారు. కానీ పేదలు అట్లా కాదు. వాళ్లకు అవగాహన తక్కువ. ఒకవేళ రోగమొచ్చినా టెస్ట్ చేయించుకోవడానికి డబ్బుల్లేక ఇబ్బంది పడుతుంటారు. మరి కొందరు వ్యాధి ముదిరేదాకా నిర్లక్ష్యంగా ఉంటూ చావును కొనితెచ్చుకుంటున్నారు. ఎందుకంటే పేదలు, మధ్య తరగతి ప్రజలకు వ్యాధి నిర్ధారణే ఓ పెద్ద పరీక్ష ఇట్లాంటి వారి కోసమే ఉచిత మెగా వైద్య శిబిరాలు ఉచితంగా ఆయా పరీక్షలు నిర్వహించడమే కాకుండా ఒకవేళ వ్యాధులేమైనా ఉన్నాయని తేలితే చికిత్స చేయడం తేలిక. ఆపరేషన్ చేయాల్సి వస్తే వాళ్లను బస్సుల్లో మెడిసిటీ ఆసుపత్రికి తీసుకుపోయి ఉచిత భోజన, వసతి కల్పిస్తారు.ఎంఆర్ఐ, సీటీ స్కాన్, ఎక్స్ -రే, రక్త పరీక్షలు కూడా ఉచితంగా చేస్తారు. అట్లాగే ఉచితంగా ఆపరేషన్ చేస్తారు. ఒక వేళ ఏదైనా ఇంప్లాంట్ అవసరమైతే మాత్రమే ఆసుపత్రి యాజమాన్యం దానికి అవసరమైన ఛార్జీలు వసూలు చేస్తారు. ఇంత మంచి అవకాశం కల్పిస్తున్న ఆసుపత్రి యాజమాన్యానికి, ముఖ్యంగా మెడిసిటి హాస్పిటల్ సిఇఒ ఇనిష్ మర్చంట్ కు నా ప్రత్యేక అభినందనలు. ప్రజలంతా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ వంటి పథకాన్ని అమలు చేస్తోంది. 5 లక్షల రూపాయల వరకు ఉచితంగా చికిత్స చేయించుకునే అవకాశముంది. దేశంలోని 10 కోట్ల కుటుంబాలు. అంటే దాదాపు 40 నుండి 50 కోట్ల మంది 'ఆయుష్మాన్ భారత్' కార్డు ద్వారా లబ్ది పొందుతున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకం ఏదైనా ఉందంటే అది 'ఆయుష్మాన్ భారత్ మాత్రమే. అట్లాగే రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ స్కీం ద్వారా సేవలందిస్తోంది. అయితే ప్రైవేట్ ఆసుపత్రులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంవల్ల ఆరోగ్యశ్రీ' ద్వారా సేవలందించేందుకు చాలా ఆసుపత్రులు నిరాకరిస్తున్నాయి. ప్రభుత్వం తక్షణమే ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించాలని అన్నారు.. తద్వారా పేదల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నా. ఉచిత మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తున్న ప్రజల ప్రాణాలను కాపాడటంతో మెడిసిటీ డాక్టర్లు చేస్తున్న క్రుషి భేష్. వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడంతో పాటు ఏమైనా వ్యాధులు ఉన్నాయని తెలిస్తే వాటికి చికిత్సకు అవసరమైన మందులు ఇవ్వడం, సర్జరీలు అవసరమైతే పేదలను ఉచితంగా బస్సుల్లో ఆసుపత్రికి తీసుకెళ్లి ఉచిత భోజన, వసతి సౌకర్యం కల్పించి ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ వంటి హెల్త్ కార్డులుంటే వారికి ఆపరేషన్లు నిర్వహించి పూర్తిగా ఆరోగ్యవంతులుగా మార్చి ఇంటికి పంపుతున్నారు. ఆసుపత్రి యాజమాన్యాన్ని, డాక్టర్లను, సిబ్బందిని మనస్ఫూర్తిగా అభినందించారు.

## వడగండ్ల వాన పై మంత్రి పొన్నం ప్రభాకర్ విచారం



**కరీంనగర్, మార్చి 22(నినాదం న్యూస్):** ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో రాత్రి కురిసిన భారీ వర్షాలు, వడ గండ్ల వాన పై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఒక్కసారిగా వర్షం కురవడంతో పలు చోట్ల ధాన్యం తడిసిపోయిం దని ,వడగండ్ల వాన వల్ల మామిడి , వరి పంటలు దెబ్బతిన్నాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్ళారు. వెంటనే అధికారులను పంపించి దెబ్బతిన్న పంటలను పరిశీలించా లని కోరారు. పంట దెబ్బతిన్న రైతులు ఎవరు అధైర్య పడవద్దని ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.

## బండి సంజయ్ మీటింగ్‌లో నాగుపాము హల్చల్



**జమ్మికుంట, మార్చి 22 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని కెవికెలో అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు యాజమాన్యంపై కిసాన్ మేళా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరవుతున్న బండి సంజయ్ వస్తున్న కొద్ది సమయం ముందు సమావేశ మందిరంలోకి అకస్మాత్తుగా నాగుపాము ప్రవేశించడంతో రైతులు ఆందోళన చెందారు. సమావేశంలో కూర్చున్న వారికి దగ్గర నుండి నాగుపాము వెళుతుండగా రైతులు దానిని పక్కకు పంపించారు. సమావేశంలో నాగుపాము కాసేపు హల్చల్ సృష్టించింది.

## నేడు కరీంనగర్‌లో కెటీఆర్ పర్యటన

### ఏర్పాట్లను పరిశీలించిన కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్



**కరీంనగర్, మార్చి 22(నినాదం న్యూస్)** బిఆర్ఎస్ పార్టీ రజితచ్చోవాల సందర్బంగా ఈ నెల 27న హైదరాబాద్ లో జరిగే సభకు సంబందించిన సన్నాహక సమావేశం లో పాల్గొనుటకు వస్తున్నారు. పట్టణంలో రేపు జరగబోయే భారత రాష్ట్ర సమితి కరీంనగర్ ఉమ్మడి జిల్లా ముఖ్య కార్తల సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటీఆర్ హాజరుకానున్న నేపథ్యంలో బొమ్మకల్ బైపాస్ రోడ్డులో గల వి.కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ వద్ద ఏర్పాట్లను పరిశీలించిన కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్.ఈ సమావేశం లో జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జివి రామకృష్ణ రావు, నగర పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్,మాజీ కార్పొరేటర్స్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్,మార్చి 22(నినాదం న్యూస్):** ప్రతి వర్షం నీటి చుక్కను ఒడిసి పట్టాలని, నీటి వృధాను పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తిమ్మాపూర్ మండలంలోని ఎల్ఎండి కాలనీలో గల మిషన్ భగీరథ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం "ప్రపంచ నీటి దినోత్సవం నిర్వహించారు.మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో యూనిసెఫ్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, మానవ మనుగడకు నీటి లభ్యత కోసం వెతకాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని అన్నారు. వర్షాధార నీటిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైనా ఉందని అన్నారు. మురుగునీరు వెళ్లేందుకు ఇంటిలో పకడ్బందీ ఏర్పాట్లు చేసుకుంటున్నట్టుగానే ప్రతి ఇంట్లో వర్షాధార నీటిని నిల్వ చేసే ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా మరిన్ని చెక్ డ్యాములు, ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన, విలువైన తాగునీరుని సరఫరా చేస్తున్నామని, ఈ నీటిని వృధా చేయరాదని సూచించారు. మిషన్ భగీరథ సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాల్లో ప్రజల ముందే నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని అన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా అసిస్టెంట్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ తాగు నీటి సరఫరా సజావుగా సాగేలా చూడాలని అన్నారు. మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలో ఎక్కడైనా లోపాలు ఉంటే గుర్తించి సరిచేయాలని అన్నారు. నీటి వృధాను అరికట్టేందుకు గ్రామకార్యదర్శులుప్రతి ఇంటిలోని నల్లాకు ఆన్ ఆఫ్ ఉండేలా గ్రామ స్తులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్.ఇ కే.రాములు. ఇఇలు అంజన్ రావు, రామ్ కుమార్, ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్తదానంతో ఆపదలో ఉన్న రోగులను రక్షించుకుందాం.. ప్రాణాలు కాపాడుదాం

### రక్తదాన శిబిర బ్రోచర్ ఆవిష్కరణలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**కరీంనగర్, మార్చి 22(నినాదం న్యూస్)** ఆపదలో ఉన్న రోగులకు రక్తదానం చేయడం ఎంతో అవసరమని, రక్తదానం మహెూన్నత కార్యమని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.భరతమాత ముద్దుబిడ్డలు, ఫ్రీడమ్ ఫైటర్స్ భగత్ సింగ్ ,రాజ్ గురువు, సుకుదేవుల 94వ వర్ధంతి సందర్బంగా అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్నటువంటి రక్తదాన శిబిర బ్రోచర్ ను శనివారం రోజున కరీంనగర్లో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ యువత ను ఉద్దేశించి మాట్లాడారు. దేశ స్వాతంత్ర ఉద్యమ సమయంలో యువతకు దేశభక్తి, ప్రజల పట్ల గౌరవం , పేదవారికి సహాయం చేయాలనే మంచి గుణాలు ఉండేవని, ఆ గుణముతోటే వాళ్లు మహా పురుష లయ్యారన్నారు.కానీ నేటి యువత మహానుభావుల యొక్క త్యాగాలను సేవలను స్ఫూర్తిని ప్రేరణను పొందడం లేదని, చెడు నాగరికతకు చెడు అలవాట్లకు, బానిసలై వారి జీవితాలను పాడు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత పెడదారిన పడకుండా మంచి లక్ష్యంతో , ఆలో చనలతో ముందు కొనసాగాలన్నారు. సమాజానికి ఉపయోగపడే మంచి కార్యాన్ని తలపెట్టి ముందు కొనసాగుతు నీఫా ఆధ్వర్యంలో చేపట్టిన అంతర్జాతీయ రక్తదాన శిబిర ప్రోగ్రాంలను యువత సక్సెస్ చేయాల న్నారు . ప్రతి ఒక్కరు కూడా రక్తదానం చేయాలని, తల సేమియా చిన్నారులను ఆపదలో ఉన్నటువంటి బాధపడుతున్నటువంటి అనేకమంది రోగులను నేడు రక్షించు కోవాల్సిన అవసరం ఉందని , అందుకే



రక్తదానంతో వారికి ప్రాణ బిక్షపెట్టండన్నారు . దేశం నాకేమి చ్చింది అనేది కాకుండా ఈ దేశానికి నేనేమి ఇచ్చాను అనేటువంటి నినాదంతో ముందుకెల్లి , మన కుటుంబాలు రక్షించుకొని, ఇతర కుటుంబాలకు కూడా చేయూత ఇవ్వాలని , ఇది ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ప్రోగ్రాంలో భాగంగా పట్టణంలోని వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సహకారంతో 60 మంది యువత దానం చేశారు. ఇట్టి ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపల్ కెప్టెన్ మధుసూదన్ రెడ్డి , ఎన్వైపి రాష్ట్ర అధ్యక్షులు కే యాదవరాజు, మాజీ కార్పొరేటర్ నిఫా రాష్ట్ర సెక్రటరీ కొలగాని శ్రీనివాస్ , కరీంనగర్ జిల్లా నిఫా అధ్యక్షులు శ్రీ గొల్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూళ్లను ప్రభుత్వమే నడపాలి

### యాదగిరి శేఖర్ రావు, ట్రస్మా రాష్ట్ర గౌరవాధ్యక్షుడు, బాస్ పాఠశాలల రాష్ట్ర కార్యదర్శి

**కరీంనగర్, మార్చి 22(నినాదం న్యూస్)** రాష్ట్రవ్యాప్తంగా 33జిల్లాల్లో దాదాపు 180 బెస్ట్ అవైలబుల్ సూళ్లను ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రైవేట్ సూళ్లలో విద్య అభ్యాసం కొరకు నిర్వహిస్తున్నారు.రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ సూళ్ల లో మొత్తం 25వేల మంది చదువుకుంటున్నారు. ఇందులో 18వేల మంది ఎస్సీ క్యాటగిరీ, 7వేల మంది ఎస్టీ క్యాటగిరీ విద్యార్థులున్నారు.

ఎస్సీ హరిజనలకు 12వేల హాస్టల్ సీట్లు, డే స్కాలర్స్ 6వేల సీట్లు, ఎస్టీ గిరిజనులకు 7 వేలు సీట్లు గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 2004లో వైస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ పథకాన్ని ప్రారంభించగా ఈ పథకం ద్వారా అణచివేతకు గురైన వర్గాలకు సంబంధించిన వారు, తమ కుటుంబాల్లో చదువుకుంటున్న తొలితరం వారు, ఎక్కువ మంది జోగిని వ్యవస్థకు గురైన వారి పిల్లలు, వ్యవసాయ కూలీల పిల్లలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందే వారు.అయితే, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యాక కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఈ పథకాన్ని నిర్వీర్యం చేయకుండా ఒక మానవీయ కోణంలో ఆలోచించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 8వేల ఉన్న సీట్లను కేసీఆర్ గారు 17వేలకు పెంచడం జరిగింది ఇలా సీట్ల సంఖ్య పెంచడం ద్వారా ఆ సంఖ్య 25 వేలకు పెరిగింది.అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్కో విద్యార్థికి 20వేల రూపాయలు చెల్లించేది. కానీ కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక ఆ మొత్తాన్ని 20వేల నుంచి 42వేలకు పెంచడం జరిగింది.ఇందులో 80 కోట్లు హాస్టల్లకు 20కోట్లు డే స్కాలర్స్ కు మొత్తం కలిపి 100 కోట్లు కేటా యింపులు జరిగి నిధులు విడుదల



అయ్యేవి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక ఇప్పటికీ 2 సంవత్సరాల నుండి 200 కోట్ల నిధులు విడుదల చేయాల్సి ఉండగా కాంగ్రెస్ ప్రభుత్వంలో వున్న మంత్రులు, ఎమ్మెల్యేలు తమకు అనుకూలంగా ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కూల్లకు కేవలం 50కోట్లు మాత్రమే నిధులు కేటాయింపులు చేసుకు న్నారు. ఇంకా 150 కోట్లు నిధులు మంజూరు చేయాల్సి ఉండగా ఇప్పటికీ జాడే లేదు. ఇది విద్యా వ్యవస్థకు గొడ్డలిపెట్టు లాంటిది, ఇప్పటికైనా 150కోట్ల నిధులను విడుదల చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

## అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి భరోసా

**కరీంనగర్, మార్చి 22(నినాదం న్యూస్):** కొత్తపల్లి రాష్ట్రంలో వివిధ జిల్లాలలో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వానకు నష్టపోయిన రైతులు అధైర్య పడోద్దని ప్రభుత్వం ఆదుకుని అండగా ఉంటుందని కాంగ్రెస్ నాయకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం కొత్తపల్లి మండల కేంద్రంలో అకాల వర్షానికి నష్టపోయిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ఉపరితల ఆవర్తన ప్రభావంతో తెలంగాణలో అకాల వర్షం ముంచెత్తి మొక్కజొన్న,మామిడి పంటతో పాటు కూరగాయల పంటలకు సైతం తీవ్ర నష్టం వాటిల్లిందని చాలాచోట్ల వ్యవసాయ మార్కెట్లలో ఆరబోసిన ధాన్యము కొట్టుకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సకాలంలో పరిహారం అందే విధంగా కృషి చేస్తానని వెల్లడించారు..కొత్తపల్లి మండలంలో 200ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయబ డిందని కొన్నిచోట్ల పంటను రైతులు హా ర్వెస్టింగ్ చేశారని నిన్న కురిసిన అకాల వర్షానికి సుమారు 50 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని స్పష్టం చేశారు. మొన్నటి వరకు నీటి ఎద్దడితో వరి పంటకు నష్టం వాటిల్లిందని మరో 10 రోజుల్లో చేతికి వచ్చే మొక్కజొన్న పంట ప్రకృతి కన్నెర్ర చేయడంతో గాలివాన బీభత్సానికి మొక్కజొన్న సైతం నేలవాలి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలో నష్టపోయిన పంటలకు అధికారులతో సర్వే చేయించి ప్రభుత్వానికి నివేదిక అందించి నష్టపరిహారం ఇప్పించేందుకు కలెక్టర్, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు. గత ప్రభుత్వాలు అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను పట్టించుకోలేదని కేవలం పర్యటనలకే పరిమితమై హామీలు ఇచ్చి ముఖం చాటేసారని ఎద్దేవ చేశారు. రాబోయే రోజుల్లో రైతులు పండించిన పంటలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అకాల వర్షాలతో కౌలు రైతు విల, విలలాడు తున్నాడని ఎకరాకు 25000 కౌలు చెల్లించడంతోపాటు 40,000 వరకు పెట్టుబడి పెట్టి నష్టపోయారని ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని వెల్లడించారు..ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, చింతల శ్రీనివాస్ రెడ్డి , కొత్తపల్లి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుబ్బాసి కుమార్ మాజీ ఉప సర్పంచ్ ఎర్రం కనక రెడ్డి కొత్తపల్లి పట్టణ



యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జేరిపోతుల వాసు చిట్యాల బీరయ్య బేతిసుధాకర్ రెడ్డి వెన్నం రజిత రెడ్డి సంధి తిరుపతిరెడ్డి కాశెట్టి శ్రీనివాస్,జిల్లా మహిళా కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వెన్నం రజిత రెడ్డి మాడుగుల మమత, శ్రీమతి రెడ్డి,చెప్యాలరాజిరెడ్డి, సిరి శెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గార్డియన్ స్కూల్లో అన్నదానం

### తక్కువ ఫీజుతో కార్పొరేట్ విద్య అందించడమే మా లక్ష్యం

### సాహితి ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్




**జమ్మికుంట, మార్చి 22 (నినాదం న్యూస్):** సాహితీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న గార్డియన్ స్కూల్లో శనివారం సాహితి జయంతిని పురస్కరించుకొని ఫౌండేషన్ చైర్మన్ రాముల కుమార్ ఆధ్వర్యంలో పిల్లలందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుండి గ్రామీణ పరిసర ప్రాంత పిల్లలకు తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయిలో ప్రైవేటు విద్యను అందిస్తున్నామని. పాఠశాలలోని పిల్లలందరికీ ఉచిత నోట్ బుక్స్, స్లేట్స్ , పెన్నులు, ఇస్తున్నామని. పేద మధ్యతరగతి పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వచ్చే విద్యా సంవత్సరం నుండి నర్సరీ నుండి ఐదవ తరగతి వరకు అడ్మిషన్స్ పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకూస్, సాహితీ ఫౌండేషన్ వైస్ చైర్మన్ కొండం శ్రీధర్ రెడ్డి, టిపిటిఎల్ఎ ప్రెసిడెంట్ రహమాన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మెప్మా ఉద్యోగులను అభినందించిన కమిషనర్




**జమ్మికుంట, మార్చి 22 (నినాదం న్యూస్):** మహిళా సంఘంలోని సభ్యులకు ఋణాలు మంజూరు చేయించి, చెల్లింపుల్లో ముందున్న జమ్మికుంట మెప్మా ఉద్యోగులను శనివారం కమిషనర్ మహమ్మద్ అయాజ్ అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ జమ్మి కుంట మున్సిపాలిటీ అభివృద్ధిలో ముందు వరుసలో నిలిచేందుకు స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేసిం దన్నారు. మహిళలు ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మించడానికి ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధిం చాలన్నారు. పట్టణంలో తడి, పొడి చెత్త సేకరణలో ఇంటి ముందుకువచ్చే వాహనాలకు చెత్తను వేరు చేసి అందం చాలన్నారు. ఇంచార్జి టిఎంసి మానస, సీ.ఎల్.అర్పిలు మంజుల, జ్యోతి, పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రాణి, కార్యదర్శి మౌనిక,కోశాధికారి గీతలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## కరీంనగర్ డిఇఓ దురుసు ప్రవర్తన మార్చుకోవాలి

**జమ్మికుంట, మార్చి 22 (నినాదం న్యూస్) :** కరీంనగర్ జిల్లా విద్యాధికారి ప్రధానోపాధ్యాయులతో జూమ్ మీటింగులు పెట్టిన సందర్భంలో ఏ ప్రధానోపాధ్యాయుడైన కిందిస్థాయిలో ఉండే సమస్యల సందేహ నివృత్తి కొరకు ఏ విషయమైనా దృష్టికి తీసుకువస్తే దుర్భాషలాడడం,ఇష్టారీతిన మాట్లాడడం , భయభ్రాంతులకు గురి చేయడం, బెదిరించడం చేస్తున్నారు. నిన్న పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి వారే జూమ్ మీటింగ్ ఏర్పాటు చేసి గంటన్నర పైగా ప్రధానోపాధ్యాయులు వేచి చూసిన తర్వాత జూమ్‌లో జాయిన్ అయి ప్రధానోపాధ్యాయులు పరీక్షల సమయంలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న పాఠశాలల్లో, హాస్టల్ విద్యార్థులు చదువుతున్న పాఠశాలల్లో 12:30 తర్వాత మాత్రమే మధ్యాహ్న భోజన వర్కర్లను అనుమతించడం వలన 12:30 నుండి 2:00 గంటల వరకు కూడా మధ్యాహ్నం భోజనము వండడం పూర్తి అవ్వటం లేదు. తద్వారా విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేయడం ఆలస్యం అవుతుందని ఇట్టి విషయాన్ని సందేహ నివృత్తికై డిఇఓ గారి దృష్టికి తీసుకువస్తే సరైన వివరణ ఇవ్వకుండా అకారణం గా కోపానికి రావడం, అసహనానికి గురి అయి దూషించడం జరిగింది.కేవలం పరీక్షల సందర్భంగానే కాకుండా గతంలో కూడా సమయం సందర్భం లేకుండా ప్రాధాన్యత లేని అంశాలపై గంటల కొద్దీ జూమ్ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రధానోపాధ్యాయులను అవమానపరిచిన సంఘటనలు అనేకం.డిఇఓ నిరంకుశ వైఖరి మార్చుకోకపోతే జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు ప్రత్యక్ష ఆందోళన చేపడతామని డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆవాల నరహరి, తూముల తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు.

## దీక్ష స్వాములకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి: జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**మల్యాల ,మార్చి 22( నినాదం న్యూస్):** కొండగట్టు దేవస్థానంలో ఏప్రిల్ 11 నుండి 13 వరకు జరగబోయే చిన్న హనుమాన్ జయంతి ఏర్పాటులలో దీక్ష స్వాములకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులకు సూచించారు .శనివారం కొండగట్టు దేవస్థానంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు జయంతికి మూడు నుండి నాలుగు లక్షల వరకు భక్తులు కొండకు చేరుకునే అవకాశం ఉన్నందున భారీ కేడ్లు, స్నానాలు గదులు, సౌచాలయాలు, అన్నదానం, పార్కింగ్, లాంటి సౌకర్యాలు భక్తులకు వీలుగా ఎక్కడ ఏర్పాటు చేయాలనే దానిపై అధికారులతో కలెక్టర్ చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ ,ఆర్ డి ఓ మధుసూదన్ ,డిఎస్పి రఘు చందర్, సిఐ నీలం రవి ,ఎస్సై నరేష్ ,ఆలయ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉత్సాహాన్ని నింపిన అల్ఫోర్స్ టైనీ టాట్స్ వార్షికోత్సవ వేడుకలు



**కరీంనగర్, మార్చి 22(నినాదం న్యూస్)** విద్యార్థులకు అన్ని రంగాలలో తగిన ప్రోత్సాహాన్ని అందించడంతోపాటు ప్రోత్సాహానికి కావలసినటువంటి వనరులను కల్పించి సమాజంలో ముందంజలో నిలబడేదందుకు ప్రయత్నించి సఫలీకృతులు కావాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్లోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో జాలీ పేరుతో నిర్వహించినటువంటి పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని వేడుకగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే అత్యుత్తమ విద్య అందించాలనే లక్ష్యంతో పాఠశాలను స్థాపించి అనతి కాలంలోనే తల్లిదండ్రుల అభిమానాన్ని చురగొని అత్యుత్తమ విద్యను అందిస్తూ సమాజంలో మార్గదర్శకంగా నిలుస్తున్నామని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు.కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా విచ్చేసినటువంటి కరీంనగర్ జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ పమెల సత్పతి, పాఠశాల విద్యా విధానాన్ని ప్రశంసిస్తూ రానున్న రోజుల్లో మరిన్ని అద్భుత విజయాలు విద్యార్థులచే సాధింపచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరింప చేశాయి వార్షిక ప్రణాళికలో భాగంగా అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ

## 4 ఖర్జూరాలను తింటే..
# లాభాలెన్నో..



ఖర్జూరాలు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. ఇవి ఎడారుల్లో పెరిగే మొక్కలు కనుక ఇతర దేశాల్లో పండించిన ఖర్జూరాలను మనం దిగుమతి చేసుకుని తింటుంటాం. ఖర్జూరాలలోనూ ఈత చెట్టు కాయల మాదిరిగా విత్తనాలు ఉంటాయి. ఖర్జూరాలు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. ఇవి ఎడారుల్లో పెరిగే మొక్కలు కనుక ఇతర దేశాల్లో పండించిన ఖర్జూరాలను మనం దిగుమతి చేసుకుని తింటుంటాం. ఖర్జూరాలలోనూ ఈత చెట్టు కాయల మాదిరిగా విత్తనాలు ఉంటాయి. టేస్ట్ కూడా ఈత కాయలను తిన్నట్లుగానే ఉంటుంది. ఖర్జూరాల్లో అనేక గ్రేడ్‌లు ఉన్న ఖర్జూరాలు కూడా ఉంటాయి. వాటి గ్రేడ్‌ను బట్టి ధర మారుతుంది. అయితే ఖర్జూరాలను రోజూ తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. వీటిల్లో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. ఖర్జూరాలను ఆహారంలో భాగం చేసుకుంటే శక్తి లభిస్తుంది. ఉదయం పూట వీటిని తింటే ఎంతో మేలు జరుగుతుంది.

**పోషకాలు అధికం..**

రాత్రంతా నీటిలో నానబెట్టిన ఖర్జూరాలు నాలుగింటిని ఉదయం బ్రేక్ ఫాస్ట్‌లో భాగంగా తినాలి. ఖర్జూరాలను ఉదయం తింటే శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. రోజంతా ఉత్సాహంగా, యాక్టివ్‌గా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. ఎంత పనిచేసినా నీరసం, అలసట అనేవి ఉండవు. ఖర్జూరాల్లో అనేక పోషకాలు ఉంటాయి. 100 గ్రాముల ఖర్జూరాలను తింటే సుమారుగా 1180 క్యాలరీల శక్తి లభిస్తుంది. కనుక రోజంతా చురుగ్గా పనిచేస్తారు. శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. 100 గ్రాముల ఖర్జూరాలను తింటే 75 గ్రాముల పిండి పదార్థాలు, 63 గ్రాముల సహజసిద్ధమైన చక్కెరలు, ఫైబర్ 8 గ్రాములు, కొవ్వులు 0.4 గ్రాములు, ప్రోటీన్లు 2.5 గ్రాములు, నీరు 21 గ్రాములు, విటమిన్ సి 0.4 మిల్లీగ్రాములు లభిస్తాయి.

**జీర్ణ సమస్యలకు చెక్..**


ఖర్జూరా చెట్లకు చెందిన లేత ఆకులను కొందరు కూరగా కూడా వండుకుని తింటారు. ఖర్జూరాలను రాత్రంతా నీటిలో నానబెట్టి మరుసటి రోజు ఉదయం వీటిని తింటే జీర్ణ సమస్యలు ఉండవు. మలబద్దకం ఉన్నవారికి ఖర్జూరాలు చక్కని ఔషధంగా పనిచేస్తాయి. ఖర్జూరాలను తినడం వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అజీర్తి ఉండదు. తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. ఖర్జూరాలను తరచూ తింటుంటే పెద్ద పేగుల్లో ఉండే అల్సర్లు నయమవుతాయి. మలం కదలిక సరిగ్గా ఉంటుంది. క్యాన్సర్ రాకుండా రక్షిస్తాయి. గొంతు నొప్పి, గొంతులో మంట, గొంతులో ఉండడం వంటి సమస్యలు ఉన్నవారు తింటుంటే ఫలితం ఉంటుంది.

**మూత్రాశయ సమస్యలకు..**

ఖర్జూరాలను ఆహారంలో భాగం చేసుకుంటే జలుబు, దగ్గు, అధిక కఫం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. విరేచనాలు అయిన వారు ఖర్జూరాలను తింటుంటే ఫలితం ఉంటుంది. మూత్రాశయ సమస్యలను తగ్గించేందుకు కూడా ఖర్జూరాలను తినవచ్చు. వీటిని తింటే మూత్రం సాఫీగా జారీ అవుతుంది. మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ఖర్జూరాల్లో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. కనుక వీటిని రోజూ తింటే రోగ నిరోధక వ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. ఇలా ఖర్జూరాలను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. దయాబెటిస్ ఉన్నవారు షుగర్ కంట్రోల్‌లో ఉంటే డాక్టర్ సూచన మేరకు వీటిని తినవచ్చు.

## బ్లూబెర్రీలను తినండి..
# ఆరోగ్యంగా ఉండండి..!

నినాదం అవని 10



మనకు తినేందుకు ఆరోగ్యకరమైన ఆహారాలు ఎన్నో అందుబాటులో ఉన్నాయి. కానీ చాలా మంది అనారోగ్యాలను కలిగించే ఆహారాలనే తింటున్నారు. వీటితో రోగాలను కొని తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా సాయంత్రం సమయంలో చాలా మంది స్నాక్స్ పేరిట చిరుతిళ్లను, బేకరీ ఆహారాలను, నూనె పదార్థాలను అధికంగా తింటుంటారు. ఇలా ఎప్పుడో ఒకసారి తింటే ఫర్లేదు. కానీ కొందరికి మాత్రం రోజూ సాయంత్రం సమయంలో ఆయా ఆహారాలు ఉండాల్సిందే. ఇవన్నీ బరువును అధికంగా పెంచుతాయి. కొవ్వు పెరిగేలా చేస్తాయి. దీంతో డయాబెటిస్ వస్తుంది. దీర్ఘకాలంలో లివర్‌లో కొవ్వు కూడా పెరుగుతుంది. ఫ్యాటీ లివర్ సమస్య రావడంతోపాటు గుండె పోటు కూడా వస్తుంది. కనుక సాయంత్రం సమయంలో ఆరోగ్యకరమైన ఆహారాలను తినాలి. ఈ జాబితా గురించి చెబితే బ్లూ బెర్రీలు ముందు వరుసలో నిలుస్తాయని చెప్పవచ్చు.

**అధిక బరువు తగ్గుతారు..**

బ్లూ బెర్రీలు మనకు అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. ఈ పండ్లు మనకు ఎక్కువగా సూపర్ మార్కెట్లతోపాటు పండ్ల దుకాణాల్లోనూ కనిపిస్తుంటాయి. వీటిని డ్రై ఫ్రూట్స్‌గా మార్చి కూడా విక్రయిస్తున్నారు. అయితే బ్లూ బెర్రీలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. బ్లూ బెర్రీలను పోషకాలకు నెలవుగా చెబుతారు. వీటిల్లో ఫైబర్, విటమిన్ సి, మాంగనీస్ అధికంగా ఉంటాయి. క్యాలరీలు కూడా చాలా తక్కువగానే ఉంటాయి. ఒక కప్పు బ్లూ బెర్రీలను తింటే 80 క్యాలరీలు లభిస్తాయి. కనుక అధిక బరువు తగ్గాలనుకునే వారికి ఈ పండ్లు మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. ఈ పండ్లను తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. జంక్ ఫుడ్ జోలికి వెళ్లరు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది.


**కండరాల నొప్పులకు..**

బ్లూ బెర్రీలను తినడం వల్ల కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. శారీరక శ్రమ చేసేవారు, వ్యాయామం చేసేవారు పని ముగించాక బ్లూ బెర్రీలను తింటే కండరాలకు ప్రశాంతత లభిస్తుంది. కండరాలు యాక్టివ్‌గా మారుతాయి. దీంతో కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. మళ్లీ పని చేసేందుకు కావల్సిన శక్తి లభిస్తుంది. బ్లూ బెర్రీల్లో ఉండే మెగ్నిషియం కండరాల వాపులను తగ్గిస్తుంది. రాత్రి పూట నిద్రలో కాలి పిక్కలు పట్టుకుపోయే సమస్య ఉన్నవారు బ్లూబెర్రీలను తింటుంటే ఈ సమస్య నుంచి బయట పడవచ్చు. అలాగే ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ఇవి వాపులను తగ్గించడంతోపాటు ఆక్సీకరణ ఒత్తిడిని కంట్రోల్ చేస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె జబ్బుల వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**మెదడు పనితనానికి..**

బ్లూ బెర్రీలలో పాలిఫినాల్స్, ఆంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి మెదడు కణాలను ఆక్సీకరణ ఒత్తిడి నుంచి రక్షిస్తాయి. దీంతో మెదడు యాక్టివ్‌గా మారి చురుగ్గా పనిచేస్తుంది. వయస్సు మీద పడడం వల్ల వచ్చే మతిమరుపు సమస్య దూరమవుతుంది. బ్లూబెర్రీలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇవి వాపులను, ఒత్తిడిని తగ్గిస్తాయి. గుండె పోటు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. బ్లూబెర్రీలను తింటే కంటి ఆరోగ్యం సైతం మెరుగు పడుతుంది. ఈ పండ్లలో ఉండే యాంథో సయనిన్స్ కళ్లను రక్షిస్తాయి. కంటి చూపు పెరిగేలా చేస్తాయి.

# ఉల్లికాడలతో సూప్ తాగితే.. ఎన్నో ప్రయోజనాలు



ఉల్లికాడలు మనకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయి. కానీ వీటిని చాలా మంది అంతగా వాడరు. ఉల్లికాడలను కొందరు కూరల్లో వేస్తుంటారు. అయితే ఆరోగ్య ప్రయోజనాల విషయానికి వస్తే ఇవి అనేక లాభాలను అందిస్తాయి. ఉల్లికాడల్లో మన శరీరానికి ఉపయోగపడే అనేక పోషకాలు ఉంటాయి. ఉల్లికాడలను తరచూ ఆహారంలో భాగం చేసుకున్నా లేదా ఉల్లికాడలతో జ్యూస్ తయారు చేసి రోజూ 30 ఎంఎల్ మోతాదులో సేవిస్తున్నా ఎంతో ప్రయోజనం కలుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఉల్లికాడల్లో కెమోఫెరాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఒక ఫ్లేవనాయిడ్. రక్తనాళాలపై పడే ఒత్తిడిని తగ్గిస్తుంది. రక్తం సాఫీగా ప్రసారం అయ్యేట్లు చేస్తుంది. దీంతో హైబీపీ తగ్గుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తుంది.

**బీపీ నియంత్రణలో..**

ఉల్లికాడలను తరచూ తీసుకుంటే హైబీపీ నియంత్రణలో ఉంటుంది. వీటిల్లో క్యాల్షియం అధికంగా ఉంటుంది. కనుక వీటిని తరచూ తింటే ఎముకలు దృఢంగా మారి, ఆరోగ్యంగా ఉంటాయి. వయస్సు మీద పడడం వల్ల వచ్చే ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధులు రాకుండా చూస్తాయి. ఉల్లికాడల్లో ఉండే ఫోలేట్లు గుండె జబ్బులు రాకుండా రక్షిస్తాయి. ఉల్లికాడలను తరచూ తింటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాదు. ఉల్లికాడల్లో క్రోమియం అధికంగా ఉంటుంది. కాబట్టి తరచూ వీటిని తింటే షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. దయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. మధుమేహం ఉన్నవారికి ఉల్లికాడలు ఎంతో మేలు చేస్తాయి. రోజూ వీటి జ్యూస్‌ను సేవిస్తుంటే షుగర్‌ను అదుపులో ఉంచుకోవచ్చు.

**దగ్గు, జలుబు, జ్వరం తగ్గుతాయి..**

దగ్గు, జలుబు, జ్వరం వంటి అనారోగ్య సమస్యలు ఉన్నవారు ఉల్లికాడలతో తయారు చేసే సూప్‌ను తాగుతుంటే త్వరగా కోలుకుంటారు. ఆయా సమస్యల నుంచి సత్వరమే ఉపశమనం లభిస్తుంది. ఉల్లికాడల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. దీంతో గ్యాస్, అసిడిటీ, మలబద్దకం నుంచి బయట పడవచ్చు. మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను కూడా శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. ఉల్లికాడల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో రోగాల నుంచి శరీరానికి రక్షణ లభిస్తుంది. అలాగే ఉల్లికాడలను తినడం వల్ల పెద్ద పేగు క్యాన్సర్ రాదని సైంటిస్టుల పరిశోధనల్లో వెల్లడైంది.

**క్యాన్సర్ రానీయవు..**

ఉల్లికాడల్లో పెక్టిన్ అధికంగా ఉంటుంది. ఇది పెద్ద పేగు క్యాన్సర్ వచ్చే అవకాశాలను గణనీయంగా తగ్గిస్తుంది. కీళ్లనొప్పులు, ఉబ్బసం వంటి సమస్యలు ఉన్నవారు ఉల్లికాడలతో సూప్‌ను తయారు చేసి రోజూ తాగుతుంటే ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు. ఉల్లికాడల్లో క్వర్సెటిన్ అధికంగా ఉంటుంది. ఇది సహజసిద్ధమైన పెయిన్ కిల్లర్‌గా పనిచేస్తుంది. దీంతో కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. అలాగే అధికంగా బరువు ఉన్నవారు ఉల్లికాడలతో సూప్‌ను తయారు చేసి రోజూ తాగుతుంటే శరీరంలోని కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఇలా ఉల్లికాడలు మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి.

నినాదం మార్కెట్

NINADAM
MARKET

# ఏప్రిల్ 1 నుంచి యూపీఐ సేవలు బంద్..

**- కీలక నిర్ణయం తీసుకున్న ఎన్‌పీసీఐ**




2016లో నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తీసుకొచ్చిన యూపీఐ సేవలు అనతి కాలంలో ప్రజలను విపరీతంగా ఆకట్టుకున్నాయి. అయితే మంచి ఉన్న చోట చెడు కూడా ఉంటుందన్న చందాన యూపీఐ ఉపయోగించుకుని మోసాలు చేసే వారికి సంఖ్య కూడా రోజురోజుకూ పెరగడంతో యూజర్ల భద్రత కోసం ఎన్‌పీసీఐ ఎప్పటికప్పుడు కీలక నిర్ణయాలు తీసకుంటుంది. తాజాగా యూపీఐకు లింక్ చేసిన మొబైల్ నంబర్‌లు ఎక్కువ కాలం పాటు యాక్టివ్‌గా లేకుంటే వాటిని బ్యాంక్ ఖాతాల నుంచి తొలగిస్తామని నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఈ నిర్ణయం యూపీఐ సేవలపై గణనీయంగా ప్రభావితం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ నిర్ణయం ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానుంది. ఎన్‌పీసీఐ తాజా నిర్ణయంతో గూగుల్ పే, ఫోన్ పే, పేటీఎం వంటి యాప్‌ల ద్వారా యూపీఐ ఉపయోగించే వారికి ఇబ్బందులు ఎదురుకానున్నాయి. సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ఎన్‌పీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. ఇన్‌యాక్టివ్ మొబైల్ నంబర్లు బ్యాంకింగ్, యూపీఐ వ్యవస్థల్లో సాంకేతిక లోపాలను సృష్టించవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఒకవేళ టెలికం ప్రొవైడర్లు ఈ నంబర్లను వేరొకరికి తిరిగి కేటాయిస్తే మోసాలు జరిగే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం తన పౌరుల భద్రతను నిర్ధారించడంతో పాటు అలాంటి ప్రమాదాల నుంచి వారిని రక్షించడం ప్రాథమిక బాధ్యత అని అందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్‌పీసీఐ పేర్కొంది. ముఖ్యంగా యూపీఐ లావాదేవీలను సులభతరం చేయడానికి మీ బ్యాంక్ ఖాతాకు యాక్టివ్ మొబైల్ నంబర్‌ను లింక్ చేయడం చాలా ముఖ్యం. చెల్లింపుల సమయంలో ఈ నంబర్ కీలకమైన ఐడెంటిఫైయర్‌గా పనిచేస్తుంది. కాబట్టి యూజర్లు ఎప్పుడూ యాక్టివ్ నంబర్లను యూపీఐకు లింక్ చేసుకోవాలని సూచించింది. మీ బ్యాంక్ ఖాతాకు లింక్ చేయబడిన మొబైల్ నంబర్ యాక్టివ్‌గా లేకుంటే లేదా కొంతకాలంగా రీఛార్జ్ చేయకపోతే ఆ నంబర్ ఇప్పటికీ మీ పేరుతో యాక్టివ్‌గా ఉందో లేదో నిర్ధారించుకోవడానికి మీ టెలికం ప్రొవైడర్ ద్వారా తనిఖీ చేయడం చాలా ముఖ్యం. ఒకవేళ నెంబర్ ఇన్‌యాక్టివ్ స్టేటస్‌లో ఉంటే మీరు వెంటనే తిరిగి యాక్టివేట్ చేయాలి లేదా కొత్త మొబైల్ నంబర్‌తో మీ బ్యాంక్ ఖాతాను అప్‌డేట్ చేయాలి. ఇకపై ఎన్‌పీసీఐ ప్రతి వారం నిష్క్రియ మొబైల్ నంబర్ల రికార్డులను సవరించాలని బ్యాంకులు, యూపీఐ అప్లికేషన్‌ల ప్రొవైడర్లను ఆదేశించింది.

# పోస్టాఫీసు పథకాలతో రాబడి గ్యారెంటీ..

**- ఆ పథకంలో ఏకంగా 8.2 శాతం వడ్డీ**

భారతదేశంలో చాలా ఏళ్లుగా పోస్టాఫీసు పథకాలు ప్రజాదరణ పొందుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలను పొదుపు మార్గం వైపు తీసుకెళ్లడానికి ఈ పథకాలు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయి. నెలవారీ చందాలతో నడిచే ఈ పథకాలు గరిష్ట రాబడిని అందిస్తున్నాయి. పౌరుల వయస్సు ఆధారంగా అనేక పథకాలు అందుబాటులో ఉన్నాయి. ఈ నేపథ్యంలో పోస్టాఫీసు పథకాల్లో ఏయే పథకంలో ఎంత వడ్డీ వస్తుందో తెలుసుకుందాం. పోస్టాఫీస్ సాధారణ, సీనియర్ సిటిజన్లందరికీ అనేక పొదుపు పథకాలను అందిస్తుంది. సురక్షితమైన పెట్టుబడి ఎంపికలతో పాటు హామీ ఇచ్చే రాబడి కోసం చూస్తున్న పెట్టుబడిదారులు పోస్టాఫీస్ పథకాలను ఎంచుకోవచ్చు. కిసాన్ వికాస్ పత్ర (కేవీపీ), సుకన్య సమృద్ధి ఖాతా (ఎస్ఎస్ఏ), పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్) వంటి పథకాలు ప్రత్యేక రాబడిని అందిస్తున్నాయి. ఈ పథకాలకు వేర్వేరు పెట్టుబడి ప్రమాణాలు ఉన్నాయి. కనీస పెట్టుబడి అవసరం, వయస్సు, వ్యవధి వంటి పథకానికి అనుగుణంగా మారుతూ ఉంటాయి.

**మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్**

పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ అనేది మీరు ఒకేసారి పెట్టుబడి పెట్టాల్సిన పొదుపు పథకం. ఈ పథకంలో సంవత్సరానికి 7.40 శాతం వడ్డీ రేటును పొందవచ్చు. మీరు కేవలం రూ. 100తో మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ ఖాతాను తెరవచ్చు. ఒక ఖాతాలో గరిష్టంగా రూ. 9 లక్షలు, ఉమ్మడి ఖాతాలో రూ.15 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు.

**కిసాన్ వికాస్ పత్ర**

కిసాన్ వికాస్ పత్ర సంవత్సరానికి 7.5 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. ఇందులో కనీస పెట్టుబడి రూ. 1,000గా ఉంది. అలాగే ఈ స్కీమ్‌కు గరిష్ట పరిమితి లేదు.

**సుకన్య సమృద్ధి యోజన**

సుకన్య సమృద్ధి యోజన అనేది బాలికల ప్రత్యేక పథకం. ఈ పథకం కింద, ఒక బాలిక తల్లిదండ్రులు లేదా చట్టపరమైన సంరక్షకులు సంవత్సరానికి గరిష్టంగా రూ. 1.50 లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చు. ఈ పథకంలో 8.2 శాతం వడ్డీ రేటును పొందవచ్చు.

**సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్**

సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ పథకంలో కూడా 8.2 శాతం వడ్డీ రేటును అందిస్తున్నారు. ఈ ఖాతాలో కూడా ఒకే డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఈ ఖాతాలో డిపాజిట్ చేయడానికి గరిష్ట పరిమితి రూ. 30 లక్షలు.




**నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్**

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ (ఎన్ఎస్‌సీ) వార్షికంగా చక్రవడ్డీతో కలిపి 7.7 శాతం వడ్డీని అందిస్తుంది. అయితే ఈ స్కీమ్‌లో కనీసం రూ. 1,000 పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. అయితే పెట్టుబడిపై గరిష్ట పరిమితి లేదు.

**రికరింగ్ డిపాజిట్**

పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ స్కీమ్ కింద మీరు సంవత్సరానికి 6.7 శాతం వడ్డీని పొందవచ్చు. కనీసం రూ. 100 డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. అయితే ఈ స్కీమ్‌లో గరిష్ట పెట్టుబడి పరిమితి లేదు.

**పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్)**

ఈ పథకంలో ఓ ఆర్థిక సంవత్సరంలో కనీస డిపాజిట్ రూ. 500 నుంచి రూ. 1.5 లక్షల వరకు చేయాల్సి ఉంటుంది. ఈ పథకంలో సంవత్సరానికి 7.1 శాతం వడ్డీ రేటును పొందవచ్చు. అలాగే పీపీఎఫ్‌పై సంపాదించే వడ్డీకి పన్ను ఉండదు. అయితే ఈ స్కీమ్ లాక్-ఇన్ వ్యవధి 15 సంవత్సరాలుగా ఉంది.

**పోస్ట్ ఆఫీస్ సేవింగ్స్ ఖాతా**

పోస్టాఫీస్ సేవింగ్స్ ఖాతా వ్యక్తిగత/ఉమ్మడి ఖాతాలపై సంవత్సరానికి 4 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. ఈ ఖాతాను ప్రారంభించడానికి అవసరమైన కనీస మొత్తం రూ. 500గా ఉంటుంది.




## ఇకపై బ్యాంకులు వారానికి
# ఐదు రోజులే పని చేస్తాయా

భారతదేశంలో బ్యాంకింగ్ రంగ ఉద్యోగులు ఏళ్లుగా డిమాండ్ చేస్తున్న వారానికి ఐదు రోజుల పని డిమాండ్ త్వరలోనే నెరవేరే అవకాశం ఉందని బ్యాంకింగ్ రంగ నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని చెబుతున్నారు. ఒకవేళ నిజంగా ఈ నిర్ణయం అమల్లోకి వస్తే బ్యాంకింగ్ రంగంలో ఎలాంటి మార్పులు చోటు చేసుకోవచ్చో? ఓ సారి చూద్దాం. వారానికి ఐదు రోజుల పని విధానాన్ని బ్యాంకు ఉద్యోగ సంఘాలు ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నాయి. ప్రస్తుతం నెలలో అన్ని ఆదివారాలతో పాటు ప్రతి రెండో శనివారం, నాలుగో శనివారం బ్యాంకులను సెలవులు ఇస్తున్నారు. వారానికి ఐదు రోజుల పని విధానాన్ని బ్యాంకు ఉద్యోగ సంఘాలు ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నాయి. ప్రస్తుతం నెలలో అన్ని ఆదివారాలతో పాటు ప్రతి రెండో శనివారం, నాలుగో శనివారం బ్యాంకులను సెలవులు ఇస్తున్నారు. ప్రస్తుతం బ్యాంకులు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నగదు లావాదేవీలతో ఇతర సేవలను పొందేందుకు ఓపెన్ చేసి ఉంటున్నాయి. అయితే ఈ విధానం వల్ల ఇతర ఉద్యోగులకు బ్యాంకు సేవలను పొందడం కష్టంగా ఉంటుంది. ముఖ్యంగా ఇతర శాఖల ఉద్యోగులతో పాటు రోజు వారీ పనులకు వెళ్లే ప్రజలు సైతం బ్యాంకు సేవలను వినియోగించుకోవాలంటే కచ్చితంగా సెలవు పెట్టాల్సి వస్తుందని, సాయంత్రం నాలుగు గంటల తర్వాత కూడా బ్యాంకులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. బ్యాంకింగ్ ఉద్యోగుల ప్రతిపాదనలతో పాటు సామాన్యుల డిమాండ్ మేరకు కేంద్రం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోనుంది. బ్యాంకులకు ప్రతి శని, ఆదివారాల్లో సెలవు ఇవ్వనుంది. వారానికి ఐదు రోజుల పని విధానం ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానుందని నిపుణులు చెబుతున్నారు. ఒకవేళ ఈ విధానం అమల్లోకి వస్తే సాయంత్రం నాలుగు గంటల తర్వాత బ్యాంకులు పని చేయనున్నాయి.

## డబ్బు విషయంలో ఈ షార్ట్‌కట్స్
# మిమ్మల్ని ముంచేస్తాయి

**-అధిక ఖర్చులు ఇలా తగ్గించుకోండి..**

మీరు మీ డబ్బును సరైన విధంగా ఖర్చు చేయడం నేర్చుకోవాలి. కోరికలు అవసరాల మధ్య తేడాను గుర్తించడం వంటి సాధారణ విషయాలు మీరు దేనికి ఖర్చు చేయాలో దేనిని నివారించాలో వాయిదా వేయాలో గుర్తించడంలో సహాయపడతాయి. పొదుపుగా ఉండటం అంటే చిన్న చిన్న సంతోషాలను త్యాగం చేయాల్సిన అవసరం లేదు. కానీ స్పృహతో ఖర్చు చేయాలి. ఏం కొంటున్నాం, ఎందుకు కొంటున్నాం అనే విషయాలపై మీకు స్పష్టత ఉండాలి. అప్పుడే అనవసరమైన ఖర్చులను నివారించడం



సాధ్యమవుతుంది. దీని ద్వారా మీ డబ్బు విలువ పెరుగుతుంది. డబ్బు విషయంలో ఈ విషయాలు మరువద్దు. ఆర్థిక అంశాల్లో మనకు తెలియకుండానే చేసే కొన్ని తప్పులివి..

ఖర్చులను ట్రాక్ చేయకపోవడం: ఇది అధిక ఖర్చుకు దారితీస్తుంది ఆర్థిక విషయాలపై మనకు కంట్రోల్ లేకుండా చేస్తుంది. ఆదాయానికి మించి జీవించడం: జీవనశైలి అవసరాల కారణంగా అప్పులు పేరుకుపోవడానికి దారితీస్తుంది.

పెట్టుబడితో సంపద పెరుగుతుంది

పొదుపు మాత్రమే తగినంత సంపదను సృష్టించలేకపోవచ్చు. సరైన పెట్టుబడి కూడా మిమ్మల్ని ధనవంతులను చేయొచ్చు. సంపదను ఉత్పత్తి చేయడానికి డబ్బును రెట్టింపు చేస్తూ ఉండటం చాలా ముఖ్యం. విద్యార్థులకు మాత్రమే కాకుండా ఏ వ్యక్తికైనా డబ్బును పొదుపు చేసుకోవడానికి ఇవి కొన్ని సురక్షితమైన ఎంపికలు..

## హిందీ పరీక్షకు 99.87 శాతం హాజరు

### -జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి



**పెద్దపల్లి,మార్చి22(నినాదం న్యూస్):** జిల్లాలో జరిగే 10వ తరగతీ హిందీ పరీక్షకు 99.87 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శని వారం ఒక ప్రకటనలో తెలిపారు. హిందీ పరీక్షకు 7383 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7374 మంది గైర్హజరయ్యారని తెలిపారు.పరీక్షలు సజావుగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అకాల వర్షం....అపార నష్టం

### -పంటలను పరిశీలించిన బిజెపి నాయకులు



**పెద్దపల్లి, మార్చి22 (నినాదం న్యూస్):** జిల్లాలో అకాల వర్షానికి మండలంలో రైతుల వరి,మొక్కజొన్న పంటలు భారీగా నష్టపోయాయని బీజేపీ నాయకులు వా పోయారు. దానిలో భాగంగా పెద్దపల్లి నియోజక వర్గంలోని పలు మండలంలోని పంటలు నేల రాలాయని అన్నారు.మండల అధ్యక్షులు వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో పంటలను శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ,గురువారం కురిసిన అకాల వర్షం కారణంగా మొక్క జొన్న వరి పంటలు తీవ్రంగా దెబ్బ తిన్నాయని,వెంటనే ప్రభుత్వ అధికారులు అన్ని గ్రామాలలో పర్యటించి పంటనష్టం జరిగిన రైతులకు న్యాయం చేయాలని, నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత తెరాసా ప్రభుత్వం మోసం చేసినట్టుగా రైతులను ఈ ప్రభుత్వం కూడా పరిహారం ఇవ్వకుండా మోసం చేసినట్లయితే రైతుల పక్షాణ బీజేపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాజీ మండలాధ్యక్షుడు మేకల శ్రీనివాస్ యాదవ్,మాజీ కౌన్సిలర్ రాజమహంత కృష్ణ,ఒల్లే తిరుపతి, ముంజ రాజేంద్రప్రసాద్,సతీష్,ఉమేష్, గాండ్ల రాజేష్ పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ



**8ఇంక్లైన్ కాలనీ, మార్చి 22, నినాదం న్యూస్:** స్థానిక 8వ కాలనీ లోని సింగరేణి ఉన్నత పాఠశాల, సెక్టార్ -3 నందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త కార్యక్రమాలైన నేషనల్ ప్రోగ్రాం ఫర్ కంట్రోల్ బ్లైండ్ నెస్/రాష్ట్రీయ బాలల స్వస్థత కార్యక్రమంలో భాగంగా 5 నుండి 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు కంటి వైద్య నిపుణులచే పరీక్షలు నిర్వహించారు. అలాగే విద్యార్థులకు దృష్టి లోపం నకు గల కారణాలు, చిన్న వయస్సులో గుర్తించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార నియమాలు వివరించారు. అలాగే దృష్టిలోపం ఉన్న విద్యార్థులను గుర్తించి వారికి "కంటి అద్దాల పంపిణి " చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వ్యవసాయ ట్రాలీ ఆటో బోల్తా

### -కూలీలకు గాయాలు ముగ్గురు పరిస్థితి విషమం



**మంథని మార్చి 22 (నినాదం న్యూస్ ):** మంథని మండలంలోని నాగేపల్లి క్రాస్ వద్ద రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. శనివారం ఉదయం వ్యవ సాయ కూలీలతో వెళ్తున్న టాటా ఏస్ ట్రాలీ అదుపు తప్పి బోల్తాపడి 16 మంది కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానికుల సహాయంతో పోలీసులు మంథనిలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. గాయపడినవారిలో ముగ్గు రి పరిస్థితి విషమంగా ఉందని తెలిసింది.మంథని మండలంలోని బట్టుపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీలు మల్లా రంలో మిర్చి ఏరేందుకు టాటా ఏస్ వాహనంలో బయలు దేరారు. ఈ క్రమంలో మంథని- కాటారం ప్రధాన రహదారిపై నాగేపల్లి క్రాస్ రోడ్డు వద్ద ట్రాలీ స్టీరింగ్ రాడ్డు ఉడిపోవడంతో అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో అందులో ప్రయాణి స్తున్న 16 మంది కూలీలకు తీవ్రంగా గాయాలయ్యాయి. వారిలో బొందల కిష్టమ్మ, అప్పల శైలజ, అప్పల వనిత పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించారు. మిగిలిన వారిని పెద్దపల్లి, గోదావరి ఖని ప్రభుత్వ హాస్పిటల్లకు తరలించారు. విషయం తెలుసుకున్న గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ మంథని ప్రభుత్వాసుపత్రి చేరుకొని క్షతగాత్రులను హుటాహుటిన వరంగల్ ఎంజీఎం కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అడ్మిషన్ల కోసం అధ్యాపకుల ప్రచారం



**మంథని టౌన్ మార్చి 22 (నినాదం న్యూస్) :** మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కోట ఉష సూచన మేరకు కళాశాలలో అడ్మిషన్లు పెంచే లక్ష్యంగా అధ్యాపకుల బృందం శనివారం పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద అడ్మిషన్ల కొరకై విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరండి అంటూ పరీక్ష కేంద్రాల వద్ద కళాశాలలోని సౌకర్యాలను వివరిస్తూ విద్యార్థులకు కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే అధ్యాపకులు కళాశాలలోని గ్రూపుల వివరాలతో పాటు ఎస్సీ, ఎస్టీ ,బీసీ ,మైనార్టీ విద్యార్థులకు ఉపకార వేతన అవకాశాలు ఉన్నాయని వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని విద్యార్థులకు తెలిపారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన అన్నదాతను ఆదుకోవాలి

- ఎకరాకు 50 వేల నష్టపరిహారం చెల్లించాలి
- బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి



**సుల్తానాబాద్, మార్చి 22(నినాదం న్యూస్):** శుక్రవారం సాయంత్రం ఈదురు గాలులతో కురిసి న అకాల వర్షానికి నష్టపోయి న అన్నదాతకు ఎక రాకు 50 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శని వారం పెద్దపల్లి జిల్లా జూలపల్లి,ఎలిగేడు మండలాలలో నిన్న రా త్రి కురిసిన వడగళ్ల వానతో నష్ట పోయిన అన్నదా తలు పరామర్శించడానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి,నాయకులు అమరగాని ప్రదీప్ కుమార్, కడారి అశోక్ రావు తదితరులతో కలిసి పలు గ్రామాల్లో సందర్శించా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఆరుగా లం కష్టించి పండించిన పంట వర్షానికి నేల పాలైన అన్నదాతను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మాది రైతు ప్రభుత్వం అని గొప్పలు చె ప్పుకోవడం కాదు,నష్టపోయిన అన్నదాతను ఆదు కుని ప్రభుత్వం తన చిత్తశుద్ధినిరూపించుకోవాల ని డిమాండ్ చేశారు.ఆయనతోపాటు జూలపల్లి, ఎలిగేడు మండల బిజెపి శ్రేణులు గర్రెపల్లి నారా యణ స్వామి, బత్తిని శ్రీనివాస్ గౌడ్, రంజిత్ రెడ్డి, రమేష్, తిరుపతి, దామోదర్ రావు, మ హేందర్ యాదవ్, ఎల్లంకి రాజు, కొప్పుల మహేష్, పెంట లచ్చన్న, కొమ్మ ఐలయ్య, తీగల అశోక్ గౌడ్, దొడ్ల రాజయ్య, పెద్దోళ్ల ఐలయ్య, దాడి రవీందర్ పాల్గొఆన్నరు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

- భవన నిర్మాణ పునులకు వివేక్ వెంకట స్వామి భూమి పూజ





**చెన్నూర్ మార్చి 22 (నినాదం న్యూస్):** : రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. శనివారం నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మందమర్రి నేతాజీ నగర్ లో 20 లక్షల 15 ఫైనాన్స్ కమీషన్ నిధులతో చేపట్టిన హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు.మందమర్రిలో రెండు కోట్ల రూపాయల నిధులతో సైడ్ డ్రైనేజ్ నిర్మాణం చేపట్టారు.గతం లో సైడ్ డ్రైనేజ్ లేకపోవడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడ్డారు.. దుర్వాసన దోమలు వెదజల్లడంతో రోగాల బారిన పడ్డారు గత ప్రభుత్వంలో సైడ్ డ్రైనేజ్ లు ఎక్కడ కూడా కనిపించలేదు.. అడ్డదిడ్డంగా అభివృద్ధి పనులు చేపట్టారు.సైడ్ డ్రైనేజ్ నిర్మించాకే సీసీ రోడ్లు వేస్తున్నామని పేర్కొన్నారు.మందమర్రిలో అత్యాధునిక సౌకర్యాలతో స్మశాన వాటిక నిర్మిస్తాం నిధులతో చెన్నూరు నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా 30 కోట్లతో త్రాగు నీరు అందించేందుకు అమృత్ స్కీమ్ పథకాన్ని ప్రారంభించాం మరో ఆరు నెలల్లో ఇంటింటికి త్రాగు నీరు అందిస్తాం జైపూర్ మండలానికి ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి రెండు టీఎంసీల సాగునీరు అందించాలని ఇరిగేషన్ మినిస్టర్ మొత్తం కుమార్ రెడ్డిని కోరడం జరిగింది.

సింగరేణిలో స్థానికులకే ఉద్యోగులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరాను..మందమర్రిలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేశాం జైపూర్ పవర్ ప్లాంట్ సామర్థ్యం 800 మెగావాట్స్ పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి నీ కోరాను త్వరలో సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి పనులు ప్రారంభిస్తాం.సింగరేణిలో కొత్త గనుల అంశం పై సీఎం రేవంత్ రెడ్డి, సింగరేణి అధికారుల తో చర్చించి కొత్త గనులను ప్రారంభించేందుకు ప్రణాళికలు రూపొందిస్తాం.

## అక్రమ అరెస్టులపై సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

### సిఐటియు జిల్లా కార్యదర్శి ముత్యంరావు




**సుల్తానాబాద్, మార్చి 22(నినాదం న్యూస్):** అక్రమఅరెస్టులనువ్యతిరేకిస్తూసుల్తానాబాద్ మం డల కేంద్రంలో శనివారం సిఐటియు ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ,అక్రమ అరెస్టుల ను ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలపా లని సిఐటియు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సుల్తానాబాద్ లో నిరసన తెలిపామన్నారు.ప్రజా పాలన పేరుతో పర్మిషన్ ఇస్తూ, అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసి తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే రోజుల్లో కార్మికవర్గం పెద్ద ఎత్తున ఉద్య మిస్తుందని, దానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వ హించాలని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ తాండ్ర అం జయ్య, వివిధ సంఘాల నాయకులు మాతంగి రా జమల్లు,నోండ్ల బ్రహ్మచారి,పూసాల సంపత్,బం డారి స్వామి,మొండయ్య, బండారి తిరుపతి, వీర గోని కిరణ్,సతీష్, శ్రీనివాస్, పర్వతాలు,నారాయ ణ, లక్ష్మి రాజాం,ప్రణయ్,రాజు,రాజేష్, విలాస్, దు ర్గ మహేందర్, ప్రభాకర్, సంపత్, కుమార్, ప్రేమ్, రవి,మనోహర్,మల్లేష్, వేణు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ నీటిని పొదుపు చేయాలి




**మంథని మార్చి 22 (నినాదం న్యూస్):** ప్రతి ఒక్కరూ నీటిని పొదుపు చేయాలని వెలుగు రేఖ ఎన్జీవో సీఈవో బి. రజిత అన్నారు. శనివారం మంథని మండలంలోని బట్టుపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ సహకారంతో వెలుగు రేఖ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో రైతు సభను ఏర్పాటు చేశారు. గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ వారు ఆడియో విజువల్ ప్రొజెక్టర్ ద్వారా రైతులకు భూగర్భ జల సంరక్షణ పద్ధతులను తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూగర్భ జలాలను ఏ విధంగా పంటలకు వినియోగించుకోవాలో సూచించారు. జల సంరక్షణ ప్రతి ఒక్క పౌరుని బాధ్యత అని ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు తవ్వుకోవాలని నీటిని వృధా చేయకూడదని వృధా అయ్యే నీటిని ఇంటి పక్కన కూరగాయల సాగు చేయవచ్చన్నారు.వాన నీటిని గరిష్టంగా భూమిలోకి ఇంకేటట్లు చిన్నచిన్న నిర్మాణాలు చేపట్టాలన్నారు. చేనులో అడ్డంగా మట్టి కట్టలుకట్టి రాతి కట్టలు కట్టి నీటిని భూమిలోకి ఇంకేటట్లు నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో రిసోర్స్ పర్సన్ లక్ష్మీరాజ్యం గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ లావణ్య, హైడ్రాలజిస్ట్ వేణు, జియాలజిస్ట్ సుజాత,మాజీ గ్రామ సర్పంచ్ లక్ష్మణ్, కరోబార్ మల్లేష్ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య



**పెద్దపల్లి రూరల్ మార్చి 22(నినాదం న్యూస్):** తెలుకుంట గ్రామానికి చెందిన మేకల పద్మ 48 సం,అను ఆమెకు ఒక కొడుకు,కూతురు సంతానం కలరు.కూతురుకి వివాహం అయి అత్తవారింటి వద్ద ఉంటుంది. మృతురాలి భర్త తిరుపతి గత 13 సంవత్సరాల క్రితం బ్రతుకుతెరువు కోసం మలేషియా కు వెళ్లి 11 నెలల క్రితం ఇండియాకు తిరిగి వచ్చినాడు. తిరుపతికి నెల రోజుల నుండి విపరీతమైన జ్వరం వచ్చి తగ్గకపోవడంతో,చికిత్స నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి అక్కడి నుండి కరీంనగర్లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చూపించుకోగా టీబి ఉన్నట్లు డాక్టర్లు నిర్ధారించచారు. తిరుపతికి రక్త పరీక్షలు కూడా చేయించుకోవాలని డాక్టర్లు సూచించగా అందుకు నిరాకరించారు. అతని భార్య పద్మ పలుమార్లు చెప్పిన వినకపోవడంతో,మానసికంగా కుమిలిపోయి జీవితంపై విరక్తి చెంది తన భర్త టెస్టులకు నిరాకరిస్తున్నాడని, చెంది తేదీ 21.03.2025 రోజున సాయంత్రం 5 గం,సమయంలో పురుగుల మందు త్రాగి ఇంట్లోని వాసానికి చీర తో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని మృతురాలు భర్త తిరుపతి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జూలపల్లి ఎస్సై సి. హెచ్, సనత్ కుమార్ తెలిపారు.

## గాయత్రి కళాశాలలో ప్రపంచ జల దినోత్సవం




**పెద్దపల్లి,మార్చి22(నినాదం న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పాల్గొని ముందుగా విద్యార్థులకు వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీలు నిర్వహించారు.ఈ వ్యాసరచన పోటీలలో స్వర్ణలత బీకాం ఫస్టియర్ ప్రథమ,సహస్ర బీటీబీసీ ఫైనల్ ఇయర్ ద్వితీయ,ఎం.రాణి బి జెడ్ సి తృతీయ బహుమతులు గెలుపొందారు.ఉపన్యాస పోటీలలో కే.మంగ బీకాం సీఏ ఫైనల్ ఇయర్ ప్రథమ బహుమతి గెలుపొందడం జరిగింది.గెలుపొందారు. విద్యార్థులకు ప్రిన్సిపాల్ జే.రవీందర్ బహుమతి ప్రధానం చేశారు.ప్రకృతి వనరులు కాపాడుకునే అంశాలు,నీటిని ఏ విధంగా పరిరక్షించుకోవాలో,నీటిని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలని, బావులు,నదుల పరిరక్షణ గూర్చి వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు,నెహ్రూ యువ కేంద్ర వాలంటరీ రేషవేణి మహేష్ పాల్గొన్నారు.

## పది ఏండ్లలోకాని అభివృద్ధి 15 నెలల్లోనే జరిగింది

- రూ. 2000 కోట్లతో మంథని అభివృద్ధికి శ్రీకారం
- మంథని లో ప్రెస్ క్లబ్ లకు రాజకీయ రంగు పులిమింది పుట్ట మదే
- సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మంథని టౌన్ మార్చి 22 (నినాదం న్యూస్)** మంథని నియోజకవర్గంలో పది ఏళ్లలో కాని అభివృద్ధి 15 నెలల్లోనే చేసి చూపించామని, దానికి సంబంధించిన ఆధారాలను కూడా చూపిస్తామని మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మదూకర్ కు కాంగ్రెస్ నాయకులు సవాల్ విసిరారు. మంథని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐలి ప్రసాద్, మంథని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పెండ్రి రమాదేవి, ప్రచార కమిటీ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, ఎస్సీసెల్ ల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శులు జనగామ నరసింహారావు, కుడుదుల వెంకన్న మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ ఒక నియోజకవర్గానికి సంబంధించింది కాదని, ఐదు ఏండ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన పుట్ట మదూకర్ కు తెలియ కపోవడం సిగ్గుచేటు అన్నారు. అవగాహన లేని ఆలోచనలు వచ్చిన వెంటనే అదే పనిగా మంత్రి శ్రీధర్ బాబు పై అసత్య ఆరోపణలు చేస్తు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పదవ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించాలి



**చెన్నూర్ మార్చి 22 ( నినాదం న్యూస్ ):** పదవ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించాలని జైపూర్ తాసిల్దార్ వనజా రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని ఏసీపీ వెంకటేశ్వర్లతో కలిసి తాసిల్దార్ వనజ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గదులలో గాలి వసతికి ఫ్యాన్లు, తాగు నీరు ఏర్పాటు పై నిర్వాహకులు శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. ఈ సందర్భంగా పలు విషయాలనునిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రం వద్ద భద్రత ఏర్పాట్లను గమనించారు.


## విద్యుత్ ఘాతంతో పశువు మృతి



**చెన్నూర్ మార్చి 22 ( నినాదం న్యూస్ ):** విద్యుత్ ఘాతుకంతో పశువు మృతి చెందిన సంఘటన జైపూర్ మండల పరిధిలోని కుందారం గ్రామంలో చోటుచేసుకుంది.స్థానికుల కథనం ప్రకారం శుక్రవారం సాయంత్రం వడగళ్ల వానతో గాలిదుమారానికి స్థానిక గ్రామంలోని ఎలుకటూరి వెంకటి ఇంటి సమీపంలో విద్యుత్తు తీగ తెగిపడింది ఆ తీగ తగిలి ఎద్దు అక్కడికక్కడే మృతి చెందింది జీవన ఉపాధికు ఉన్న పశువు మృతి చెందడంతో పశువు యజమాని మల్లేష్ గత కొన్ని ఏళ్లుగా నడుము నొప్పితో తీవ్రంగా బాధపడుతున్నానని అంతలోనే ఆసరాగా ఉన్న పశువు మృతి తో తనకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు సంబంధిత అధికారులు నష్టపరిహారం చెల్లించి తనను ఆదుకోవాలని వేడుకొన్నారు.

## విజ్ఞానశాస్త్రం పై అవగాహన

### -ఇండియా డైరెక్టర్ రఘునందన్ రావు




పూర్వీకులకు కొన్నివేల సంవత్సరాల క్రితమే విజ్ఞాన శాస్త్రం పై అవగాహన కలిగి ఉన్నారని ప్లానిటరీ సొసైటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ రఘునందన్ రావు అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హై స్కూల్ విద్యార్థులు, ప్రిన్సిపాల్ అబ్దుల్ ముబీన్ తో కలిసి నారాయణపేట జిల్లా ముడుమూరు గ్రామంలో ఉన్న చారిత్రాత్మకమైన నిలువురాళ్ళను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే ఈ నిలువురాళ్ళను ప్రపంచ వారసత్వ గుర్తింపు దక్కుతుందని చెప్పారు. పాఠశాల విద్యార్థులకు వీటిపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. సోలార్ సిస్టం, అంతరిక్ష కేంద్రం, స్పేస్ లో ఆస్ట్రో నాట్ల జీవన విధానం, సునీత విలియమ్స్ చేపట్టిన అంతరిక్ష యానం గురించి మాట్లాడారు. విద్యార్థుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఆర్థిక సాయం

**డోర్నకల్/మరిపెడ మార్చ్ 22(నినాదం న్యూస్)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామపంచాయతీలో బత్తెం శ్రీను కరెంట్ షాక్ తో మృతి చెందారు..2019-2020 టెన్త్ క్లాస్ బ్యాచ్ స్నేహితులు 20వేల రూపాయలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది... భవిష్యత్తులోనూ కూడా ఆర్థికంగా ఆదుకుంటామని,ఎల్లప్పుడు కుటుంబానికి అండదండగా నిలబడతమన్నారు..

నినాదం
నిఖార్సైన జర్నలిజం

ఆదివారం, తెలంగాణ
23 మార్చి 2025
www.ninadam.co.in

NINADAM CINEMA

వేణు స్వామి.. పెద్దగా పరిచయం చేయాల్సిన పనిలేని పేరు ఇది. సినిమా సెలబ్రెటీల జాతకాలు చెప్పడం, రాజకీయనాయకుల జాతకాలు చెప్పడంతో చాలా పాపులర్ అయ్యారు ఈయన. సెలబ్రెటీలు జాతకాలు చెప్పడంతో ఆయన సోషల్ మీడియాలో బాగా ట్రోల్ అయ్యాడు. ఇకపై సెలబ్రిటీల జాతకాలను చెప్పనంటూ కొన్ని నెలల క్రితం సంచలన ప్రకటన చేసిన వేణు స్వామీ.. మొన్నామధ్య నాగ చైతన్య- శోభిత ధూళిపాళ్ల వైవాహిక బంధంపై జోస్యం చెప్పారు. దీంతో అక్కినేని అభిమానులు గురూజీ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు జర్నలిస్టు సంఘాలు కూడా స్వామీజీ పై ఫైర్ అయ్యాయి. ఇప్పటికే ఎన్నో వివాదాల్లో చిక్కుకున్న వేణు స్వామి ఇప్పుడు మరోసారి వివాదాస్పద కామెంట్స్ చేశాడు. తాజాగా వేణు స్వామికి సంబంధించిన ఓ ఆడియో లీక్ అయ్యింది. ఆ వీడియోలో మరోసారి ఆయన టాలీవుడ్ సెలబ్రెటీలపై షాకింగ్ కామెంట్స్ చేశారు. విజయ్ దేవరకొండ, ప్రభాస్, సమంత గురించి మరోసారి ఆయన నోరు పారేసుకున్నాడు. సినిమా వాళ్లు ముగ్గురు త్వరలోనే చనిపోతారు. వారిలో ఓ హీరో, ఓ హీరోయిన్ కూడా ఉన్నారంటూ వివాదాస్పద కామెంట్స్ చేశారు. వాళ్లలో విజయ్ దేవరకొండ, ప్రభాస్, సమంత ఉంటారు అని చెప్పుకొచ్చాడు. శాస్త్రం ప్రకారం సమంత, విజయ్ దేవరకొండలో ఎవరో ఒకరు సూసైడ్ చేసుకోవడం ఖాయం.. ఈ విషయం బయటికి రావడానికి టైం పడుతుంది అంటూ నోటికొచ్చినట్టు వాగాడు.

# మళ్లీ సమంత జాతకం చెప్పిన వేణుస్వామి



నేను గైడ్ చేస్తా.. నేను గైడ్ చేస్తా అంటూ కళ్లముందు సూపర్ సక్సెస్ ఊరిస్తుంటే, ఎవరైనా వద్దంటారా? చూసీ చూడనట్టు ఊరుకుంటారా? నేర్చుకోవడానికి.. ఫాలో కావడానికి నేను రెడీ అంటూ ముందడుగేస్తారా? మిగిలిన వాళ్ల సంగతేమోగానీ... మురుగదాస్ మాత్రం ఈ విషయంలో ఒన్ స్టెప్ ఫార్వర్డ్ ఉన్నట్టే అనిపిస్తోంది. ఇంతకీ ఆయన ఏం చేశారు? అదీ సంగతి. రష్మికలో డ్యాన్సింగ్ టాలెంట్ ఇంత ఉందా? అని ఏ సినిమాకు ఆ సినిమా.. ఏ పాటకు ఆ పాట ఆశ్చర్యపరుస్తూనే ఉన్నాయి. సరిగ్గా దాన్నే అర్థం చేసుకున్నారు మురుగదాస్. ఇప్పుడు తాను చేస్తున్న సికందర్‌లోనూ ఆ విషయాన్నే హైలైట్ చేసేయాలని ఫిక్సయ్యారు. కెమెరా ముందు రష్మిక ఉంటే.. అటూ ఇటూ చూడటం ఎందుకనుకున్నారేమో.. ఆమె మీద సాంగ్స్ గట్టిగానే ప్లాన్ చేశారు. మామూలుగానే బాలీవుడ్‌లో పాటల చిత్రీకరణ గ్రాండ్‌గా ఉంటుంది. అందులోనూ ఇప్పుడు సికందర్ విషయంలో మరింత ప్రెస్టీజియస్‌గానే తీసుకున్నారనే విషయం ఇట్టే అర్థమైపోతోంది. ఈద్ కానుకగా సికందర్‌ని రిలీజ్ చేస్తున్నారు మురుగదాస్. ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. రష్మిక ఈ సికందర్‌లో ఎలా కనిపిస్తారో, ఎంత మెస్మరైజ్ చేస్తారో చూడ్డానికి ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు నేషనల్ క్రష్ ఫ్యాన్స్.

# రష్మిక కోసమే.. స్పెషల్ సాంగ్



## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న స్టార్ నటుడు శివరాజ్‌కుమార్

కన్నడ చక్రవర్తి, స్టార్ నటుడు శివరాజ్ కుమార్ హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నాడు. తన సతీమణితో కలిసి నేడు ఉదయం పెద్దమ్మ తల్లి ఆలయానికి చేరుకున్న శివరాజ్‌కుమార్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ సిబ్బంది ఆయనకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఇక శివరాజ్ కుమార్‌ని చూసిన అభిమానులు ఆయనతో సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు. ఇటీవల క్యాన్సర్ నుంచి కోలుకున్న శివన్న మళ్లీ సినిమా షూటింగ్‌లలో పాల్గొంటున్నాడు. ప్రస్తుతం ఆయన రామ్ చరణ్ నటిస్తున్న 'ఆర్‌సీ 16' ప్రాజెక్ట్‌లో కీలక పాత్రలో నటిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుపుకుంటుంది. ఈ సినిమాకు బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తుండగా.. స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. జాన్వీ కపూర్ ఇందులో కథనాయికగా నటిస్తుండగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు.



# బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేసిన మెట్రో...

## ప్రభుత్వాన్ని నిలదీసిన అనన్య నాగళ్ల



బెట్టింగ్ యాప్ వివాదం రెండు తెలుగు రాష్ట్రాలను కుదిపేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ విషయంలో సీరియస్ అయిన తెలంగాణ పోలీసులు పలువురిపై కేసు నమోదు చేశారు. కాగా ప్రస్తుతం ఈ కేసుకు సంబంధించి విచారణ కొనసాగుతోంది. ఇదిలావుంటే బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు సినీ ప్రముఖులపై నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్న విషయం తెలిసిందే. నటి అనన్య నాగళ్లను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు సోషల్ మీడియాలో తిట్టడం మొదలుపెట్టారు. అయితే తనపై వస్తున్న విమర్శలపై స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది అనన్య. బెట్టింగ్ యాప్స్ ప్రభుత్వమే ప్రమోట్ చేస్తుంటే మాకేలా తెలుస్తుంది అంటూ ప్రశ్నించింది. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో ప్రమోట్ చేస్తున్న వన్ ఎక్స్ బెట్టింగ్ యాప్ ఫొటోను పంచుకుంది. ప్రభుత్వానికి చెందిన సంస్థ (హైదరాబాద్ మెట్రో) బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేస్తుంటే అవి చట్టవిరుద్ధంగా ప్రమోట్ చేయబడుతున్నాయని మనం ఎలా తెలుసుకోవాలి అంటూ అనన్య ఇన్‌స్టాలో రాసుకోచ్చింది. మరోవైపు తాను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు క్షమాపణలు తెలిపింది అనన్య. 'దయచేసి నన్ను క్షమించండి. నేను తెలిసి తప్పు చేయలేదు. అందరూ టాప్ సెలబ్రిటీలు చేస్తున్నారు కాబట్టి తప్పు కాదని అనుకున్నాను. ఇప్పటినుంచి చాలా జాగ్రత్తగా బాధ్యతగా ఉంటాను. మళ్లీ ఇలాంటి పొరపాటు జరగకుండా చూస్తాను. అప్పట్లో ఆలోచన లేకుండా, అవగాహన లేని స్థితిలో ఈ పని చేశాను. ఒక వీడియో స్టోరీ పోస్ట్ చేసినందుకు వాళ్లు రూ.1,20,000 చెల్లించారు. అప్పుడు నేను దాన్ని కేవలం గేమింగ్ యాప్‌గా, ఒక సాధారణ యాడ్‌గా మాత్రమే చూశాను. కానీ అది బెట్టింగ్ యాప్ అని, దీని వెనుక ఇన్ని సమస్యలు ఉంటాయని అప్పట్లో గ్రహించలేకపోయాను. తర్వాత వాళ్లు ఇచ్చిన డబ్బును కూడా వెనక్కి ఇచ్చేశాను అంటూ అనన్య చెప్పుకోచ్చింది.

# నిహారిక పాదాలకు ఏమైంది.?

## నిహారిక పోస్ట్‌చూసిన నెటిజన్ల ప్రశ్నలు

దాదాపు డజను మంది హీరోలున్న మెగా కాంపౌండ్ నుంచి సోలో హీరోయిన్‌గా వచ్చిన అందాల ముద్దుగుమ్మ నిహారిక. యాంకర్‌గా పరిచయమై ఆ తర్వాత హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులని పలకరించింది. ఒక మనసు చిత్రంతో హీరోయిన్‌గా మారిన నిహారిక ఆ తర్వాత పలు సినిమాలు చేయగా, ఏ ఒక్క సినిమా కూడా మంచి ఫలితాన్ని అందుకోలేకపోయింది. దీంతో నిహారిక హీరోయిన్ గా కాకుండా నిర్మాణ రంగం వైపు వేసి సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా నిలిచారు. మంచి కంటెంట్‌తో , తక్కువ బడ్జెట్‌తో సినిమాలు చేస్తూ హిట్లు కొడుతూ విమర్శల ప్రశంసలు దక్కించుకుంటుంది. నిహారిక ముద్దపప్పు అవకాయ్, నాన్న కూచి, మ్యాడ్ హౌస్ , ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ, హలో వరల్డ్, బెంచ్ లైఫ్ వంటి వెబ్ సిరీస్‌లు నిర్మించి మంచి అభిరుచి గల నిర్మాతగా పేరు తెచ్చుకుంది. ఇక గత ఏడాది కమిటీ కుర్రోళ్లు అనే సినిమాను నిర్మించారు. రూ. 10 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా రూ. 25 కోట్లు రాబట్టి తొలి ప్రయత్నంలోనే నిహారిక నిర్మాతగా మంచి సక్సెస్ దక్కేలా చేసింది. ఇక ప్రస్తుతం వాట్ ది ఫిష్ అనే సినిమాను నిర్మిస్తున్నారు నిహారిక కొణిదెల. ఇక ఈ అమ్మడు నిర్మాతగా రాణిస్తూనే హీరోయిన్‌గాను మంచి హిట్ కోసం ప్రయత్నిస్తుంది. మలయాళ మూవీ మద్రాస్ కారన్‌లో నిహారిక హీరోయిన్‌గా నటించగా, ఈ చిత్రానికి వాలి మోహన్ దాస్ దర్శకత్వం వహించారు. సినిమాలతో ఎంత బిజీగా ఉన్న నిహారిక సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తనకి సంబంధించిన విషయాలని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా తన ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టింది. ఇందులో రిజల్ట్ ఆఫ్ గ్రేస్ క్లాస్..థ్యాంక్యూ అంటూ శరన్ జిత్ కౌర్‌ని ట్యాగ్ చేసింది. అలానే తన కాళ్లపై మచ్చలతో ఉన్న పిక్ కూడా షేర్ చేసింది. అంటే నాట్యం నేర్చుకునే క్రమంలో నిహారిక గజ్జలు కట్టుకోవడం వలన తన పాదాలు ఇలా అయినట్టు నిహారిక తన పోస్ట్ ద్వారా వెల్లడించినట్టు అర్థమవుతుంది. ఈ పిక్ చూసిన నెటిజన్స్ జాగ్రత్త, టేక్ కేర్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు.



# టాలీవుడ్‌పై అవికాగోర్ ఆశలు

చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ ద్వారా దక్షిణాది ప్రేక్షకులకు ఇష్టమైన నటిగా మారింది అవికా గోర్. బాలనటిగా బుల్లితెరపై సందడి చేసిన ఈ అమ్మడు.. ఇప్పుడు హీరోయిన్‌గా వెండితెరపై అలరిస్తుంది. ఈ అమ్మడి అందాలకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. ఆ తర్వాత రాజ్ తరుణ్ నటించిన ఉయ్యాలా జంపాల సినిమాతో హీరోయిన్ గా వెండితెరకు పరిచయమైంది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇందులో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సినిమా కూడా హిట్ కావడంతో వరుసగా అవకాశాలు వచ్చాయి. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సినిమాలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. గత కొద్దిరోజులుగా అవికా గోర్ తెలుగు సినిమాలకు దూరంగా ఉంటుంది. బాలీవుడ్ లో ఎక్కువగా ఫోకస్ పెట్టింది. అక్కడ సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇక ఇప్పుడు తెలుగులో మరోసారి అదృష్టం పరీక్షించుకుంది. అది సాయి కుమార్ హీరోగా షణ్ముఖ అనే సినిమాలో నటించింది. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా శుక్రవారం విడుదలైంది. ఆశించిన స్థాయిలో ఈ సినిమాలో ఆకట్టుకోలేకపోయింది. మరి ఈ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తుందా లేదా అన్నది చూడాలి.



Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 80742 79741